

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




పెద్ద శేషవాహనంపై
## మలయప్పస్వామి
15

## శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు



3లో

# 'కల్తీ'పై స్వతంత్ర సిట్

- తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వివాదంపై సుప్రీం ఆదేశం
- సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా..: సీఎం చంద్రబాబు

2



## గోవింద నామాలే ప్రతిధ్వనించాలి

3లో

తిరుమల గిరులపై సీఎం చంద్రబాబు ఆకాంక్ష



### పొలిటికల్ పెన్‌కౌంటర్



తిరుమల మహా ప్రసాదం కల్తీపై సిట్‌ను మరింత బలోపేతం చేసి -స్వతంత్ర సిట్‌కు సుప్రీం కోర్టు ఆదేశిస్తే.. సిట్‌నే ఎత్తేశారని ప్రచారం మొదలెట్టాడు జగన్‌రెడ్డి. పైగా ముఖ్యమంత్రి చంద్రబాబుకే దేవుడంటే భయంభక్తులు లేవని జగన్‌లాంటి ద్రోహులు ప్రచారం చేయడం సిగ్గుచేటు.

## వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్‌లో ఏఈ తాత్సారం

- డీఎస్సీ, కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణకు స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలి
- డబుల్ రిజిస్ట్రేషన్‌తో స్థలాన్ని కబ్జా చేశారు
- నకిలీ పత్రాలతో భూమి కాజేశారు
- 40వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ



- వివరాలు 5 లో..

## ఆత్మరక్షణకు జగన్ నోట అబద్ధాలు

- శ్రీవారి లడ్డూ కల్తీ పాపంలో దోషులందరూ బయటకు వస్తారు
- తప్పు కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు మాటలు
- జనం నమ్మటం లేదని తెలిసే మీడియా ముందు పిచ్చి ప్రేలాపనలు
- ధ్వజమెత్తిన ఆర్థిక మంత్రి పయ్యావుల



9

## ఇసుక దోపిడీలో ఏ1 కాకాణే

- వదిలే ప్రసక్తే లేదు: సోమిరెడ్డి

8

## అట్టహాసంగా రవినాయుడు బాధ్యతల స్వీకరణ



11

- ఘనస్వాగతం పలికిన యువగళం మిత్ర బృందం
- తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు

## టీడీపీలో కష్టపడి పనిచేసే వారికే పదవులు



9

- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి
- లిడ్‌క్యాప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మాణిక్యాలరావుకు అభినందనలు

## పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- ఏపీయూఎఫ్‌ఐడీసీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ
- కోలాహలంగా బాధ్యతల స్వీకరణ

8



కూతలెన్ని కూసినాని
రాతలేవి మార్చలేవు!
'సిట్టు' తేల్చు దర్యాప్తుతో
ప్రజలను ఏమార్చలేవు!?

కలికాలపు కల్తీలకు
కేరాఫులు మీరేగా..!
దేవుడికే శఠగోపం
పెట్టగల్గు జాదూలుగ!!

సాక్ష్యాత్తూ.. కోర్టు మాట
మారిపోయె.. నీ నోట?
వెంకన్నతో గేమ్సాడకు
సామి తీయగలడు తాట!!

భయభక్తుల ఇంగితాలు
సూటవ్వవు నీ నోటికి..!
అంత నీతిమంతుడైతే.....
పారిపోడు ఏ చోటికి!?

-మహాదేవ

## సుప్రీం 'సిట్' వైసీపీ నెత్తిన భస్మాసుర హస్తమే

- సుప్రీంకోర్టు ఆదేశాలను సీఎం చంద్రబాబు సహా, టీడీపీ మొత్తం స్వాగతిస్తోంది
- సీఎం చంద్రబాబు వేసిన సిట్‌ను సుప్రీంకోర్టు మరింత బలోపేతం చేసింది
- జగన్ రెడ్డి, వైసీపీ నేతలు పెద్ద ఆషాఢభూతులు
- అబద్ధాలను అనర్గళంగా మాట్లాడగలరు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



10

## నాడు నారా లోకేష్‌కు గోడు చెప్పుకున్నందుకు కక్షగట్టారు

- కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భర్త హత్యకు గురైతే బెనిఫిట్స్ రాకుండా అడ్డుకున్నారు
- న్యాయం చేయాలంటూ టీడీపీ నేతలకు మహిళ వినతి
- బతుకుతెరువుకోసం పోతే భూమి కబ్జాచేశారని బాధితుడి వినతి
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి

9



# 'కల్తీ'పై స్వతంత్ర సిట్



ఢిల్లీ: తిరుమలలోని దేవదేవుడి లడ్డూ మహాప్రసాదానికి కల్తీ నెయ్యి వాడారన్న ఆరోపణల అంశంపై సుప్రీం కోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ కేవీ విశ్వనాథన్లతో కూడిన ధర్మా సనం కేసును సుదీర్ఘంగా విచారించింది. ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదే శించింది. దీనిలో సీబీఐనుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరపున ఇద్దరు పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ ఏఐ నుంచి ఒక సీనియర్ అధికారి సభ్యులుగా ఉండాలని సూచించింది. స్వతంత్ర సిట్ దర్యాప్తును సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షిస్తారని పేర్కొంది. కోట్లాది భక్తుల విశ్వాసాన్ని దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. అంతకుముందు కేంద్ర ప్రభు త్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తన అభిప్రాయాన్ని సుప్రీంకోర్టుకు తెలిపారు. 'లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వాడారన్న అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాను. ఇది భక్తుల మనోభావాలకు సంబంధించిన విషయం. దర్యాప్తు కొనసాగాలని కోరుకుంటున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సిట్ సభ్యులపై ఎలాంటి సందేహాలు లేవు. అయితే స్వతంత్ర విచారణ కోరుకుంటున్నారు కాబట్టి.. సీనియర్ కేంద్ర అధికారి పర్యవేక్షణవుంటే మరింత విశ్వాసం పెరుగుతుంది'' అని మెహతా కోర్టుకు విన్నవించారు.

## వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డిపై ఆగ్రహం

పిటిషనర్లలో ఒకరైన వైకాపా ఎంపీ, తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తనపై విజిలెన్స్ విచారణ అంశాన్ని దాచిపెట్టారు. విజిలెన్స్ విభాగం నుంచి వచ్చిన నోటీసులు.. దానిపై హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయాన్ని సుప్రీంకోర్టుకు ఆయన నివేదించలేదు. రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు ఈ అంశాన్ని సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వైవీ సుబ్బారెడ్డి తీరుపై అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. భక్తుల మనోభావాలతో కూడిన వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవద్దని గట్టిగా సూచించింది. కోర్టులను రాజ కీయ వేదికలు చేయవద్దని కూడా వ్యాఖ్యానించింది. అంతేకాదు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటుకూ ధర్మాసనం విముఖత వ్యక్తం చేసింది.



## సుప్రీం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా

### - సీఎం చంద్రబాబు

తిరుమల లడ్డూ వివాదంపై స్వతంత్ర సిట్ ఏర్పాటుకు సుప్రీంకోర్టు ఆదేశించిన నేపథ్యంలో.. ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నామన్నారు. ఎక్స్‌లో పోస్టు పెడుతూ..'తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై సీబీఐ, ఏపీ పోలీస్, ఎఫ్ఎస్ఎస్ఏఐ సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటును స్వాగతిస్తున్నాం. 'సత్యమేవ జయతే', 'ఓం నమో వేంకటేశాయ'' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

కల్తీ నెయ్యి వివాదంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక విచారణ జరిపించాలని కోరుతూ.. మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యస్వామి, వైకాపా ఎంపీ వైవీ సుబ్బారెడ్డి, భక్తుడు విక్రమ సంపత్, సుదర్శన్ టీవీ ఎడిటర్ సురేష్ ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఉదంతంపై సోమవారమే విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన ప్రత్యేక దర్యాప్తు బృందాన్నే (సిట్) కొనసాగించాలా? లేదంటే ప్రత్యేక స్వతంత్ర దర్యాప్తు సంస్థను ఏర్పాటు చేయాలా? అన్న అంశంపై కేంద్రం తరపున అభిప్రాయం చెప్పాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాకు సూచించింది. అనంతరం విచారణను గురువారం మధ్యాహ్నం 3.30 గంటలకు వాయిదా వేసింది. అయితే, గురువారమే ధర్మాసనం ముందు హాజరైన తుషార్ మెహతా.. తాను నాలుగో కోర్టులో మరో కేసు విచారణలో ఉన్నందున.. ప్రస్తుత కేసు విచారణను శుక్రవారం ఉదయం 10.30కి తీసుకోవాలని ధర్మాసనానికి విన్నవించారు. ఆయన విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి.. కల్తీ నెయ్యి వివాదం కేసును శుక్రవారం మొదటి నంబర్ కింద విచారించడానికి అంగీకరిస్తూ వాయిదా వేశారు. నేడు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. స్వతంత్ర సిట్ ఏర్పాటుకు ఆదేశించింది.

## 'స్వతంత్ర సిట్'ను స్వాగతిస్తున్నాం: పవన్

తిరుమల మహాప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగంపై ఐదుగురు సభ్యులతో స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలన్న సుప్రీం కోర్టు ఆదేశాన్ని స్వాగతిస్తున్నామని డిప్యూటీ చీఫ్ మినిస్టర్ పవన్ కల్యాణ్ అన్నారు. స్వతంత్ర సిట్ విచారణతో సత్యం వెలుగు చూస్తుందని ఆకాంక్షించారు. తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం విషయం తెలిసినప్పటి నుంచి సనాతన ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఆందోళనతో ఉన్నారన్నారు. పవిత్ర క్షేత్రం తిరుమలలో గత పాలక మండళ్లు చేసిన నిర్ణయాలు, వారి పాలన తీరును సమగ్రంగా సమీక్షించి, సంస్కరించే బాధ్యతను సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని, తప్పుడు నిర్ణయాలు, అపవిత్ర కార్యాలకు కారకులైన వారిని నిబంధనల ప్రకారం బాధ్యులను చేస్తామని డిప్యూటీ సీఎం పవన్ స్పష్టం చేశారు.

## కోర్టు హెచ్చరిక జగన్‌కే వర్తిస్తుంది

న్యాయ స్థానాలను రాజకీయ వేదికలు చేయవద్దంటూ సర్వోన్నత న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు జగన్‌కే వర్తిస్తాయని దేవాదాయ ధర్మాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణ రెడ్డి వ్యాఖ్యానించారు. ఐదేళ్లపాటు ఏపీలో హిందూత్వంపై, హిందూ దేవాలయాలపై దాడులు జరిగినపుడు అప్పటి సీఎం జగన్ నోరు మెదపకపోవడమే కాకుండా చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. రివర్స్ టెండర్ల పేరుతో నాసిరకం నెయ్యి సరఫరా అవుతున్న విషయం అప్పటి ఈవోకి తెలిసే మౌనంగా వున్నారా? అని ప్రశ్నించారు. సుప్రీం కోర్ట్ చేసిన వ్యాఖ్యలంటూ తిరిగి తప్పుడు ప్రచారానికి దిగడం జగన్ చేస్తోన్న పెద్ద తప్పు అని హితవు పలికారు. నాసిరకం పదార్థాలు సరఫరా చేసే సంస్థల ఎంపికలో కాసులకు కక్కుర్తిపడిన అప్పటి అధికారులను జగన్ రక్షించే ప్రయత్నం చేయడం ఇంకో తప్పని మంత్రి ఆనం హెచ్చరించారు. సీఎం చంద్రబాబు ప్రజలకు జవాబుదారీ కనుకే.. లడ్డు కల్తీని వెలుగులోకి తెచ్చి అప్పటి జగన్ గుతేదార్లు, గంగిరెద్దుల్లా తలూపిన టీటీడీ ఈవోలు చేసిన నిర్వాకంవల్ల, టీటీడీ శ్రీవారి ప్రసాదంలో కల్తీ జరిగిన వైనాన్ని వెలుగులోకి తెచ్చారన్నారు. సుప్రీమ్ కోర్ట్ వేస్తున్న స్వతంత్ర సిట్ అన్ని విషయాలను వెలుగులోకి తెస్తుందని, అప్పుడు జగన్ ఏంచెబుతాడో చూడాలని మంత్రి ఆనం వ్యాఖ్యానించారు.

## సుప్రీం నిర్ణయం దర్యాప్తునకు మరింత బలం

తిరుమల మహాప్రసాదం లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగంపై సుప్రీంకోర్టు ఆదేశాలను స్వాగతిస్తున్నామని ఐటీ మంత్రి నారా లోకేష్ తన ఎక్స్ వేదికపై స్పందించారు. స్వతంత్ర సిట్ దర్యాప్తు చేయాలన్న సుప్రీం నిర్ణయం.. ప్రస్తుతం నడుస్తున్న దర్యాప్తును మరింత బలోపేతం చేసినట్టేనన్నారు. సిట్ దర్యాప్తులో జాతీయ ఏజెన్సీలైన సీబీఐ, ఎఫ్ఎస్ఎస్ఏఐలు భాగస్వాములుగా ఉండటం, దోషుల నిగ్గు తేల్చేందుకు దర్యాప్తును బలోపేతం చేసినట్టయ్యిందన్నారు. సత్యమే గెలుస్తుందని ఈ సందర్భంగా లోకేష్ తన పోస్టులో పేర్కొన్నారు.

## కల్తీ జరిగిందనే నమ్ముతున్నాం: కేంద్రమంత్రి

తిరుమల లడ్డూ కల్తీపై విచారణకు సుప్రీంకోర్టు ఐదుగురితో కమిటీ వేయడం.. దోషుల నిగ్గు తేల్చేందుకేనని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ వ్యాఖ్యానించారు. కల్తీ జరిగిందనే నమ్ముతున్నామని, సుప్రీం వేసిన స్వతంత్ర సిట్ దర్యాప్తుతో వాస్తవాలు వెలుగు చూస్తాయని అన్నారు.

'జగన్ హయాంలో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయి. రథం తగులబెట్టినా.. రాముడి విగ్రహం తల తొలగించినా చర్యలు లేవు. తిరుమలలోని నిబంధనలను జగనే తుంగలో తొక్కారు. దంపతులే స్వామివారికి పట్టువస్త్రాలు ఇవ్వాలని నిబంధనలు ఉన్నాయి. సతీమణి లేకుండా శాస్త్రం, ధర్మానికి వ్యతిరేకంగా జగన్ ఒక్కరే పట్టువస్త్రాలు సమర్పించారు. జగన్ హయాంలో లడ్డూలో కల్తీ జరిగిందని నమ్ముతున్నాం' అని కేంద్రమంత్రి అన్నారు.

# శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం దంపతులు



తిరుమల (చైతన్యరథం): తిరుమలలో శ్రీవారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ఆరంభమయ్యాయి. శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో తొలిరోజైన శుక్రవారం రాత్రి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి దంపతులు రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వర స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించారు.తిరుమలలోని బేడీ ఆంజనేయ స్వామిని దర్శించుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు దం పతులు.. మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా శ్రీవారి ఆలయం వద్దకు చేరుకున్నారు.టీటీడీ కార్యనిర్వ హణాధికారి శ్యామల రావు, అదనపు ఈఓ సిహెచ్ వెం కటచౌదరిలు ముఖ్యమంత్రి దంపతులకు ఘనస్వాగతం పలికారు. తొలుత ధ్వజ స్తంభానికి నమస్కరించి.. వెండి పళ్లెం లో నెత్తిన పెట్టుకుని తెచ్చిన పట్టువస్త్రాలను స్వామికి సమర్పించి దర్శనం చేసుకున్నారు.అక్కడి నుం చి వకుళమాత, విమాన వేంకటేశ్వరస్వామి, భాష్యకార్ల సన్నిధి, యోగ నరసింహస్వామిని దర్శించారు. రంగ నాయకుల మండపంలో వేదమంత్రోచ్చారణతో వేద పండితులు సీఎం దంపతులను ఆశీర్వదించారు. శ్రీవారి తీర్థప్రసాదాలు, వేంకటేశ్వరస్వామివారి కళంకారీ చిత్ర పటాన్ని సీఎం దంపతులకు అందజేశారు. ముఖ్య మంత్రి వెంటదేవాదాయ ధర్మాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, తితిదే ఈవో శ్యామలరావు, దేవాదాయశాఖ కమిషనర్ సత్య నారాయణ, సివీఎస్వో శ్రీధర్, జెఈఓ వీరబ్రహ్మం, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జెసి శుభంబన్సల్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య తదితరు లున్నారు. గత ఐదేళ్లలో కనిపించని అద్భుత దృశ్యం.. ముఖ్యమంత్రి భార్యాసమేతంగా వచ్చి స్వామికి పట్టు వస్త్రాలు సమర్పించడం చూసి భక్తులు మురిసి పోయారు.

### 2025 టీటీడీ డైరీలు, క్యాలెండర్ల ఆవిష్కరణ

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజైన శుక్రవారం రాత్రి స్వామివారి దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో సీఎం చంద్రబాబు టీటీడీ ముద్రించిన 2025వ సంవత్సరం డైరీలు, క్యాలెండర్లు ఆవిష్కరించారు. 12 పేజీల క్యాలెండర్లు 13.5 లక్షలు, పెద్ద డైరీలు 8.25 లక్షలు, చిన్నడైరీలు 1.50 లక్షలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.25 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 3.5 లక్షలు, శ్రీ పద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు, శ్రీవారు - శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 3 లక్షలు, 6 షీట్ క్యాలెండర్లు 50 వేలు, టీటీడీ స్థానిక ఆలయాలు 10 వేలు, తెలుగు పంచాంగం క్యాలెండర్లు 2.5 లక్షల కాపీలను టీటీడీ ముద్రించింది. కాగా 2025 టీటీడీ డైరీలు, క్యాలెండర్లు అక్టోబరు 5నుండి తిరుమల, తిరుపతిలో అందుబాటులో ఉంటాయి. అక్టోబరు రెండోవారం నుండి ఇతర ప్రాంతాల్లో భక్తులకు అందుబాటులోకి తెస్తారు.



### నేడు సీఎం ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దు

అమరావతి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుమల పర్యటన నేపథ్యంలో నేటి శని వారం మంగళగిరి ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్ద య్యింది. శనివారం సైతం ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటన కొనసాగుతున్న నేపథ్యంలో.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రజావేదిక కార్యక్రమానికి హాజరై.. ప్రజలనుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు గమనించి.. అర్జీలను టీడీపీ రాష్ట్ర అధ్యక్షునికి అందివ్వొచ్చని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి, ఎమ్మెల్యే పర్చూరి అశోక్‌బాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## గోవింద నామాలే ప్రతిధ్వనించాలి

### తిరుమల గిరులపై సీఎం చంద్రబాబు ఆకాంక్ష



తిరుమల(చైతన్య రథం): పవిత్రమైన తిరుమల దివ్య క్షేత్రంలో నిరంతరం గోవింద నామస్మరణే ప్రతిధ్వనించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపునిచ్చారు. తిరుమల పర్యటన సందర్భంగా శుక్రవారం సాయంత్రం పట్టువస్త్రాలు సమర్పించి స్వామిని దర్శించుకున్న అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలపై స్వామివారి అనుగ్రహం ఎప్పుడూ ఉండాలని ప్రార్థించాలన్నారు. భక్తుల కొరకు టీటీడీ యాజమాన్యం ఎన్నో ఏర్పాట్లు చేస్తుందని, అన్న ప్రసాదం, పారిశుద్ధ్యంవంటి అనేక సౌకర్యాలను భక్తుల కొరకు కల్పించిందని వివరించారు.శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొంటున్న లక్షలాది భక్తులు సౌకర్యాలను వినియోగించుకోవాలని కోరారు.అనంతరం శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో మొదటిరోజైన శుక్రవారం రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామి ఏడుతలల స్వర్ణ శేషవాహనంపై తిరుమాడ వీధులలో భక్తులను అనుగ్రహించారు. వాహన సేవలో సీఎం చంద్రబాబునాయుడు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, టిటిడి ఈవో శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్యచౌదరి తదితరులు పాల్గొన్నారు.

# వెంకన్న సన్నిధిలో చంద్రన్న













చైతన్యరథం

# వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్‌లో ఏఈ తాత్సారం

- డీఎస్సీ, కానిస్టేబుల్ అభ్యర్థుల శిక్షణకు స్టడీ సెంటర్ ఏర్పాటు చేయాలి
- డబుల్ రిజిస్ట్రేషన్‌తో స్థలాన్ని కబ్జా చేశారు
- నకిలీ పత్రాలతో భూమి కాజేశారు
- 40వ రోజు మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్‌లో ప్రజల విన్నపాలు
- సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా వివిధవర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించి, వారికి అన్ని విధాల అండగా నిలుస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి నారా లోకేష్ 40వరోజు ప్రజాదర్బారుకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు. మంత్రిని స్వయంగా కలిసి తమ సమస్యలు విన్నవించారు. ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి.. ఆయా సమస్యల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.



### మంగళగిరి నియోజకవర్గం నుంచి వచ్చిన విజ్ఞప్తులు

పదో తరగతివరకు చదువుకున్న తమ కుమారుడికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించి ఆదుకోవాలని తాడేపల్లికి చెందిన సీహెచ్ ఆరోగ్యరావు విజ్ఞప్తిచేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న తాము కుమారుడి సంపాదనపైనే ఆధారపడి జీవిస్తున్నామని ఆవేదనవ్యక్తం చేశారు. కూలి పనులకు వెళ్తున్న తమ కుమారుడికి ఉద్యోగం కల్పించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

అనారోగ్యంతో బాధపడుతున్న తనకు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని తాడేపల్లి బ్రహ్మానందపురానికి చెందిన సీహెచ్ ఆగ్నేసు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్న తాను ఇటీవల ఓ భవన నిర్మాణ సమయంలో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డానని, వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని నూతక్కికి చెందిన వి.కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. జీవనోపాధి అవకాశం కల్పించడంతోపాటు పిల్లలకు చదువులకు కూడా సాయం అందించాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తనకు శరీరంలోని ఎడమభాగం పూర్తిగా పనిచేయడం లేదని, వికలాంగ పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని మంగళగిరి 14వ వార్డుకు చెందిన బిట్రు హేమ కిషన్ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.



















## రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన విజ్ఞప్తులు

వ్యవసాయ పంపుసెట్లకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వకుండా అసిస్టెంట్ ఇంజనీర్ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఏలూరు జిల్లా పెదవేగికి చెందిన రాజబోయిన సీతమ్మ మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వ హయాంలో అన్ని డాక్యుమెంట్లతో విద్యుత్ సరఫరా కోసం దరఖాస్తు చేశాను. రూ.44 వేలు చెల్లించి డీడీ కూడా సమర్పించాను. అయితే పెదవేగి అసిస్టెంట్ ఇంజనీర్.. విద్యుత్ స్థంబాల ఏర్పాటు, విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలో తాత్సారం చేస్తున్నారు. పలుమార్లు విన్నవించినా ఫలితం లేదు. విచారించి తగిన చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. పరిశీలించి తగిన ఆదేశాలు ఇస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

గతంలో తాము కొనుగోలు చేసిన స్థలాన్ని గత వైసీపీ ప్రభుత్వ అండతో డబుల్ రిజిస్ట్రేషన్ చేసి కబ్జా చేశారని కృష్ణా జిల్లా ఐట్లపెనుమర్రుకు చెందిన సంగిశెట్టి వెంకట సీతారావమ్మ, మాచర్ల విజయలక్ష్మి, మునగాల మాధవి.. మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. 1995లో వెల్లంకి లక్ష్మీనారాయణ వద్ద తాము స్థలాన్ని కొనుగోలు చేశామని, అయితే సదరు స్థలాన్ని లక్ష్మీనారాయణ వేరొకరికి రిజిస్ట్రేషన్ చేసి అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

గతేడాది విజయవాడ బస్‌స్టేషన్ లో డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ప్లాట్‌ఫామ్ పై ఉన్న ప్రయాణికులపై బస్సు దూసుకొచ్చిన ఘటనలో తన ఆరు నెలల కుమారుడు మరణించాడని, ఆ మనోవేదనతో ఉద్యోగం కోల్పోయా నని బాపట్ల జిల్లా పంగులూరుకు చెందిన కాటి యల్లమంద.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి కన్నీటిపర్యంత మయ్యారు.కుటుంబ జీవనం కోసం ప్రభుత్వ ఉద్యోగం కల్పించడంతో పాటు ఆర్థికసాయం చేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

డీఎస్సీ, ఎస్ఐ, కానిస్టేబుల్ వంటి పోటీ పరీక్షలకు సన్నద్ధం అవుతున్న అభ్యర్థులకు శిక్షణ కోసం స్టడీ సెంటర్ ఏర్పాటుచేయాలని రంపచోడవరానికి చెందిన డాక్టర్ పల్లాల రాజ్‌కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి భరోసా ఇచ్చారు.

వారసత్వంగా సంక్రమించిన తమ భూమిని నకిలీ పత్రాలు సృష్టించి కబ్జా చేశారని సత్యసాయి జిల్లా నామాల గ్రామానికి చెందిన బుక్కపట్నం రమణమ్మ.. మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. తమవద్ద అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ ఉన్నాయని.. బి.ఆదినారాయణ అనే వ్యక్తి నకిలీ పాస్ పుస్తకాలు సృష్టించి తమ భూమిని అన్యాక్రాంతం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారించి తగిన న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# రాష్ట్ర ఆదాయంపై దృష్టిపెట్టండి

## ఆదాయార్జన శాఖలకు సీఎం ఆదేశం



అమరావతి (చైతన్య రథం): రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెరిగేలా ఆదాయార్జన శాఖలన్నీ ప్రభుత్వ పాలసీలను కచ్చితంగా అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆదాయార్జన శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆదాయం పెరిగేలా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా చర్చించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. జీఎస్టీ వసూళ్లపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్న చంద్రబాబు, జీఎస్టీ ఎగవేత జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. జీఎస్టీ క్లెయిమ్‌ల విషయంలోనూ అధికారులు అలెర్ట్‌గా ఉండాలన్న చంద్రబాబు, గత ప్రభుత్వంలో ఎక్సైజ్, గనులవంటి శాఖలను తమ సొంత ఆదాయాలు పెంచుకునేలా వాడుకున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వం నిర్దేశిస్తున్న పాలసీలను కచ్చితత్వంతో అమలు చేసి. రాష్ట్రానికి ఆదాయం పెరిగేలా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. ఉండవల్లిలోని సీఎం నివాసంలో జరిగిన సమీక్షకు ఆయా శాఖల అధికారులు హాజరయ్యారు.

# వరద బాధితులకు అండగా..

- మంత్రి లోకేష్‌కు విరాళాలు అందజేసిన దాతలు





అమరావతి(చైతన్యరథం): వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు దాతలు ముందుకొస్తున్నారు. ఉండవల్లిలోని నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ను శుక్రవారం కలిసి పలువురు ప్రముఖులు విరాళాలు అందజేశారు. కష్టాల్లో ఉన్న వారికి అండగా నిలిచి విరాళాలు ఇచ్చిన దాతలకు మంత్రి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. విరాళాల వివరాలు...

గుంటూరుకు చెందిన కార్లపూడి వెంకటేశ్వరరావు శ్రీ కృష్ణవేణి చిల్లీస్ తరపున రూ.8,50,000

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి నేతృత్వంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్,ఏవివిధ విద్యాసంస్థల నిర్వాహకులు కలిపి రూ.6,37,700

గుంతకల్లుకు చెందిన పి.ఈశ్వర్‌కుమార్ రూ.5,00,000

గుంతకల్లుకు చెందిన కంబారి కళ్యాణ్‌బాబు రూ. 3,00,000

హైదరాబాద్‌కు చెందిన యడ్లపల్లి సుస్మిత రూ.1,11,111

అమెరికా డల్లాస్‌కు చెందిన కనికంటి సింధూర రూ.లక్ష

హైదరాబాద్‌కు చెందిన గంగిశెట్టి అభినయ్ రూ.లక్ష

ఆదోనికి చెందిన ఆర్య చంద్ర శ్రీకాంత్‌రెడ్డి రూ.లక్ష

చింతలపూడికి చెందిన డాక్టర్ ఎం శివకుమార్ హయగ్రీవ ఎడ్యుకేషనల్ సొసైటీ తరపున రూ. 60,000

గుంటూరు కు చెందిన శ్రీ సాయి దుర్గా ఎక్స్‌పోర్ట్స్ తరపున లక్ష్మి రమా హరిత రూ.50,000 విరాళం అందించారు.

కమటం శ్రీనివాసరావు రూ.20వేలు



















# చంద్రన్నకు ఘన స్వాగతం

తిరుపతి (చైతన్య రథం): తిరుపతి తిరుమలలో రెండు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. శుక్రవారం సాయంత్రం 4.45కు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ముఖ్యమంత్రికి ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, అధికార్లు ఘనస్వాగతం పలికారు. అనంతపురం రేంజ్ డీఐజీ షిమోషి బాచ్‌పాయ్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ శుభంబన్సల్, మున్సిపల్ కమిషనర్ ఎన్ మౌర్య, గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, ఎమ్మెల్యేలు భాను ప్రకాష్, గురజాల జగన్మోహన్, థామస్, ఎన్ అమర్నాథ్ రెడ్డి, ఆరణి శ్రీనివాసులు, బొజ్జల సుధీర్‌రెడ్డి, మాజీ మంత్రి పనబాక లక్ష్మి, మాజీ ఎమ్మెల్యేలు వెలగపల్లి వరప్రసాద్, సుగుణమ్మ, ప్రోటోకాల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రశేఖర్ నాయుడు తదితర అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికి స్వాగతం పలికినవారిలో ఉన్నారు. విమానాశ్రయం వెలుపల కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్దఎత్తున 'జై చంద్రబాబు' అన్న హర్షధ్వానాలతో స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. ప్రజలనుంచి అర్జీలు తీసుకున్నారు. సాయంత్రం 5.06 గం.లకు రోడ్డుమార్గాన తిరుమలకు బయలుదేరారు.





















# ఏపీని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబు కృషి

- ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో సత్యసాయి జిల్లాను అగ్రపధాన్ని నిలబెడదాం
- నియోజక వర్గాల వారీగా యాక్షన్ ప్లాన్లు రూపొందించాలి
- అధికారులు మరింత బాధ్యతగా పనిచేయాలి
- చేనేతలకు అన్ని విధాలా అండగా ఉన్నాం
- నేతన్నలకు ఆర్థిక భరోసా కల్పించేలా కార్యక్రమాలు
- స్వర్ణాంధ్ర -2047 విజన్ ప్లాన్ జిల్లా స్థాయి సమావేశంలో మంత్రి సవిత




పుట్టపర్తి(చైతన్యరథం):దేశంలో ఏపీని అగ్రగామిగా నిలపాలని సీఎం చంద్రబాబు కృషిచేస్తున్నారని, ఆయన స్ఫూర్తితో రాష్ట్రంలో శ్రీసత్యసాయి జిల్లాను అగ్రపధాన నిలుపుదామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ ప్లాన్ జిల్లాస్థాయి సమావేశం శుక్రవారం పుట్టపర్తిలోని సాయి రామమ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవితమ్మ, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, సీపీఓ విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి సవిత మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో ఏపీని దేశంలోనే అగ్రగామిగా నిలపాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. దీనిలో భాగంగా జిల్లాల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సీఎం ఆదేశించారన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా అధికారులు, ప్రజాప్రతినిధులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని శాఖల అధికారులు నియోజక వర్గాల వారీగా తమ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలో చర్చించి యాక్షన్ ప్లాన్ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వ్యవసాయం, హార్టికల్చర్, పరిశ్రమల ఏర్పాటుకు అనువైన వాతావరణం ఉందని, అభివృద్ధికి కావాల్సిన అన్ని వనరులూ ఉన్నాయని అన్నారు. వాటిని ప్రజాప్రతి నిధులు, అధికారులు సద్వినియోగం చేసుకుంటే జిల్లాను అభివృద్ధి బాట పట్టించొచ్చునన్నారు. జిల్లా అభివృద్ధికి సమావేశానికి హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఎంతో విలువైన సలహాలు అందజేశారని, వాటిన్నింటిని సమోదు చేసుకున్నామని, క్షేత్రస్థాయిలో కూడా కూర్చొని నియోజక వర్గాల వారీగా యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పనిచేయాల్సిన అవసరం ఉందని మంత్రి సవిత స్పష్టం చేశారు.

### కేంద్రం సహకారంతో చేనేత అభివృద్ధి

చేనేత కార్మికులకు అన్ని విధాలా అండగా నిలవాలని సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్తశుద్ధితో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు. కొద్ది రోజుల కిందటే చేనేత రంగంపై సీఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో మాదిరిగా నూలుపై సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. చేనేతపై జీఎస్టీ మినహాయించాలని త్వరలో ఢిల్లీ వెళ్లి కేంద్రాన్ని కోరనున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వం ముందుకు రాకపోయినా జీఎస్టీ భారం రాష్ట్ర ప్రభుత్వం మోయడానికి సిద్ధంగా ఉందన్నారు. చేనేతలకు మరింత ఆర్థిక దన్ను లభించేలా ట్రెండ్‌కు తగ్గట్లుగా కొత్త డిజైన్లపై శిక్షణ ఇస్తామన్నారు. అలా తయారు చేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కూడా రాష్ట్ర ప్రభుత్వమే కల్పిస్తుందన్నారు. త్వరలో సెల్లర్స్,బయ్యర్స్ సమావేశం కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. కలంకారీ వినియోగంపైనా చేనేతలకు శిక్షణ ఇస్తున్నా మన్నారు. ముఖ్యంగా ప్రకృతి సంబంధమైన రంగుల వినియోగంపై చేనేత కార్మికులకు శిక్షణ ఇస్తున్నామన్నారు.

కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఖాదీ బోర్డు ద్వారా రుణాలిచ్చే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేపట్టబోతున్నామన్నారు. త్వరలోనే నియోజక వర్గంలో ఖాదీ బోర్డు రుణాల సద్వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించను న్నట్లు మంత్రి వెల్లడించారు. అంతిమంగా నేతన్నలకు మేలు చేయాలని సీఎం చంద్రబాబునాయుడు కృత నిశ్చయంతో ఉన్నారని మంత్రి సవిత వెల్లడించారు.

### అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా..

పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూరరెడ్డి మాట్లాడుతూ అట్టడుగు స్థాయి వ్యక్తి జీవితాన్ని మార్చేలా ప్రభుత్వ విజన్ ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ధ్యేయమని అన్నారు. జిల్లాతోపాటు రాష్ట్రం అన్నివిధాల అభివృద్ధి చెందే దిశగా కొత్త టెక్నాలజీని, అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్-2047ప్రణాళికను రూపొందించాలన్నారు.జిల్లా అభివృద్ధికి అన్ని విధాల సహకారాలు అందిస్తామని, పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధికి తాను కూడా కొన్ని ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు.

### విజన్ ఉన్న నాయకుడు సీఎం చంద్రబాబు

కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాద్ మాట్లాడుతూ విజన్ ఉన్న గొప్ప ప్రజానాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పేర్కొన్నారు. గతంలో ముందస్తు ఆలోచనలతో ఈ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. ముఖ్యంగా ఉమ్మడి రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడికి దక్కుతుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం విజన్, ఆర్థికాభివృద్ధికి కీలకరంగాలు గుర్తింపు, జీవన ప్రమాణాల పెంపు, సుస్థిర పర్యావరణానుకూల వృద్ధి, భవిష్యత్ నైపుణ్యాలు, ఉద్యోగ అవకాశాలు, పాలన మెరుగుపరచడం, మహిళా సాధికారత, రైతులు, బలహీన వర్గాల ఆకాంక్షలు, తదితర అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టితో స్వర్ణాంధ్ర విజన్-2047 డాక్యుమెంట్ తీసుకువస్తున్నారన్నారు. ప్రతి జిల్లాలోని కీలక రంగాలపైన దృష్టి సారించి జిల్లా అభివృద్ధి ప్రణాళికను రూపొందించాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లా విజన్ ప్లాన్ రూపకల్పన చేసుకుని. రానున్న ఐదు సంవత్సరాల్లో జిల్లాను అన్ని అభివృద్ధి చేసే విధంగా ఆయా శాఖలు మండల స్థాయిలో విజన్ ప్లాన్ కోసం ప్రణాళికలు రూపొందించుకుని.. లక్ష్య సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ శాఖ అధికారులు ఏడాదికి 15% వృద్ధిరేటును నిర్దేశించుకోవాలన్నారు.

అనంతరం సమావేశానికి హాజరైన పలు వర్గాలకు చెందిన వారు సలహాలు సూచనలు జిల్లా కలెక్టర్‌కు తెలియజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాల, పారిశ్రామిక రంగానికి సంబంధించిన అంశాలపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులు నివేదికలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖలు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు

## నెల్లూరులో అపరిష్కృత సమస్యలపై ప్రత్యేక దృష్టి

- రోడ్ల మరమ్మత్తులకు మరో పది రోజుల్లో టెండర్లు
- ఆరు నెలల్లో కార్పొరేషన్ పరిధిలోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు
- కార్పొరేషన్ అధికారులతో సమీక్షలో మంత్రి నారాయణ



నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరు నగర నియోజక వర్గ పరిధిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించినట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియ జేశారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో శుక్ర వారం కమిషనర్ సూర్యతేజతో పాటు నగర పాలక సంస్థ పరిధిలోని పలు శాఖల అధికారులు, సిబ్బందితో మంత్రి సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. పలు సమ స్యలు, అభివృద్ధి అంశాలపై అధికారులతో మంత్రి నారాయణ సుదీర్ఘంగా చర్చించారు. అందరి సహకా రంతో నెల్లూరును అన్నీ విధాలా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని కార్పోరేషన్ అధికారులకు మంత్రి సూచించారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ నగరంలో అపరిష్కృత సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిం చినట్లు తెలియజేశారు. నెల్లూరులో సమస్యలున్న ప్రాంతాలను ఒక్కోటిగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. నగరంలో కొన్ని రోడ్లమరమ్మత్తులు చేపట్టేలా మరో పది రోజుల్లో టెండర్లు పిలిచి పనులకు పురమాయిస్తామన్నారు. అదేవిధంగా సింహపురి ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందించే బృహత్తర ప్రాజెక్ట్ మరో ఆరు నెలల్లో పూర్తయి కార్పొరేషన్ పరిధిలోని ఇంటింటికి మంచినీటి సదుపాయం కల్పిస్తామని చెప్పారు.

గత ప్రభుత్వ నిర్ల క్ష్యం వల్ల నగరంలోని పలు పార్కులు అధ్వాన్నంగా తయారయ్యాయని మండిపడ్డారు. పార్కుల మెరుగుదలకు వేగవంతంగా చర్యలు చేపడుతున్నామన్నారు.అదే విధంగా నగరంలో గ్రీనరీ అభివృద్ధి కోసం స్వచ్ఛం దంగా ముందుకు వచ్చే వాళ్ళను కూడా స్వాగతిస్తున్నా మని పిలుపునిచ్చారు. నెల్లూరు నగరంలో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ సమస్య ఉందని, దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తిరుపతి లడ్డూ వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నందున, రాజకీయ నాయకులు బయట మాట్లాడ కుంటే మంచిదని సున్నితంగా తోసిపుచ్చారు.

## కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటా

**- మంత్రి వాసంశెట్టి సుభాష్**



రామచంద్రపురం (చైతన్యరథం): కార్యకర్తలు, నాయకులు ఎవరినీ తాను విస్మరించబోనని రాష్ట్రకార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ స్పష్టం చేశారు.తాను నియోజక వర్గానికి కొత్తగా రావడం వల్ల సమయాభావం వల్ల అందర్నీ కలవలేకపోయానన్నారు.

కాబట్టి తప్పుగా అర్థం చేసుకోవద్దని స్థానికనాయకులు,కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. రామచంద్రపురం నియోజకవర్గంలో కాజులూరు మండలం మంజీర్, శీల గ్రామాల్లో 'మన గ్రామం మన సుభాష్' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మంత్రి పర్యటించారు.ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ అందర్నీ కలవాలనే ఉద్దేశంతోనే ఈకార్యక్రమానికి రూపకల్పన చేశామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా అందరినీ కలుసుకొని నిజమైన కార్యకర్తలు, నాయకులను గుర్తించి వారికి అండగా ఉంటూనే, వారి ఇబ్బందులను పరిష్కరిస్తానన్నారు. అన్నివిధాల ఆదుకుంటానని, అందరికీ న్యాయం జరిగేలా చూస్తానన్నారు. అధికారులు కూడా జవాబుదారీతనంతో ఉండాలని, ఎవరు ఏ పని మీద వచ్చినా తక్షణం వారికి సహకరించి పని పూర్తి అయ్యేలా చూసే బాధ్యత తీసుకోవాలన్నారు. ఆదేవిధంగా గ్రామ సమస్యల విషయానికి వస్తే ప్రతి సమస్యను గుర్తించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. అంతేకాకుండా కూటమిలోని జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలకు కూడా తగిన ప్రాధాన్యత ఇస్తామన్నారు. వారికి గౌరవం ఇస్తూ, సముచిత స్థానాన్ని కల్పిస్తామన్నారు. తనకు మంత్రి పదవి రావడంతో నియోజకవర్గ అభి వృద్ధికి అవకాశం వచ్చిందన్నారు. వివిధ మార్గాల్లో మన నియోజకవర్గ అభివృద్ధికి నిధులుసిద్ధం చేస్తున్నామన్నారు. త్వరలోనే రాష్ట్రంలోని నెంబర్ వన్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాజులూరు మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోళ్లు




- తేమశాతం, గోనె సంచుల విషయంలో సమస్యలు రాకూడదు
- అధికారులతో సమీక్షలో మంత్రి పార్థసారథి స్పష్టీకరణ

ఏలూరు(చైతన్యరథం): ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో రైతులకు ఎటువంటి సమస్య లు ఉత్పన్నం కాకూడదని రాష్ట్ర గృహ నిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుపై రైస్ మిల్లర్లు, ట్రాన్స్ పోర్టర్లు, పౌర సరఫరాల అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డితో కలిసి రాష్ట్ర గృహనిర్మాణశాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతులు ఎట్టి పరిస్థితుల్లోను రైస్ మిల్లును సంప్ర దించవలసిన అవసరం లేదని స్పష్టం చేశా రు.ధాన్యం కొనుగోలులో తేమ శాతం విష యంలో ఒకేసారి తేమ కొలిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.ఇందుకు ఆయా రైతు సేవాకేంద్రాలవద్ద టెక్నికల్ అసిస్టెంట్ తో పాటు మిల్లర్ల అసోషియేషన్ తరపున ఒకరిని ఉంచాలన్నారు. ధాన్యం రవాణాచేసే ప్రతి లారీలో ఖచ్చితంగా టార్పాలిన్ అందుబాటులో ఉంచాలన్నారు. గోనె సంచుల సమస్య తలెత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. మిల్లర్ల దగ్గరకు రైతులు వెళ్లే అవకాశం కానీ, బతిమలాడే పరిస్థితి కానీ రాకూడదని ఆయన స్పష్టం చేశారు. గోనెసంచులు, హమాలీ, రవాణా ఏర్పాట్లు రైతు సొంతంగా చేసుకుంటే ప్రభుత్వ లెక్కల ప్రకారం ఆ పైకం నేరుగా రైతు ఖాతాలోకి ధాన్యం సొమ్ముతో సహా చెల్లిస్తారనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియజేయాలన్నారు.

జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి మాట్లాడుతూ గోనెసంచుల విషయంలో రైస్ మిల్లులవద్దే వాటన్నింటిని పరిశీలించి సరైన రీతిలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇప్పటికే 7 లక్షల గోనెసంచులు అందుబాటులో ఉంచామన్నారు. గోనెసంచుల వినియోగానికి ఒక సంచికి(40 కేజిలు) రూ. 3.39, హమాలీ చార్జీలు క్వింటాకు రూ. 17.17 చొప్పున ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ధాన్యం ఎగుమతి చేసినదగ్గర నుండి రైస్ మిల్లువద్ద దిగుమతి అయ్యేవరకు జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకు ఆయా మండలాలకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఈ సందర్భంగా రైతుల నుండి ధాన్యం కొనుగోలులో ఎటువంటి సమస్యలు, ఇబ్బందులు ఎదుకాకుండా జిల్లా యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని రైస్ మిల్లర్స్ ప్రతినిధి ప్రభాకర్, ట్రాన్స్‌పోర్టర్ల సంఘం ప్రతినిధులు హామీ ఇచ్చారు.

సమావేశంలో జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిఎఫ్ఓ రవీంద్రదామా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజరు వి. శ్రీలక్ష్మి, డిఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి షేక్ హబీబ్ భాషా, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత

- ఏపీయూఎఫ్ఐడీసీ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ
- కోలాహలంగా బాధ్యతల స్వీకరణ



విజయవాడ(చైతన్యరథం): పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ (ఏపీయూఎఫ్ఐడీసీ) చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ స్పష్టం చేశారు. ఏపీయూఎఫ్ఐడీసీ ఆఫీసులో శుక్రవారం చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పాత్రికేయులతో ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్యం మెరుగుదల, పార్కుల అభివృద్ధి ఏపీయూఎఫ్ఐడీసీ లక్ష్యమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన వివిధ పట్టణాభివృద్ధి పథకాల ద్వారా నిధులను సమీకరించి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు, మున్సిపల్ కార్పొరేషన్‌లకు ఆ నిధులను అందిస్తామన్నారు. ప్రస్తుతం అమృత్ పథకం, అర్బన్ వాటర్ సప్లై, ఇతర మౌలిక సదుపాయాల కల్పన పథకాలకు దశల వారీగా ఆయా మున్సిపాలిటీలకు ఏపీయూఎఫ్ఐడీసీ నిధులను విడుదల చేస్తోందన్నారు. ఈ పథకాల ప్రధాన ఉద్దేశం రాష్ట్రవ్యాప్తంగా అన్ని పట్టణాలలో తాగునీరు, మెరుగైన పారిశుద్ధ్య వసతులను కల్పించడమేనన్నారు. ఆయా పథకాలకు సంబంధించిన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి, ఇతర ఏజెన్సీల నుండి సకాలంలో సమీకరించడంలో తన వంతు కృషి చేసి, అభివృద్ధి పనులు నిర్ణీత కాలంలో పూర్తయ్యేలా కృషి చేస్తానన్నారు. ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని సరఫరా చేయాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయ సాధనలో తన వంతు పాత్ర పోషించి పట్టణ ప్రజలందరికీ రక్షిత మంచినీటి సదుపాయం, మెరుగైన జీవనం కల్పించటానికి చర్యలు తీసుకుంటానని పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. తొలుత పెద్ద ఎత్తున వచ్చిన నాయకులు, అభిమానుల సమక్షంలో చైర్మన్‌గా పీలా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో సంస్థ ఎండీ హరినారాయణ, గాజువాక ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, అనకాపల్లి పార్లమెంటు సభ్యుడు సీఎం రమేష్, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక దోపిడీలో ఏ1 కాకాణే

- కరోనా హౌస్‌లో కూర్చుని కలెక్షన్లు
- సూరాయపాళెం, విరువూరు రీచ్‌ల్లో రూ.91 కోట్ల దోపిడీ తేలింది
- కాకాణి దోపిడీలో ఇది పదో వంతు మాత్రమే
- ఐదేళ్ల దోపిడీ ఎన్ని వందల కోట్లు తేలుతుందో
- కాకాణిని వదిలే ప్రసక్తే లేదు
- మీడియాతో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి

నెల్లూరు(చైతన్యరథం): నెల్లూరులో జరిగిన ఇసుక దోపిడీలో ఏ 1 నిందితుడు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డేనని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, సర్వే పల్లి ఎమ్మెల్యేల సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విమర్శిం చారు. దోపిడీ సొత్తును వడ్డీతో సహా కక్కించే వరకూ ఊరుకోబోనని స్పష్టం చేశారు. నెల్లూరులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సోమిరెడ్డి శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గంలో పెన్నా నదిలో సూరాయపాళెం, విరువూరు రీచ్‌ల్లో గత ప్రభుత్వ హయాంలో ఇసుక అక్రమ మైనింగ్ జరిగిం దని అధికారులు నిర్ధారించారన్నారు.

సూరాయపాళెంలో సర్వే చేసి రూ.54.70కోట్లు జరిమానా విధించారు. 2,73,500టన్నుల ఇసుకను అక్రమంగా తవ్వి తరలిం చినట్లు తేల్చారు. విరువూరు రీచ్‌లోనూ అక్రమాలను నిర్ధారించి రూ.37కోట్లు జరిమానా వేశారు. ఇక్కడ 1,85,000 టన్నుల ఇసుకను దోచేశారని అధికారులు తేల్చిచెప్పారు. రెండు రీచుల్లో కలిపి రూ.91.70 కోట్లు విలువైన ఇసుకను దోచేశారని నిర్ధారణ అయింది. ఇది కేవలం 2023 డిసెంబర్ నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చిన జూన్ 4వ తేదీ వరకు జరిగిన దోపిడీ మాత్రమే. జేపీ వెంచర్స్‌తో కలిసి విరువూరుకు చెందిన వైసీపీ నేత బచ్చల సురేష్ కుమార్‌రెడ్డి(చిన్ని) అక్రమంగా ఇసుక తరలించినట్టు తేలింది. అనుమతులు పొందిన చోట కాకుండా పరిధి దాటి ఇసుక తవ్వకాలు చేపట్టి ఈ అక్రమాలకు పాల్ప డ్డారు. 2019 నుంచి 2021 వరకు భారీగా అక్రమ మైనింగ్ జరిగినా దాని కొలతలు వేయలేదు. 2022లో వచ్చిన వరదల కారణంగా కొలతలు వేయలేక పోయామని అధికారులు తప్పించు కున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన మరుసటి రోజు నుంచే సూరాయపాళెం, విరువూరు రీచ్‌ల నుంచి వందల కోట్ల విలువైన ఇసుకను లేపేశారు.

### దేన్నీ వదల్లేదు

ఒక్క ఇసుకే కాదు గ్రావెల్, మట్టి, క్వార్ట్జ్ దేనినీ వది లిపెట్టకుండా దోచేశారు. రైతుల పొలాలు సారవంతం చేసేందుకు క్యూబిక్ మీటర్ మట్టిని రూ.1కి ఇవ్వాలని గతంలో టీడీపీ ప్రభుత్వం ఇచ్చిన జీఓను సైతం దుర్వి నియోగం చేశారు. 5.75లక్షల క్యూబిక్ మీటర్లకు రైతు ల పేరుతో అనుమతులు పొంది సర్వేపల్లి రిజర్వాయర్, కనుపూరు చెరువులోని గ్రావెల్ మొత్తాన్ని ప్రైవేటు లే అవుట్లకు అమ్ముకున్నారు. నిబంధనల ప్రకారం వాణిజ్య అవసరాలకు మట్టితోలితే క్యూబిక్ మీటరుకు రూ.231 చెల్లించాలి. ఈ విధంగా మట్టిలోనూ రూ.15 కోట్లకు పైగా దోపిడీకి పాల్పడ్డారు.



ఎన్ని వందల కోట్లుంటుందో...

సూరాయపాళెం రీచ్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి దోపిడీ పర్వం అధికారికంగా వెలుగులోకి వచ్చింది. ఎన్నికల ఫలితాలు వచ్చే రోజుకి ముందు ఆర్నెల్లలోనే రూ.100 కోట్లకు పైగా దోపిడీ జరిగిందని స్పష్టమైంది. మొత్తం ఐదేళ్లలో జరిగిన దోపిడీని నిగ్గుతేలిస్తే ఎన్ని వందల కోట్లు బయటపడుతుందో. నేను కాకాణి గోవర్ధన్ రెడ్డిలా నోటికొచ్చినట్టు వాగడం లేదు..అలా మాట్లాడ టం నాకు చేత కాదు.ప్రభుత్వ ఉత్తర్వులు, అధికారులు ఇచ్చిన రిపోర్టులు,షోకాజ్ నోటీసులు, సమాచార హక్కు చట్టంద్వారా పొందిన సమాచారం ఆధారంగానే మాట్లా డుతున్నాను. వైసీపీ ప్రభుత్వంలో కాకాణి గోవర్ధన్‌రెడ్డికి తెలియకుండా సూరాయపాళెం, విరువూరు రీచ్‌ల నుం చి ఇసుక రేణువైనా కదులుతుందా. కాకాణి ఆదేశాలు లేకుండా సర్వేపల్లి రిజర్వాయర్,కనుపూరు చెరువులతో పాటు కసుమూరు,రామదాసుకండ్రిగ,ఈదగాలి నుంచి గ్రావెల్ ఎత్తే దమ్ము ఎవరికైనా ఉందా. గోవర్ధన్‌రెడ్డికి సంబంధం లేకుండా వరదాపురం, మరుపూరు, మొగ ళ్లూరు,ముదిగేడు నుంచి క్వార్ట్జ్ కదలించగలరా. మంత్రి గా గూడూరు నియోజకవర్గంలోని సిలికాను కూడా కాకాణి వదిలి పెట్టలేదని సోమిరెడ్డి దుయ్యబట్టారు.

### బయటపడింది పది శాతమే..

కాకాణి గోవర్ధన్ రెడ్డి చేసిన దోపిడీలో ఇప్పుడు 10 పైసలు భాగం మాత్రమే బయటపడింది. ప్రజల సొత్తు ను సొంతం దోచేసిన కాకాణికి నన్ను, మా నాయకుడు చంద్రబాబు నాయుడిని విమర్శించే అర్హత ఎక్కడిది. కరోనా హౌస్ లో కూర్చుని కలెక్షన్లు లెక్కపెట్టుకుంటూ సర్వేపల్లిని సర్వనాశనం చేసిన వ్యక్తి మాపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉంది. ఇలాంటి వ్యక్తులు రాజ కీయాల్లో ఉండటం దురదృష్టకరం.ఇసుక స్కాంలో ఏ1 అయిన కాకాణిని తప్పించి ఆయన చెంచాలకు అధి కారులు నోటీసులు ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో జరిగిన అక్రమ మైనింగ్ వ్యవహారంపై సమగ్ర విచా రణ జరిగే వరకూ ఊరుకోను. కరోనా హౌస్ యజమా ని కాకాణి కటకటాలు లెక్కపెట్టే వరకు వదలను.దోచిన సొత్తును వడ్డీతో సహా కట్టించే వరకు వెనకడుగు వేసే ప్రసక్తే లేదని సోమిరెడ్డి స్పష్టం చేశారు.

# ఆత్మరక్షణకు జగన్ నోట అబద్ధాలు

- శ్రీవారి లడ్డూ కల్తీ పాపంలో దోషులందరూ బయటకు వస్తారు
- తప్పు కప్పిపుచ్చుకునేందుకే తప్పుడు మాటలు
- జనం నమ్మటం లేదని తెలిసే మీడియా ముందు పిచ్చి ప్రేలాపనలు
- ధ్వజమెత్తిన ఆర్థిక మంత్రి పయ్యావుల



అమరావతి(చైతన్యరథం): ఆత్మరక్షణలో పడిన జగన్‌రెడ్డి తిరుమల విషయంలో చెప్పిన అబద్ధాలే మళ్లీమళ్లీ చెబుతున్నారని రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ ధ్వజమెత్తారు. వైసీపీ హయాంలో జగన్‌రెడ్డి ఆదేశాలతోనే ఉద్దేశపూర్వకంగా టీటీడీని అగౌరవపరిచారని విమర్శించారు. శుక్రవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో పయ్యావుల మాట్లాడుతూ తిరుమల శ్రీవారి ఆలయం విషయంలో తప్పు చేసిన వారందరినీ దోషులుగా నిలబెట్టే సమయం తొందరలోనే వస్తుందన్నారు. ఇది కోట్లాది భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం. రాజకీయాలకు, ఎటువంటి స్వార్థ ప్రయోజనాలకు తావు లేకుండా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం విషయంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకొస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంకటేశ్వర స్వామి విషయంలో నిజం తప్ప వేరేదీ చెప్పరని నమ్మారు కాబట్టే లడ్డూ కల్తీపై వెంటనే తీవ్రస్థాయిలో ప్రజా స్పందన వచ్చింది. దానికి జగన్ మోహన్‌రెడ్డి భయపడిపోయి, ఆయనను ఈ సమాజం ఎక్కడ వెలివేస్తుందేమోననే భయంతో హిందుత్వానికి వారే ఛాంపియన్స్ అని చెప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాడు. చేసిన తప్పు కళ్ల ముందు కనబడుతోంది కాబట్టే జగన్‌రెడ్డి రక్షణాత్మక ధోరణిలో ఏదో చెప్పుకునే ప్రయత్నం చేసి ప్రజల ముందు దోషిగా నిలబడ్డాడు. వైఎస్సార్సీపీ ఆత్మరక్షణలో పడి కొట్టుకుంటోంది. సొంత బంధువులుగా చెప్పుకునే వారే పక్కపార్టీలో చేరారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించినంత వరకు తిరుమల తిరుపతి దేవస్థానం అనేది రాజకీయ అంశం కాదు. అదొక పవిత్రమైన ధార్మిక అంశం. టీటీడీ పాలక మండలి అంటారు. కానీ అది తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి కాదు.. తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి. చంద్రబాబు నాయుడు సీరియస్ అంశాలను ప్రజలముందు పెట్టారు. దీనిపై చర్చ జరగాలి. దీంతో రాజకీయాలకు సంబంధం లేదు. వైసీపీ హయాంలో టీటీడీని ఫక్తు వ్యాపార సంస్థగా నడపాలని చూశారు. స్వామివారిని సామాన్యులకు దూరం చేయాలని తీవ్రంగా ప్రయత్నించారు. తిరుమలలో 150 రూపాయలు రూమ్ అద్దెను 2000 రూపాయలు చేశారు. స్వామివారి దర్శనం విషయంలోనూ సామాన్య భక్తులను ఇబ్బంది పెట్టారని పయ్యావుల విమర్శించారు.

### జనం నమ్మటం లేదనే భయంతోనే..

జగన్ మోహన్‌రెడ్డి ఆత్మరక్షణలో పడి విలవిలలాడుతున్నాడు. ప్రజలు తనను నమ్మటం లేదనే భయంతో ప్రతిరోజు మీడియా ముందుకు వచ్చి పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడు. ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన ఒక్కసారి కూడా మీడియాకు వచ్చి మాట్లాడలేదు. గతంలో ఎప్పుడైనా తిరుమల తిరుపతి దేవస్థానం గురించి మాట్లాడాడా.. ఎన్నిసార్లు వెంకటేశ్వర స్వామి గొప్పతనం గురించి మాట్లాడాడో చెప్పండి? ఇప్పుడు టీటీడీ గురించి, తిరుమల స్వామి గురించి, భక్తి గురించి చెబుతున్న పెద్దపెద్ద కబుర్లన్నీ ఆత్మరక్షణ కోసం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న విన్యాసాలేనని మంత్రి పయ్యావుల తప్పుబట్టారు.

# వైసీపీ హయాంలో లిడ్‌క్యాప్‌ని నిర్వీర్యం చేశారు

- టీడీపీలో కష్టపడి పనిచేసే వారికే పదవులు
- లిడ్‌క్యాప్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మాణిక్యాలరావుకు మంత్రి డోలా అభినందనలు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో లిడ్ క్యాప్‌కి మంచి రోజులు వచ్చాయని, ఈ సంస్థ ద్వారా అనేకమందికి స్వయం ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. శుక్రవారం నాడు తాడేపల్లిలోని లిడ్ క్యాప్ కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్‌గా పిల్లి మాణిక్యాలరావు పదవీ బాధ్యతలు చేపట్టారు. మంత్రి డోలా ఈ కార్యక్రమానికి హాజరై మాణిక్యాలరావుకి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో లిడ్ క్యాప్‌ని నిర్వీర్యం చేశారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లిడ్‌క్యాప్‌కు మంచి రోజులు వచ్చాయన్నారు. ఈ సంస్థ ద్వారా అనేక మందికి స్వయం ఉపాధి, ఉద్యోగాలు కల్పిస్తామన్నారు. పిల్లి మాణిక్యాలరావు కష్టపడే వ్యక్తిత్వం ఉన్నవాడని, తెలుగుదేశం పార్టీలో నిబద్ధతగా పనిచేసే వారికి గౌరవం దక్కుతుందనేందుకు మాణిక్యాలరావే ఉదాహరణ అని అన్నారు. లిడ్ క్యాప్ చైర్మన్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మంత్రి ఆకాంక్షించారు.



# నాడు నారా లోకేష్‌కు గోడు చెప్పుకున్నందుకు కక్షగట్టారు

- కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న భర్త హత్యకు గురైతే బెనిఫిట్స్ రాకుండా అడ్డుకున్నారు
- రూ.30 లక్షల ఎక్స్‌గ్రేషియా, ఇస్తామన్న ఉద్యోగం నిలిపివేశారు
- న్యాయం చేయాలంటూ టీడీపీ నేతలకు మహిళ వినతి
- మంజూరైన ఇంటిని తొలగించారని ఓ బాధితురాలి ఆవేదన
- బతుకుతెరువుకోసం పోతే భూమి కబ్జాచేశారని బాధితుడి వినతి
- నామినేటెడ్ పదవులకోసం పార్టీ నేతల విజ్ఞప్తులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి ఫరూక్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, ఎమ్మెల్యే జయనాగేశ్వర్‌రెడ్డి



అమరావతి(చైతన్యరథం):కానిస్టేబులైన తన భర్తను దారుణంగా చంపడంతో.. యువగళం పాదయాత్రలో యువనేత(నేటి మంత్రి) నారా లోకేష్‌ను నాడు కలిసి తమ గోడు చెప్పుకున్నందుకు.. వైసీపీ నాయకులు, పోలీసు అధికారులు తమను ఎస్పీ ఆఫీసుకు పిలిపించి లోకేష్‌ను ఎందుకు కలిశారంటూ నిలదీసి తమపై కక్షగట్టి తన భర్తకు రావాల్సిన బెనిఫిట్స్ రూ. 30 లక్షల ఎక్స్‌గ్రేషియా, స్పెషల్ కేసు కింద పరిగణించి కల్పిస్తామన్న ఉద్యోగం ఇవ్వకుండా అడ్డుకున్నారని.. తనకు న్యాయం చేసి ఆదుకోవాలని నంద్యాలకు చెందిన శ్రావణి టీడీపీ నేతల ముందు వాపోయారు. మంత్రి ఎన్ఎండీ ఫరూక్, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లాశ్రీనివాసరావు, ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి శుక్రవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావేదికలో శ్రావణి వినతిని స్వీకరించి న్యాయం చేస్తామని భరోసా కల్పించారు. రాష్ట్రం నలు మూలల నుండి వివిధ సమస్యలపై వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు.

అనంతపురం టౌన్‌కు చెందిన కృష్ణవేణి విజ్ఞప్తి చేస్తూ.. గత టీడీపీ గవర్నమెంట్‌లో తమకు టిడ్కో ఇల్లు మంజూరు కాగా, అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వానికి రెండు విడతల్లో రూ.50 వేలు కట్టామని, తరువాత ప్రభుత్వం మారడంతో మంజూరై, డబ్బులు కట్టిన ఇంటిని కూడా తమకు రాకుండా చేశారని.. తమకు ఇల్లు ఇప్పించి ఆదుకోవాలని వేడుకున్నారు.

అల్లూరి జిల్లా ముంచింగిపుట్టు మండలం దొరగూడ గ్రామానికి చెందిన సర్పంచ్ లక్షణ్, అలాగే కిందాయి పుట్టు పంచాయతీకి చెందిన పలువురు గిరిజనులు గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చి తమ గ్రామంలో విద్యుత్ సౌకర్యం, రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, గర్భిణులను ఆసుపత్రికి తీసుకెళ్లాలన్నా కూడా రహదారి సౌకర్యం లేకపోవడంతో ప్రాణాలు పోతున్నాయని, దయచేసి రహదారి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని కోరారు.

కర్నూలు జిల్లాలో మండల కేంద్రం వెల్దుర్తికి చెందిన కటక బీబీ గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేస్తూ.. తమకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్‌లైన్‌లో తమ పేరుమీద ఎక్కించాలంటూ అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడంలేదని.. తమ భూ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం నియోజకవర్గం సుంకేసుల గ్రామానికి చెందిన పానుగంటి రంగయ్య విజ్ఞప్తి చేస్తూ.. వెలుగొండ ముంపు గ్రామాల్లో తమకు నష్టపరిహారం అందకుండా చేస్తున్నారని... గత 15 ఏళ్లుగా పోరాడుతున్నా పరిహార జాబితాలో తమ పేరు మాత్రం రావడంలేదని.. అధికారులు చర్యలు తీసుకుని నష్టపరిహారం వచ్చేలా చూడాలని నేతలను కోరారు.

విజయవాడ భవానీపురానికి చెందిన ఎం. సలోమీతో పాటు పలువురు వరద బాధితులు గ్రీవెన్స్‌కు వచ్చి తమకు వరద పరిహారం అందలేదని, కలెక్టరేట్‌కు వెళితే పట్టించుకోకపోవడంతో గ్రీవెన్స్‌కు వచ్చామని చెప్పడంతో వెంటనే మంత్రి ఫరూక్ ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి సమస్యను తెలిపి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. బాధితులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపి వెళ్లారు.

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలానికి చెందిన సూర్యరావుపేట మాజీ గ్రామ సర్పంచ్ విజ్ఞప్తి చేస్తూ.. మత్స్యకారులైన నిరుపేదలకు ఇచ్చిన భూమిలో మట్టి ఫిల్లింగ్ బిల్లులు రాలేదని.. అలాగే గ్రామంలో రామాలయం, స్కూల్, బ్రిడ్జి కోసం దాదాపు రూ. 15 లక్షల వరకు ఖర్చు పెట్టానని.. అవి అన్నీ బయట వడ్డీలకు తెచ్చి ఖర్చు పెట్టానని ..తాను ఇప్పుడు అప్పుల్లో ఉన్నానని.. తనకు రావాల్సిన డబ్బులు ఇప్పించి తన కొడుకు చదువుకు సాయం చేయాలని వేడుకున్నాడు.

తమ తండ్రికి ప్రభుత్వం 1979లో ఇచ్చిన అసైన్‌మెంట్ భూమి వేరొకరి పేరుమీదకు మార్చిందని.. రైతు భరోసాకు దరఖాస్తు చేసినప్పుడు ఈ విషయం తెలిసిందని, తమ భూమి తమకు వచ్చేలా చూడాలని అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మండలం అమలాపురం పంచాయతీకి చెందిన రేళ్ల జగ్గారావు, అతని కుటుంబ సభ్యులు గ్రీవెన్స్ లో విజ్ఞప్తి చేశారు.

తాము బతుకుదెరువుకోసం వలస వెళితే తమ భూమిని కబ్జా చేశారని.. కబ్జాదారులు దస్తగిరి, జమ్మన్న, కేశన్న, తిరుమల కేశన్నల నుండి తమ భూమిని విడిపించి న్యాయం చేయాలని కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలం ఆలువాల గ్రామానికి చెందిన పారె ప్రవీణ్ వాపోయాడు.

తాము టీడీపీకి అనుకూలంగా ఉండటంతో గతంలో టీడీపీ అధికారం పోయాక తమ ఇంటి స్థలాన్ని వైసీపీ నేతలు ఆక్రమించారని.. తాను డయాలసిస్ పేషెంట్‌నని, తన ఇంటిని వైసీపీ నేతల చెరల నుండి విడిపించి, తనకు, తన బిడ్డకు న్యాయం చేయాలని.. అలాగే తనపై ఉన్న అక్రమ కేసులు తొలగించాలని గుంటూరు జిల్లా తాడికొండ మండలం కర్లపూడికి చెందిన వెంకాయమ్మ విజ్ఞప్తి చేశారు.

ఏలూరు జిల్లా కామవరపుకోట పంచాయతీలోని గిరిజనులైన నాయక్ తెగకు చెందిన వారికి ఎస్టీ కుల సర్టిఫికెట్లు ఇవ్వకుండా అధికారులు ఇబ్బంది పెడుతున్నారని, వారి సమస్యను పరిష్కరించి న్యాయం చేయాలని కామవరపుకోట టీడీపీ నాయకులు గ్రీవెన్స్‌లో అర్జీ అందించారు.

గత ప్రభుత్వం చేపట్టిన రీసర్వే వల్ల ఉండాల్సిన భూమికంటే తగ్గించి చూపారని, సంక్షేమ పథకాలు అందటం లేదని, టీడీపీ కోసం కృషి చేసి నామినేటెడ్ పదవులను ఆశిస్తూ పెద్దఎత్తున పార్టీ నేతలు, ఆర్థిక సమస్యలు, సీఎంఆర్ఎఫ్ సాయం కోసం, పింఛన్ల కోసం పలువురు తమ సమస్యలపై పెద్ద ఎత్తున అర్జీలు అందించారు.



# సుప్రీం 'సిట్' వైసీపీ నెత్తిన భస్మాసుర హస్తమే

- సుప్రీంకోర్టు ఆదేశాలను సీఎం చంద్రబాబు సహా, టీడీపీ మొత్తం స్వాగతిస్తోంది
- సీఎం చంద్రబాబు వేసిన సిట్‌ను సుప్రీంకోర్టు మరింత బలోపేతం చేసింది
- జగన్ రెడ్డి, వైసీపీ నేతలు పెద్ద ఆషాఢభూతులు
- అబద్దాలను అనర్ఘళంగా మాట్లాడగలరు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య ధ్వజం



అమరావతి(చైతన్యరథం): జగన్ రెడ్డి, వైసీపీ నేతలు పెద్ద అషాఢభూతులని, వీరు అబద్ధాలను అనర్ఘళంగా మాట్లాడగలరని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మండిపడ్డారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వర్ల మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును సీఎం చంద్రబాబు, టీడీపీ స్వాగతిస్తోందన్నారు. తిరుమల లడ్డూ కల్తీ విషయంపై దర్యాప్తునకు సీఎం చంద్రబాబు నియమించిన సిట్‌ను సుప్రీంకోర్టు తీర్పు మరింత బలోపేతం చేసిందన్నారు. సుప్రీం కోర్టు తీర్పు వైసీపీకి ఆ పార్టీ నేతలకు 'భస్మాసుర హస్తమే' అన్నారు. జగన్, ఆయన బ్యాచ్ విదేశాలకు పారిపోకుండా వెంటనే వారి పాస్ పోర్టులను సిట్ అధికారులు స్వాధీనం చేసుకోవాలని వర్ల డిమాండ్ చేశారు.

## పదేపదే చెబితే అబద్ధం నిజమవుతుందా..

నెయ్యిలో జంతు కొవ్వు కలిసిందని టీటీడీ ఈఓ విలేకరుల సమావేశంలో స్పష్టంగా చెప్పినా.. జగన్ రెడ్డి మాత్రం లేదని అబద్దాలు చెబుతున్నాడు. జగన్ రెడ్డి సోదరుడి వరుసయ్యే వ్యక్తికి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కూతురికి పెళ్లి జరిగింది. అప్పుడు జగన్‌కు భూమన మామ కాక మరేమవుతాడు. జగన్ రెడ్డికి బంధుత్వాలు కూడా తెలియవనుకోవాలా? పదిమందితో పదే పదే ఒక అబద్ధం చెప్పిస్తే అది నిజం అవుతుందా? చేసినవన్నీ చేసి..మళ్లీ దేవుడంటే సీఎం చంద్రబాబుకు భయంలేదని జగన్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. డిక్లరేషన్ ఇచ్చి తిరుమలకు వెళ్లడానికి భయపడిన జగన్ రెడ్డి.. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడటం హాస్యాస్పదం. ప్రతి బ్రహ్మోత్సవాల్లో చంద్రబాబు పాల్గొని సతీసమేతంగా తిరుమల స్వామివారికి నూతన వస్త్రాలు సమర్పిస్తారు. జగన్ రెడ్డి ఏనాడైనా బ్రహ్మోత్సవాలకు సతీసమేతంగా వెళ్లారా? జగన్ రెడ్డి పెద్ద అబద్ధాల పుట్ట. దేవుళ్లను చంద్రబాబు రాజకీయాలకు వాడుకుంటున్నారని మాట్లాడటం కంటే నీచం మరొకటి లేదని వర్ల మండిపడ్డారు.

## దేవుళ్లను రాజకీయాల్లోకి లాగిందెవరు?

అసలు దేవుళ్లను రాజకీయాల్లోకి లాగిందే జగన్ రెడ్డి. నాడు పింక్ డైమండ్ దోచుకున్నారని ఆరోపణలు చేసింది, ఆర్టీసీ బస్సు టిక్కెట్ల మీద ఏసుక్రీస్తు బొమ్మ వేయించింది కూడా జగన్ రెడ్డే? టీటీడీ బోర్డును కళంకితం చేసింది వైసీపీ నేతలే? క్రైస్తవ మతాన్ని ఆచరించే వ్యక్తిని టీటీడీ బోర్డు ఛైర్మన్‌గా చేసింది జగన్ రెడ్డి కాదా? శ్రీవాణి ట్రస్ట్ పేరుతో కోట్లను దోచుకుంది వైసీపీ నేతలు కాదా? వైసీపీ హయాంలో రామతీర్థంలో శ్రీరాముడి విగ్రహం తల నరికితే. జగన్ రెడ్డి పట్టించుకోలేదు. అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు వెళ్లాలనుకుంటే అడ్డుకున్నారు. నాలుగు గోడల మధ్య క్రైస్తవుడిగా... బయటకి వస్తే హైందవుడిగా జగన్ రెడ్డి నటిస్తున్నాడు. బొట్టు పెడితే హైందవుడు కాలేడు. ఆ మతాలను త్రికరణ శుద్ధిగా ఆచరిస్తేనే హైందవుడైనా.. క్రైస్తవుడైనా అయ్యేది. జగన్ రెడ్డి ఏమైనా అటూఇటూ కాని వ్యక్తా అని వర్ల దుయ్యబట్టారు.

## దొరికిపోతామనే వైసీపీ ఉలికిపాటు

సుప్రీంకోర్టు ఎక్కడా సీఎం చంద్రబాబును తప్పు పట్టలేదు. అక్రమాలను బయట పెట్టాలనే చెప్పింది. ఏఆర్ ఫుడ్స్‌కు ఆరు టన్నుల నెయ్యి మాత్రమే నిల్వ చేసే అవకాశం ఉంది.. మరి మిగిలిన 16 టన్నుల నెయ్యిని ఎక్కడ నుండి తీసుకువచ్చారు? బిల్లులు, ట్రాన్స్‌పోర్ట్ అంతా మోసమే. చెన్నైలో బయలుదేరి తిరుపతి రావడానికి తొమ్మిదిరోజులు పడుతుందా? చెన్నైనుండి కలకత్తా వెళ్లడానికి కూడా మూడు రోజులే పడుతుంది. వైసీపీ నేతల అవినీతిని బయటకు తీసుకువచ్చి వారు దొంగలు అని తేల్చడానికే సీఎం చంద్రబాబు సిట్ వేశారు. ఆ సిట్‌కు ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు రాష్ట్ర అధికారులు, ఒక ఫుడ్ సేఫ్టీ అధికారిని జోడించి దానిని సుప్రీంకోర్టు ఇంకా బలోపేతం చేసింది. ఈ దెబ్బతో దొంగల బండారం బయట పడుతుంది. అందుకే వైసీపీ నేతలు ఉలిక్కి పడుతున్నారని వర్ల అన్నారు.

## మొత్తం బయటకొస్తాయి

సుప్రీంకోర్టు వేసిన సిట్‌తో తిరుమలలో ధర్మారెడ్డి, వైసీపీ నేతలు సుబ్బారెడ్డి, రోజా, తదితర నేతలు కొట్టేసిన వాటాలు, వారి అక్రమాలన్నీ బయటకు వస్తాయి. భస్మాసుర హస్తాన్ని వైసీపీ నేతలే తెచ్చి నెత్తిన పెట్టుకున్నారు. సుప్రీంకోర్టు తీర్పుతో జగన్ రెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, ధర్మారెడ్డి, రోజారెడ్డి ఇక జైలుకెళ్లటం ఖాయం. రఘురామకృష్ణరాజును కస్టడీలో హింసించిన రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ కోసం లక్షల్లో ఫీజులు చెల్లించి అభిషేక్ మను, సిద్ధార్థ దవే లాంటి పెద్ద న్యాయవాదులతో సుప్రీంకోర్టులో వాదనలు వినిపిస్తున్నారంటే దీని వెనుక జగన్ రెడ్డి హస్తం ఉన్న విషయం స్పష్టంగా తెలియటం లేదా అని వర్ల రామయ్య ప్రశ్నించారు.

# జగన్ రెడ్డే అబద్ధాల కోరు: వర్ల రామయ్య

తన అబద్ధాలను ఎదుటి వారికి అంటగట్టి చెప్పిన అబద్ధమే వందసార్లు చెప్పడం జగన్ ట్రేడ్ మార్క్

**అబద్ధం నెం.1:** యానిమల్ ఫ్యాట్ లేదని టీటీడీ ఈవో చెప్పాడని శుక్రవారం మీడియా సమావేశంలో జగన్ చెప్పడం పెద్దఅబద్ధం.ఒక ఐఏఎస్ అధికారి మాటను వక్రీకరించడం పెద్దనేరం.

**నిజం :** (ఒక కంటామినేషన్ కాదు అన్ని రకాల పదార్థాలు, యానిమల్ ఫ్యాట్ ఉన్నాయనేది అర్థమౌతుంది. - మీడియా సమావేశంలో టీటీడీ ఈవో శ్యామలరావు). ఈవో శ్యామలరావు మీడియా సమావేశం బట్టి జగన్ అబద్దాలు చెప్పాడని రుజువు కావడం లేదా?

జంతువుల కొవ్వు కలిసిందని టీటీడీ ఈవో శ్యామలరావు స్వయంగా మీడియా సమావేశంలో చెబుతుంటే జగన్ మాత్రం... వాస్తవాలను వక్రీకరిస్తున్నారు.

**అబద్ధం నెం.2 :** కరుణాకరరెడ్డి నాకు మామ అని పోస్టు పెట్టి అబద్ధం చెప్పారని జగన్ చెప్పారు.

**నిజం :** జగన్ రెడ్డి కజిన్ వైఎస్ రవీంద్రారెడ్డి కుమారునితో కరుణాకరరెడ్డి కుమార్తెతో నిశ్చితార్థం, రిసెప్షన్ నిజం కాదా? మీ సోదరుని కుమారునికి కరుణాకరరెడ్డి కుమారునికి నిశ్చితార్థమైనప్పుడు మామ వరస కాదా? కాదని చెప్పడం అబద్ధం కాదా?

**అబద్ధం నెం 3:** సుప్రీంకోర్టు, నేషనల్ మీడియా టీటీడీ నెయ్యిలో కల్తీ లేదని చెప్పినట్టుగా కలరింగ్ ఇవ్వడం అబద్ధం కాదా?

**నిజం :** నెయ్యిలో కల్తీ లేదని సుప్రీంకోర్టు భావించి ఉంటే సిట్ ఎందుకు వేసింది? అందులో రాష్ట్ర పోలీస్ అధికారులకు చోటు ఎందుకిచ్చింది?

**అబద్ధం నెం 4:** చంద్రబాబుకు దేవుడంటే భయం లేదు

**నిజం :** చంద్రబాబుకు దేవుడంటే, సంప్రదాయాలు అంటే భయం, భక్తి ఉంది కాబట్టే స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణకు సతీసమేతంగా వెళ్లారు. తన మనవడి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతిఏటా టీటీడీ అన్నదానానికి రూ.25 లక్షలు ఇస్తున్నారు.

జగన్‌కు దేవుడంటే భయం, భక్తి లేదు కాబట్టే సతీసమేతంగా వెళ్లేదు. డిక్లరేషన్‌పై సంతకం పెట్టలేదు.

**అబద్ధం నెం 5:** చంద్రబాబు దేవుడ్ని సైతం రాజకీయాలకు వాడుకుంటున్నారు

**నిజం :** లేని పింక్ డైమండ్ చంద్రబాబు ఇంట్లో ఉందని, దేవుడ్ని రాజకీయాలకు వాడుకొన్నది మీరు కాదా? ఆర్టీసీ బస్ టిక్కెట్లపై శిలువ బొమ్మలు వేసింది మీరు కాదా?

- కళంకితులతో టీటీడీ బోర్డు వేసింది మీరు కాదా?
- శ్రీవాణి ట్రస్ట్ ఏర్పాటు పేరుతో కోట్లాది రూపాయాల శ్రీవారి సొమ్ము దోచుకుంది మీరు కాదా?
- టీటీడీ దర్శన టిక్కెట్లు లక్షల సంఖ్యలో అమ్ముకొన్నది మీరు కాదా?

# విజయవాడలో డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు

- ఎంపీలతో సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం సమావేశం
- పెండింగ్ రైల్వే ప్రాజెక్టులను వివరించిన కేశినేని



విజయవాడ(చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గం లో ప్రధానమైన నాలుగు డ్రైన్ల సమస్య రైల్వే శాఖతో ముడిపడి ఉంది. గత ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే విజ యవాడకు ఇటీవల వరద కూడా వచ్చేది కాదు. డ్రైనేజీ పూడికలు తీసి ఉంటే ఇబ్బందులు పడే వారు కాదు. రైల్వే అధికారులు, రెవెన్యూ అధికారులు, వీఎంసీ అధికారులు కలిసి ఉమ్మడిగా పరిశీలించి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని ఇటీవల సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్‌ను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కోరారు. అలాగే విజయవాడ నగరపాలక సంస్థ, విజయవాడ రైల్వే శాఖకు ఉన్న సమస్యలు పరిష్కారానికి సానుకూలంగా స్పందించారని ఎంపీ చెప్పారు. ఈ నేపథ్యంలో మధురానగర్ ఈటీటీసీ కేంద్రంలో ఏపీలో రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై సౌత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ శుక్రవారం ఎంపీలందరితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని విజయవాడ పార్లమెంట్ పరిధిలో పెండింగ్ రైల్వేప్రాజెక్టులపై జీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ప్రధానంగా పశ్చిమ నియోజక వర్గంలో నెలకొన్న డ్రైనేజీ శాశ్వత పరిష్కారా నికి రైల్వే శాఖతో ముడిపడి ఉన్న సమస్యను వివరించారు. అనంతరం ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే రైల్వేల్లో రాష్ట్రం వెనకబడిందని విమర్శించారు. విశాఖ రైల్వే జోన్‌కు భూసేకరణ జరగలేదన్నారు. రైల్వే అధికారులు ప్రతిపాదనలు పంపినా పట్టించుకోలేదన్నారు. రైల్వే అధికారుల సహకారంతో చిత్తశుద్ధితో పనిచేసి ఆ పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయటమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించటం జరిగిందని పేర్కొన్నారు. ముఖ్యంగా ఆర్‌వోబీలు, రైల్వే అండర్ బ్రిడ్జిలు, కొత్త రైల్వేలైన్లు, కొత్త రైళ్ల వంటి ప్రతిపాదనలపై చర్చించినట్టు తెలిపారు. అమరావతి రాజధాని రైల్వే లైన్‌కు సంబంధించి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయని, త్వరలో రైల్వేలైన్ పనులు ప్రారంభం అవుతాయన్నారు. అలాగే రాజధానికి కొత్త ట్రైన్లు, వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లు కావాలని కోరగా రైల్వే బోర్డుకు సమాచారం అందించి అవి వచ్చేందుకు కృషి చేస్తామని చెప్పారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రైల్వే ప్రాజెక్టు పనులు పురోగమనం దిశగా సాగుతున్నాయన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రానికి రైల్వే శాఖ నుంచి ఏమి కావాలో, ఏమి పనులు చేయించుకోవాలో అవన్నీ చేయించుకుంటామని తెలిపారు.

## ఎంపీ కేశినేని శివనాథ్ ముఖ్య ప్రతిపాదనలు

ముస్తాబాద్ రైల్వేస్టేషన్ వద్ద వరద నీరు ప్రవహించేలా బుడమేరును వెడల్పు చేయ డానికి అవసరమైన స్థలాన్ని కేటాయించాలి. 30 ఏళ్ల క్రితం నిర్మించిన జగ్గయ్యపేట రైల్వేస్టేషన్ అధునికీకరణ జరగాలి. ప్యాసింజర్ రైళ్లు ఆగే ఏర్పాటు చేయాలి. విజయవాడ రైల్వేస్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు నిర్మించాలి. ఎస్కలేటర్లు సరిగా పనిచేయడం లేదు. కొండపల్లి, ఈలప్రోలు, రాయనపాడు, గొల్లపూడి ఆర్ఓబీలు త్వరగా ఆమోదించాలి. హౌరా రైళ్లను విజయవాడ నార్త్ సెక్షన్‌లో నుంచి ఆపరేట్ చేయాలి. 2023 మార్చి 2 రైల్వే జాయింట్ సర్వే ఆధారంగా ఆర్ఓబీల నిర్మాణం 100 శాతం రైల్వే ఖర్చుతో జరగాలి. మైలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో ఇబ్రహీంపట్నం మండలంలో ఎల్‌సీ నెంబరు 140 కొండపల్లి వద్ద, ఎల్‌సీ నెంబరు 147 ఎలాప్రోలు వద్ద ఆర్‌వోబీకి ఆమోదించాలి. అలాగే విజయవాడ రూరల్ మండలం ఎల్‌సీ నెంబరు 148 రాయనపాడు వద్ద ఆర్‌వోబీతో పాటు ఆర్‌యూబీ ఆమోదించాలి. ఎల్‌సీ నెంబరు 150 గొల్లపూడి వద్ద ఆర్‌వోబీకి ఆమోదం తెలపాలి.

చైతన్యరథం

# అట్టహాసంగా రవినాయుడు బాధ్యతల స్వీకరణ

- శాప్ చైర్మన్‌గా పలు ఫైళ్లపై సంతకాలు
- ఘనస్వాగతం పలికిన యువగళం మిత్ర బృందం
- తరలివచ్చిన ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు
- పెద్దఎత్తున అభినందనల వెల్లువ, గజమాలలతో సత్కారాలు
- నిబద్ధత గల కార్యకర్తకు గౌరవమన్న కొల్లు రవీంద్ర, మండిపల్లి
- వెన్నంటి ఉన్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన రవినాయుడు



విజయవాడ(చైతన్యరథం): ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) చైర్మన్‌గా నియమితులైన అనిమిని రవినాయుడు విజయవాడ శాప్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 11:30 గంటలకు అట్టహాసంగా బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు గుంటూరు జిల్లా మం గళగిరి నియోజకవర్గం తాడేపల్లి మండలం కొలనుకొండలోని క్యాంపు కార్యాలయం నుంచి భారీ ర్యాలీతో బయలుదేరిన రవినాయుడు విజయవాడ బెంజి సర్కిల్‌కు చేరుకున్నారు. అక్కడ యువగళం టీమ్ సభ్యులు, టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత విభాగాల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికి భారీ గజమాలతో సత్కరిం చారు. అక్కడి నుంచి డీజేలు, తీన్మార్ నడుమ భారీ బైక్ ర్యాలీతో పండుగ వాతావరణంలో శాప్ కార్యాలయానికి చేరుకోగా శాప్ అధికార బృందం ఘన స్వాగతం పలికింది. వేద మంత్రోచ్ఛారణల మధ్య వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా కార్యాలయంలో కుటుంబసభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం శాప్ చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతల స్వీకర ణ సమయంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, శాప్ ఎండీ గిరీషా, ఇతర అధికారులు ఉన్నారు. అనంతరం పలు ఫైళ్లపై రవినాయుడు చైర్మన్ హోదాలో సంతకాలు చేశారు. తర్వాత ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియం ప్రాంగణంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం చౌదరి అధ్యక్షతన అభినందన సభలో రవినాయుడుతో పాటు ముఖ్యఅతిథులు పాల్గొని ప్రసంగించారు.

## క్రీడలకు పూర్వవైభవం తీసుకురావాలి

**- మంత్రి కొల్లు రవీంద్ర**

కష్టపడే వారికి పార్టీలో మంచి పదవులు వస్తాయనడానికి రవినాయుడు ఒక నిదర్శనం. రవి కష్టాన్ని రాష్ట్రమంతా కళ్లారా చూసింది. తెలుగుయువతలో పనిచేసిన రవికి శాప్ చైర్మన్ పదవి రావడం అభినందనీయం. యువనేతపై ఈగ వాలకుండా పాదయాత్ర పూర్తయ్యే వరకు అనేక ఇబ్బందులు ఎదురైనా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వర్తించాడు. అం దుకే మంచి గుర్తింపు వచ్చింది. గతంతో పోలిస్తే టీడీపీ ప్రభుత్వం వచ్చాక కష్టపడిన వారికి సముచితమైన విధానంలో పదవులు వస్తున్న విషయాన్ని రాష్ట్రమంతా గమనిస్తోంది. క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శాప్ చైర్మన్‌ను సమన్వయం చేస్తూ ముందుకు నడిపించాలని కోరుతున్నా. ముఖ్యమంత్రి చంద్రబాబుకు క్రీడలంటే చాలా మక్కువ. రాను న్న ఐదేళ్లలో రాష్ట్రాన్ని క్రీడలకు హబ్‌గా చేయాలని భావిస్తున్నారు. ఈ ఆశయాన్ని క్రీడా శాఖ మంత్రి, శాప్ చైర్మన్ ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. గత పాలనలో చంద్రబా బు సారథ్యంలో ఏషియన్ గేమ్స్‌కు ఏపీ వేదికైంది. రానున్న కాలంలో ఈ వైభవాన్ని రాష్ట్రాని కి తీసుకురావాలి. పుల్లెల గోపీచంద్‌ను చంద్రబాబు గుర్తించి ప్రోత్సహించి ఉండకపోతే నేడు ఒలింపిక్స్‌లో సింధు అనే క్రీడాకారిణి మెడల్ సాధించేది కాదు. రానున్న ఐదేళ్లలో క్రీడాకారులను, కోచ్‌లను ప్రోత్సహించి ఏపీని క్రీడల్లో అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరారు.

## రవినాయుడు కష్టానికి దక్కిన గౌరవం

**- మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

గత ఐదేళ్లలో కష్టపడిన వారిని పార్టీ నాయకత్వం పెద్దఎత్తున ప్రోత్సహిస్తూ మంచి అవకాశాలు కల్పిస్తోంది. రవినాయుడు కష్టానికి దక్కిన గౌరవం ఈ పదవి. మందు వేసవిని లెక్క చేయకుండా పాదయాత్రలో కీలకపాత్ర పోషించినరవి, యువగళం టీమ్ సభ్యులకు నా అభినందనలు. సీఎం చంద్రబాబు, యువ నాయకులు మంత్రి లోకేష్ నాయకత్వంలో ఈ ఐదేళ్ల మంచి పేరు తెచ్చేలా పార్టీని, ప్రభుత్వాన్ని కూడా ముందుకు తీసుకునిపోయే విధం గా అందరం కలిసికట్టుగా పనిచేద్దాం. జగన్‌రెడ్డికి నేను 17ఏళ్లు సేవలందించాను. కనీసం సర్పంచ్ స్థాయిలో కూడా నన్ను ప్రోత్సహించలేదు. కేవలం మూడేళ్లలోనే టీడీపీ నాకు ఎమ్మెల్యే అవకాశాన్ని ఇచ్చి ప్రోత్సహించింది. మొదటి దశలోనే నన్ను మంత్రిని చేసినా వెన్నుతట్టి నిలిచింది. నాకు కీలకమైన శాఖలు ఇచ్చింది. కష్టపడే ప్రతిఒక్కరికీ పార్టీలో మంచి అవకా శాలు వస్తాయి. చంద్రబాబు, ఆ తర్వాత యువనేత నారా లోకేష్‌ను ముఖ్యమంత్రిని చేసే వరకు మనమంతా కష్టపడి పనిచేయాలి. జగన్ జమానా పని అయిపోయింది. ఆయన ఓ చెల్లని రూపాయి అయిపోయాడు. ఆయనను ఈ రాష్ట్రం త్వరలోనే మరచి పోబోతుంది. రవినాయుడికి భవిష్యత్తులో మరిన్ని మంచి అవకాశాలు రావాలని ఆశిస్తున్నాను.

## యువతకు రవి ఆదర్శం

**- ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు**

గత ఐదేళ్లలో రవిపడిన కష్టానికి ప్రతిఫలమే శాప్ చైర్మన్ పదవి. రాష్ట్రంలోని ఎంతోమంది యువతకు రవి ఆదర్శంగా నిలుస్తాడు. గత ఐదేళ్లలో జరిగిన అరాచక పాలనకు వ్యతి రేకంగా ఎన్నో పోరాటాలు చేశాడు. అక్రమ కేసులను ఎదుర్కొన్నాడు. జగన్ దుర్మార్గపు పాలనలో యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేయడంలో రవినాయుడు పాత్ర ప్రశంసనీయం. గత పాలకులు ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర భవిష్యత్తుతో ఆడుకున్నారు. రవినాయుడు రానున్న కాలంలో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని కోరుతున్నాను.

## క్రీడలను కెరీర్‌గా మలచాలి

**- ఎమ్మెల్సీ అశోక్‌బాబు**

రవినాయుడు పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి. ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు ఎంత అవసరమో, ఆరోగ్యం కూడా అంతే అవసరం. క్రీడలు, వ్యాయామం ద్వారా ఎవరి ఆరోగ్యాన్ని వారే కాపాడుకోవాలి. కాలేజీలు, పాఠశాలల్లో గత ఐదేళ్లలో క్రీడలు నిర్వీర్యమయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు, యువత, క్రీడాకారులు క్రీడలను కెరీర్‌గా మలుచుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని శాప్ చైర్మన్ రవినాయుడును కోరుతున్నా. రాష్ట్రం లోని 26 జిల్లాల్లో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించి నిద్రావస్థలో ఉన్న క్రీడలను తిరిగి వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నాను. రవినాయుడు కష్టాన్ని గత ఐదేళ్లలో రాష్ట్రమం తా చూసింది. శాప్ చైర్మన్‌గా క్రీడారంగాన్ని ముందుకు నడిపించాలి.

## క్రీడలను ముందుకు తీసుకెళ్లాలి

**- ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్**

రవికి శాప్ చైర్మన్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు. రాష్ట్రంలో పెద్దఎత్తున క్రీడలు నిర్వహించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. రాష్ట్రంలో ఒలింపిక్స్ నిర్వ హించేలా అవసరమైన స్టేడియాన్ని కూడా నిర్మించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నారు. శాప్ చైర్మన్, క్రీడా శాఖ మంత్రి ఇద్దరూ ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా ముందు కెళ్లాలి. వైసీపీ పాలనలో విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాన్ని పేకాట క్లబ్‌గా మార్చారు. వైసీపీ నేతలకు స్టేడియాన్ని కట్టబెట్టి క్రీడలను అవహేళన చేశారు. క్రీడారం గానికి గత వైభవాన్ని తీసుకురావాలని, క్రీడాకారులను ప్రోత్సహించాలని రవినాయుడిని కోరుతున్నాను.

## రవినాయుడు కృషి గర్వించదగినది

**- ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్**

యువగళం పాదయాత్ర రాష్ట్రవ్యాప్తంగా ఓ ప్రభంజనం సృష్టించింది. లోకేష్ పాదయాత్ర లో రవినాయుడు చేసిన కృషి గర్వించదగినది. మేం రెండురోజులు పాదయాత్రలో పాల్గొని వారంరోజులు లేవలేని పరిస్థితి ఏర్పడింది. 200 రోజుల పైనే పాదయాత్రలో యువనేత నారా లోకేష్‌కు చేదోడు వాదోడుగా ఉన్న రవినాయుడికి పార్టీ అధిష్టానం శాప్ చైర్మన్ పద విని ఇవ్వడం అభినందనీయం. కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీలో భవిష్యత్తు ఉంటుందని రవినాయుడిని చూస్తే అర్థమవుతుంది. యువగళం, నిజం గెలవాలి, శంఖారా వం కార్యక్రమాల్లో రవినాయుడు, వాలంటీర్లు విశేష సేవలందించారు.

## గురుతర బాధ్యత

**- ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు**

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో అనిమిని రవినాయుడు శాప్ చైర్మన్ అయ్యారు. యువగళం పాదయాత్రను అన్నీ తానై రవి ముందుకు నడిపారు. భవిష్య త్తులో మరిన్ని ఉన్నత స్థానాలకు రవినాయుడు చేరుకోవాలని కాంక్షిస్తున్నాను. శాప్‌ను మరింత ఉత్సాహంతో రవి ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నాను. ఆయన భుజాలపై రాష్ట్ర ప్రభుత్వం గురుతరమైన బాధ్యతను పెట్టింది. రవినాయుడికి క్రీడా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అవసరమైన సహాయ, సహకారాలు, తోడ్పాటు, ప్రోత్సాహం అందిం చాలని మనవి చేస్తున్నాను.

- (మిగతా వివరాలు 12లో)

## కష్టాలను అధిగమించి నిలిచిన లీడర్ రవినాయుడు

**- టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి గురజాల మాల్యాద్రి**

ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌కు ఎంతో నమ్మకస్తుడు, పార్టీ పట్ల నిబద్ధత కలిగిన వ్యక్తి రవినాయుడు. చిత్తూరు జిల్లాలో టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత విభాగాలను అనేక కష్టాలు, నిర్బంధాలను అధిగమించి నిలబెట్టిన సమర్థవంతమైన లీడర్. దుర్మార్గపు పాలనపై చేసిన న్యాయబద్ధమైన పోరాటాల్లో 57 అక్రమ కేసులను ఎదుర్కొన్నారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, శాప్ చైర్మన్ రవినాయుడు చాలా టాలెంట్ ఉన్న వ్యక్తులు. శాప్ కు పూర్వవైభవాన్ని తీసుకొచ్చేందుకు రవినాయుడు కృషి చేయాలని కోరుతున్నాను. చిత్తూ రు జిల్లాలో ఓ మాజీ మంత్రి ఆడుదాం ఆంధ్ర పేరుతో రాష్ట్ర ఖజానాను దోచుకుంది. రాష్ట్ర భవిష్యత్తుతో ఆడుకుంది. క్రీడారంగానికి అవసరమైన ఫండ్స్ తీసుకొచ్చి క్రీడలకు ఊతమివ్వాలని శాప్ చైర్మన్‌ను కోరుతున్నాను.



# అవినీతిపై ఉక్కుపాదం..
# శాప్‌ను ప్రక్షాళన చేస్తా

- త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తా
- క్రీడలకు పూర్వవైభవం తీసుకువస్తా
- యువగళం సభ్యులు ప్రాణంతో సమానం
- వెన్నంటి ఉన్న ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు
- శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు



విజయవాడ(చైతన్యరథం): రాష్ట్రంలో క్రీడలకు పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు తెలిపారు. శుక్రవారం విజయవాడలోని శాప్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన అనంతరం జరిగిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. శాప్‌లో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా ప్రక్షాళన చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, యువనేత, మంత్రి నారా లోకేష్, తల్లి సమానురా లు భువనమ్మకు పాదాభివందనం. వెన్నుతట్టి ప్రోత్సహించిన పార్టీ నాయకులు, కార్యకర్త లకు ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. యువగళం టీమ్ సభ్యులు తన ప్రాణంతో సమానం...వాళ్లు లేనిదే నేను లేనన్నారు. ఊహ తెలిసినప్పటి నుంచి టీడీపీలో ఉన్నాను. చిన్నప్పటి నుంచి చంద్రబాబు నాయకత్వ లక్షణాల గురించి వింటూ పెరిగానని తెలిపారు. తాత, తండ్రి, నేను టీడీపీలోనే ఉన్నాం. తిరుపతి ఎస్వీ యూనివర్శిటీలో విద్యార్థి నాయకు డిగా పార్టీలో మొదలైన నా ప్రస్థానం అంచలంచలుగా ఎదుగుతూ పార్టీ అధినాయకుల ప్రోత్సాహంతో ఈ స్థాయికి చేరుకోగలిగినట్లు వివరించారు. నాకు శాప్ చైర్మన్ పదవి వచ్చి న తర్వాత మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని కలిస్తే సొంత తమ్ముడిలా అక్కున చేర్చుకుని వెనకుండి అన్నివిధాలా ప్రోత్సహిస్తానని హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో దీపక్‌రెడ్డి అనేక రకాలుగా యువగళం టీమ్‌కు పలు సూచనలు, సలహాలు ఇచ్చి ప్రోత్సహించారు. నాదెండ్ల బ్రహ్మం, మల్లిబాబు, దామచర్ల జనార్ధన్, సత్య, శ్రీరామ్ చినబాబు ఇలా నా వెనకుండి ముందుకు నడిపించిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత జిల్లా, రాష్ట్ర విభాగాలకు ధన్యవాదాలు తెలిపారు. రెండేళ్ల పాటు నా భార్య నా వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. నన్ను ఇబ్బందిపెట్టేందుకు పోలీసులు అనేకసార్లు నా ఇంటికి వచ్చినప్పుడు నా భార్య ధైర్యంతో ఎదుర్కొని నిలబడింది. నేను ఈరోజు ఈ స్థాయికి రావడా నికి నా భార్య ప్రోత్సాహం, సహకారం మరువలేనిదన్నారు. శాప్ చైర్మన్‌గా రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే పర్యటించి శాప్ ఆధ్వర్యంలో ఉన్న ఆటస్థలాలు, ఇతర స్థలాలను పరిశీలించను న్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహిం చేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. గత ఐదేళ్ల పాలనలో క్రీడారంగంలో అనేక అక్రమాలు జరిగాయి. అన్నింటినీ వెలికితీసి ప్రజల ముందు నిలబెడతాను. టెక్నాలజీతో క్రీడలను యువతకు దగ్గర చేసేందుకు శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన ఉత్తమమైన కోచ్‌లను అందించేందుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. శాప్ చైర్మన్ పదవి నాకు ఒక్కడికే గౌరవం కాదని, టీఎన్ఎస్ఎఫ్, తెలుగుయువత విభాగాలకు దక్కిన గౌరవంగా భావిస్తానని తెలిపారు. రవినాయుడును అభినందించిన వారిలో ఎమ్మెల్యేలు చిం తమనేని ప్రభాకర్, అయితాబత్తుల ఆనందరావు, ఏలూరు ఎంపీ సునీల్‌కుమార్ యాదవ్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, టీడీపీ జాతీయ కార్యాలయం మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, తెలుగుయువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ చినబాబు, మాజీ మంత్రి పీతల సుజాత, తెలుగు అంగన్‌వాడీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మూల్పూరి కళ్యాణి, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్, టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డూండి రాకేష్ తదితరులు ఉన్నారు. కార్యక్రమం అనంతరం శాప్ చైర్మన్‌ను కుటుంబసభ్యులు, శాప్ అధికారులు, పార్టీ నాయకులు, కార్యక ర్తలు, యువగళం టీమ్ సభ్యులు, అభిమానులు, వివిధ క్రీడా సంఘాల సభ్యులు, యూనియన్ నాయకులు కలిసి శాలువాలు కప్పి పూల బొకేలు, జ్ఞాపికలు అందించి అభినందించారు.

# అట్టహాసంగా రవినాయుడు బాధ్యతల స్వీకరణ

(11వ పేజీ తరువాయి)



## క్రీడల్లో మహిళలను ప్రోత్సహించాలి

**- గద్దె అనురాధ**

మాజీ కృష్ణా జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ క్రీడల్లో అత్యధిక పతకాలు సాధించేది మహిళలే. వారిని మరింత ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు. గత పాలకులు యువతకు, విద్యార్థులకు క్రీడలను దూరం చేశారు. ముఖ్యంగా మహిళలకు దూరం చేశా రు. క్రీడల్లో మహిళల ప్రాధాన్యం తగ్గిపోతోంది. దీన్ని సవరించాల్సిన బాధ్యతను శాప్ చైర్మ న్ తీసుకోవాలి. చంద్రబాబు ఆశయాలకు అనుగుణంగా క్రీడారంగానికి పూర్వవైభవాన్ని తెచ్చేందుకు శాప్ చైర్మన్ పనిచేయాలని కోరుతున్నాను. మహిళలకు క్రీడారంగంలో ప్రోత్సా హం, రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా.

## దివ్యాంగ క్రీడలను ప్రోత్సహించాలి

**- గోనుగుంట్ల కోటేశ్వరరావు**

యువగళం పాదయాత్రను అడుగడుగునా అడ్డుకునేందుకు వైసీపీ మూకలు చేయని ప్రయ త్నం లేదు. వైసీపీ దుర్మార్గపు ప్రయత్నాలను యువగళం టీమ్, రవినాయుడు ఎప్పటి కప్పు డు తిప్పికొడుతూ పాదయాత్రను ముందుకు నడిపించారు. దివ్యాంగులు ఆడుకునేందుకు ఓ మంచి స్టేడియంను నిర్మించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే 30 ఎకరాలు కేటాయించారు. రూ.200 కోట్లతో రాష్ట్రంలోని దివ్యాంగ క్రీడాకారులను ప్రోత్సహించేం దుకు ముఖ్యమంత్రి పనిచేస్తున్నారు. క్రీడాకారులతో పాటు, దివ్యాంగుల క్రీడలను కూడా శాప్ చైర్మన్ ప్రోత్సహిందాలని కోరుతున్నాను.

## రాష్ట్రానికి క్రీడల్లో పేరు ప్రతిష్టలు తేవాలి: మర్రెడ్డి

టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ శాప్ చైర్మన్ పదవి పదునైన కత్తి మొనమీద నిలబడటం వంటిది. కొన్నిసార్లు శాప్ తీసుకునే నిర్ణయాలు, చిన్నచిన్న తప్పులతో క్రీడాకారుల భవిష్యత్తు తిరగబడిపోయే ప్రమాదముంది. అందుకే రవి నాయుడు చాలా అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయక త్వంలో శాప్ నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు ఏపీ నుంచి వెళ్లేందుకు శాప్ చైర్మన్ కృషి చేయాలని కోరుతున్నాను. రాష్ట్ర నలుమూలల నుంచి ఉత్తమ క్రీడాకారులను వెలికి తీసి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి చాటి చెప్పే గురుతర బాధ్యత శాప్ చైర్మన్ భుజాలపై ముఖ్యమంత్రి పెట్టారు.

## యువతకు గౌరవం: ఆలపాటి రాజేంద్రప్రసాద్

రవినాయుడు కష్టానికి ఫలితం దక్కింది. పార్టీలోని యువతకు గౌరవం పెరిగింది. టీడీపీలో ఉన్న నాయకులంతా కార్యకర్తల స్థాయి నుండి ఎదిగిన వారే. శాప్ చాలా ప్రాధా న్యత కలిగిన సంస్థ. క్రీడారంగాన్ని ప్రోత్సహించి క్రీడాకారులను ముందుకు నడిపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామీణ ప్రాంతాల్లోని ఉత్తమ క్రీడా కా రులను వెలికి తీసి, ఈ దేశానికి అందించే బాధ్యతను శాప్ తీసుకోవాలని కోరుతున్నాను.

## చరిత్రలో నిలిచిపోయేలా శాప్ కార్యక్రమాలు ఉండేలా చూడాలి

**క్రమశిక్షణ కలిగిన నాయకుడు: ఎమ్మెల్సీ భూమిరెడ్డి**

ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రవినాయుడి భుజా లపై గురుతర బాధ్యతను పెట్టింది. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పు డు హైదరాబాద్‌లో జాతీయ, అంతర్జాతీయ క్రీడలు నిర్వహించారు. 2019-24 మధ్య క్రీడలు మసకబారిపోయాయి. వైసీపీ పాలకులు క్రీడా రంగాన్ని సర్వనాశనం చేశారు. క్రీడా రంగంలో గత పాలకుల దోపిడీ, దుర్మార్గాలపై సమగ్ర విచారణ జరిపించి నిజాలు నిగ్గు తేల్చాలి. రవితో 20 ఏళ్లుగా నా ప్రస్థానం కొనసాగుతోంది..చాలా క్రమశిక్షణ కలిగిన నాయకుడు. గత ఐదేళ్లలో రవినాయుడు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ సముచిత గౌరవం, స్థానం దక్కాలని కోరుతున్నాను.

## క్రీడలకు మహర్దశ: సీడాప్ చైర్మన్ జి.దీపక్‌రెడ్డి

యువగళం పాదయాత్రలో రవినాయుడు చాలా గొప్పగా పనిచేశారు. క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు. శాప్ చైర్మన్ రవి, మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సమన్వయంతో ముందుకెళ్లాలి. క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలబెట్టాలని కోరుతు న్నాను. రవి సారథ్యంలో క్రీడలకు మహర్దశ వస్తుందని ఆశిస్తున్నాను.

## కష్టానికి తగిన గౌరవం: దామచర్ల సత్య

ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ యువగళంలో రవినాయుడు కీలకపాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ రవి కష్టానికి తగిన గౌరవం ఇచ్చింది. గ్రామీణ క్రీడలను కూడా శాప్ ప్రోత్సహించాలని కోరారు.

## శాప్ పదవి సమంజసం: మల్లిబాబు

యువగళం పాదయాత్రలో లోకేష్ రోజుకు 20 కిలోమీటర్లు నడిస్తే రవినాయుడు 40 కిలోమీటర్లు నడవాల్సిన పరిస్థితి ఉండేది. పాదయాత్రను సమర్థవంతంగా ముందుకు నడిపేందుకు ముందుకు, వెనక్కి అనేకసార్లు నడుస్తూ రవి పడిన కష్టాన్ని మేం చూశాం. నామినేటెడ్ పోస్టుల్లో ఆయన పేరును చూసి రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగింది. శాప్ పదవి ఇవ్వడం సమంజసమేనని అభిప్రాయం పెద్దఎత్తున వ్యక్తమైంది. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ మంచి పదవులు, గౌరవం దక్కాలని కోరుతున్నాను.





# స్వర్ణాంధ్ర సాధనకు సూచనలివ్వండి




- అభివృద్ధిలో దేశంలోనే ముందంజలో నిలపాలి
- ఐపీఆర్, గృహనిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి
- విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై అధికారులతో సమీక్ష

ఏలూరు(చైతన్యరథం): రాష్ట్రాన్ని పేద రిక రహిత స్వర్ణాంధ్రప్రదేశ్‌గా అభివృద్ధి చేసేం దుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రూపొందిస్తున్న స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్‌కు ప్రతిఒక్కరూ మంచి సూచనలు అందించాలని గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ డాక్యుమెంట్ రూపకల్పనపై గురువారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశపు హాలులో శుక్ర వారం అధికారులతో ఆయన సమీక్షించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబు విజన్‌తో హైదరాబాద్ నగరానికి ప్రపంచపటంలో గుర్తింపు వచ్చింది. అదేవిధంగానే ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి పథంలో దేశంలోనే ముందంజలో నిలిపేందుకు స్వర్ణాంధ్ర-2047 ప్రణాళికతో ముందుకు వెళుతున్నారని పేర్కొన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా రాష్ట్రాన్ని కూడా అన్ని రంగాలలో దేశంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు అవసరమైన విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు సమాజంలోని అన్ని వర్గాల ప్రజల ఆలోచనలను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 క్యూ ఆర్ కోడ్‌ను స్కాన్ చేసి అందులో సూచించిన అభివృద్ధి సూచిక అంశాలలో ప్రజలు తమ అభిప్రాయాలను తెలియజేయాలని సూచించారు. అధికారులు, ప్రజల ఆలోచనలతో స్వర్ణాంధ్ర డాక్యుమెంట్ రూపుదిద్దుకుంటుందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నిలిపి రాష్ట్ర వృద్ధిరేటును పెంచడమే ముఖ్య మంత్రి లక్ష్యమన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులను చంద్రబాబు 72 శాతం పూర్తి చేస్తే గత ప్రభుత్వం అసలు పట్టించుకోలేదన్నారు. అదేవిధంగా అమరావతి ప్రపంచస్థాయి రాజధాని రూపకల్పన చేస్తే దానిని కూడా ముందుకు తీసుకువెళ్లకుండా నిర్లక్ష్యం చేశారని, పరిశ్రమ లు స్థాపించేందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు నమ్మకం కలిగించలేకపోయారని ధ్వజమెత్తా రు. గత ప్రభుత్వ రాజకీయ దురుద్దేశాల కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి లేకుండా పోయిం దన్నారు. అందుకే ప్రజలు విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబు ఒక్కరే అని నమ్మి ఘన విజయం అందించారన్నారు. గత ఐదేళ్ల కాలంలో ఆర్థిక అవకతవకలు తప్ప అభివృద్ధిపై ఎటువంటి విజన్ లేని నాయకత్వం కారణంగా ప్రజలు ఎంతో నష్టపోయారని మండిపడ్డా రు. 10.5 లక్షల కోట్ల అప్పులు, వాటిపై వడ్డీలు గత ప్రభుత్వం సాధించిన ఘనతలన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల అభివృద్ధికి ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్ వంటి ఎన్నో పథకాలు అమలు చేస్తున్నదని, వాటికి రాష్ట్ర ప్రభుత్వం కొంతమేర అం దించవలసిన మ్యాచింగ్ గ్రాంట్లను గత ప్రభుత్వం విస్మరించడంతో కేంద్ర నిధులను సక్రమంగా వినియోగించుకోలేని పరిస్థితికి తెచ్చారన్నారు. ఏలూరు జిల్లా విజన్ డాక్యు మెంట్ చక్కగా రూపొందించారని, అదేస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, ఎమ్మెల్యేలు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, జిల్లా అటవీశాఖాధికారి రవీంద్ర దామా, జిల్లా పరిషత్ సీఈవో కె.సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

- మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర





అమరావతి(చైతన్యరథం): తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం విషయంలో దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర చెప్పారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు లడ్డూ కల్తీపై స్వతంత్ర సిట్ ఏర్పాటు చేసి నిజానిజాలు నిగ్గు తేల్చనున్నట్లు మంత్రులు తెలిపారు. తిరుమల లడ్డూ వివాదంపై ఐదుగురు సభ్యులతో కూడిన స్వతంత్ర సిట్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. సిట్‌లో సీబీఐ నుంచి ఇద్దరు, ఏపీ ప్రభుత్వం తరఫున ఇద్దరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉండాలని సూచించడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. శ్రీవారి లడ్డూ అనేది భక్తుల మనోభావాలకు సంబంధించిన ముఖ్యమైన అంశమని అనిత అన్నారు. స్వతంత్ర దర్యాప్తు సంస్థతో సిట్ ఏర్పాటు చేయడం శుభ పరిణామం అన్నారు. సిట్ ఏర్పాటుతో స్వామివారి భక్తులు, ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయన్నారు. తప్పు చేయనివారు భయపడరని, విజిలెన్స్ ఎంక్వైరీ అంటే వైసీపీ నేత వైవీ సుబ్బారెడ్డి ఎందుకు భయపడుతున్నారో చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. సిట్ ద్వారా త్వరలో నిజానిజాలు బయటపడతాయని, స్వామివారికి అపచారం చేసిన వారు ఎవరైనా సరే జైలుకు వెళ్లడం ఖాయమని హోంమంత్రి అనిత అన్నారు.

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. లడ్డూ కల్తీ వెనుక ఉన్న దోషులెవరనేది సిట్ దర్యాప్తులో బయటపడుతుందన్నారు. తప్పు చేశారు కాబట్టే వైసీపీ నేతలు అబద్ధాలతో జనాన్ని నమ్మించేందుకు హైరానా పడుతున్నారన్నారు. అంతకు ముందు విజయవాడ కనకదుర్గమ్మను మంత్రి దర్శించుకున్నారు. ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. గత ఐదేళ్లపాటు మహోత్సవాలను వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని రవీంద్ర మండిపడ్డారు. ఎన్డీయే ప్రభుత్వం దేవాలయాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, అందుకే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. లక్షల మంది భక్తులు వస్తున్నా ఎలాంటి ఆటంకం లేకుండా అమ్మవారి దర్శనం జరుగుతోందని మంత్రి చెప్పారు.

# వైఎస్సార్ కడప జిల్లాగా పేరు మార్చాలి

- సీఎం చంద్రబాబుకు మంత్రి సత్యకుమార్ లేఖ



అమరావతి(చైతన్యరథం): వైఎస్సార్ జిల్లా పేరును 'వైఎస్సాఆర్ కడప జిల్లా'గా మార్చాలని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం సీఎం చంద్రబాబు కు మంత్రి సత్యకుమార్ లేఖ రాశారు. రాయలసీమలోని కడప జిల్లాకు గొప్ప ఆధ్యాత్మిక ప్రాశస్త్యం ఉంది. కడప జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం 'దేవుని కడప'. ఇక్కడ పర్యటించిన కృపాచార్యులు తిరుమల శ్రీవారి కరుణను పొందారు. అనంతరం కృపాచార్యులు ఈ ప్రాంతానికి కృపావతిగా నామకరణం చేశారు. కృపావతి కురుపగా, కుడపగా తదనంతరం కడపగా ప్రసిద్ధి గాంచింది. అవగాహనా రాహిత్యంతో గత ప్రభుత్వం వైఎస్సాఆర్ జిల్లాగా పేరు మార్చింది. శ్రీవారి భక్తుల మనస్సులు నొచ్చుకున్నా భయంతో తమ అభిప్రాయా ల్ని ఎవరూ వ్యక్తపరచలేదు. ఈ అంశంపై గతంలో నేను శాసనసభలోనూ ప్రస్తావిం చాను. వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న ప్పుడు కడప జిల్లా అభివృద్ధికి కృషి చేశారు. ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక నేపథ్యమున్న దీన్ని 'వైఎస్సార్ కడప జిల్లా'గా గెజిట్లో మార్పు చేయాలని సీఎం చంద్రబాబుకు రాసిన లేఖలో మంత్రి సత్యకుమార్ యాదవ్ కోరారు.

# రోడ్ల నిర్మాణంలో అత్యాధునిక విధానాలు

- రాష్ట్రంలో అమలుకు కార్యాచారణ ప్రణాళిక
- రోడ్లు భవనాల శాఖ మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి
- అస్సాంలో ముగిసిన రెండురోజుల పర్యటన



అమరావతి(చైతన్యరథం): అస్సాం రాష్ట్రంలో రహదారుల ఆస్తుల నిర్వహణ విధానం (రోడ్ అసెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) విజయవంతంగా అమలవుతోందని, అత్యాధునికమైన పరికరాలతో రోడ్ల వివరాలను సేకరిస్తున్న తీరు ఆదర్శవంతంగా ఉందని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల మంత్రి బి.సి.జనార్దన్‌రెడ్డి అన్నారు. ఇటువంటి అత్యాధునిక విధానాలను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయాల్సిన ఆవశ్యకత ఉందని అధికారు లకు సూచించారు. రాష్ట్రంలో రహదారుల ఆస్తుల నిర్వహణ విధానంపై సమగ్ర అధ్యయ నం కోసం మంత్రి ఆధ్వర్యంలో ఉన్నత స్థాయి ప్రతినిధుల బృందం అస్సాంలో రెండురోజుల పర్యటన శుక్రవారం ముగిసింది. గత ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా అధ్వానమైన రోడ్లతో ప్రజలు అవస్థలను దృష్టిలో ఉంచుకుని నేడు మెరుగైన రోడ్ల ఏర్పాటు దిశగా అడుగులు వేస్తుందన్నారు. రాష్ట్రంలో రోడ్ల నిర్మాణం నిర్వహణ, మౌలిక సదుపాయాల కల్పనలో అధు నాతనమైన విధానాలను అవలంభించాలనే ఆలోచనతో ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా రోడ్ల నిర్మాణం, అభివృద్ధిలో అమలవుతున్న సరికొత్త విధానాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించడంతో పాటు సమగ్ర అధ్యయనం చేస్తోందన్నారు. తొలిరోజు మంత్రి నేతృత్వంలోని ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందానికి అస్సాం పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ రహదారుల ఆస్తుల నిర్వహణ విధానం అమలు తీరుతెన్నులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రెండోరోజు పర్యటనలో రోడ్ అసెట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను విజయవంతంగా అమలుచేస్తున్న తీరు తెన్నులను ఈ బృందం క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించింది. నెట్‌వర్క్ సర్వే వెహికల్‌ను సందర్శించడానికి అస్సాంలోని మీర్జాకు వెళ్లారు. ప్రత్యక్ష డేటా సేకరణపై ప్రదర్శన కోసం అసోమ్ మాల కారిడార్‌లోని "పలాస్ బారి- మిర్జా-చాందుబీ రోడ్డును" సందర్శించారు. అస్సాం మాల పథకం కింద అస్సాం ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక రోడ్డును కూడా పరి శీలించారు. ఈ సందర్భంగా ఆస్ట్రేలియాలో తయారైనా హాక్ ఐ వెహికల్, అత్యాధునికమైన అమెరికాలో తయారైన పాత్ రన్నర్ వెహికల్ రెండింటినీ పరిశీలించారు. ఈ వాహనంలో ప్రయాణించిన మంత్రి రోడ్ వివరాల సేకరణ ఎలా జరుగుతుందో ప్రత్యక్షంగా పరిశీలిం చారు. అలాగే రోడ్డు రెసిడ్యువల్ స్ట్రెంగ్త్ కనుక్కునే పాలింగ్ వైట్ డిఫ్లెక్టో మీటర్ పనితీరును క్షేత్రస్థాయిలో మంత్రి స్వయంగా పరిశీలించారు. దీంతోపాటు గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ వ్యవస్థ పనితీరును కూడా పరిశీలించారు. ఇటువంటి అత్యాధునికమైన పరికరాలతో రోడ్డు వివరాలను సేకరించాల్సిన ఆవశ్యకతను గుర్తించిన మంత్రి రాష్ట్రంలో అమలుకు ప్రతిపా దనలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో మంత్రితో పాటు ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, రిటైర్డ్ స్పెషల్ సీఎస్ శ్యామ్‌బాబు, ఆర్‌అండ్‌బీ ఈఎన్‌సీ నయిముల్లా, ఆర్టీసీ చీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# దుర్గమ్మను దర్శించుకున్న మంత్రి భరత్



విజయవాడ (చైతన్యరథం): దుర్గమ్మ ఆశీర్వాదాలు రాష్ట్ర ప్రజలపై ఉండాలని మొక్కుకున్నట్లు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖల మంత్రి టి.జి భరత్ అన్నారు. కనకదుర్గమ్మను శు క్రవారం మంత్రి టీజి భరత్ దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారని చెప్పారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజల కష్టాలు తొలగిపోయి సంతోషంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించానన్నారు.

# అప్పులాంధ్రప్రదేశ్

# జగన్‌రెడ్డి పుణ్యమే!



ఒక్క ఛాన్స్ అంటూ ఓటేసి గెలిపించిన పాపానికి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్‌గా మార్చి పోతూపోతూ అప్పుల కుప్పని బహుమతిగా ఇచ్చి వెళ్లాదు జగన్‌రెడ్డి. ఆయన అధికారం నుంచి దిగిపోయే నాటికి రూ.13.50 లక్షల కోట్ల అప్పు ఉంది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై రూ.2లక్షల భారం పడనుంది. పుట్టిన పసి బిడ్డపై కూడా రూ.2లక్షల భారం మోపాడంటే రాష్ట్రాన్ని ఎంత అధ్వానస్థితికి చేర్చాదో అర్థం చేసుకోవచ్చు. కార్పొరేషన్ల ద్వారా కుప్పలుతెప్పలుగా జగన్ ప్రభుత్వం అప్పులు చేసింది. సంపద సృష్టించడంపై దృష్టిసారిం చని జగన్ మరో పదేళ్లు పోయినా గుర్తు చేసుకుంటేనే అమ్మో జగన్ అని.. భయపడేలా ఎడాపెడా అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై భారీగా ఆర్థికభారం మోపాడు. అన్నపూర్ణ లాంటి రాష్ట్రాన్ని కాస్త అథఃపాతాళానికి పడేసి రాష్ట్రాన్ని విచ్ఛిన్నంచేసిన జగన్ ఎన్నికల ముందు కూడా అప్పులు చేసి కూటమి ప్రభుత్వంపై మరింత భారం మోపి వెళ్లాడు. ఎన్నికల కోడ్ ఉండగా హడావు డిగా కేంద్రం నుంచి అప్పుల సమీకరణకు అనుమతు లు తీసుకుంది. ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత ఏ ప్రభుత్వమూ కీలక నిర్ణయాలు తీసుకోకూడదు. అలాం టిది ఏప్రిల్, మే నెలలతో పాటు జూన్ 4 వరకు ఏకంగా రూ.20,000 కోట్ల రుణం తీసుకుంది. ఆర్థిక సంవత్సరం మొత్తానికి తీసుకోవాల్సిన అప్పుల్లో మూడో వంతు అప్పు మొదటి రెండు నెలల్లోనే తీసుకుని కూటమి ప్రభుత్వం నెత్తిన భారం మోపాడు.

తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అథః పాతాళానికి తీసుకెళ్లిన జగన్ అప్పుల వేటలో మాత్రం కొత్త రికార్డులనే సృష్టించాడు. బాండ్లు, పూచీకత్తులు, ఆస్తుల తాకట్టు కూడా దాటేసి.. మద్యం ఆదా యాన్ని కుదవ పెట్టేసి అంద రినీ ముక్కున వేలేసుకునేలా చేశా డు. కేంద్రం వారించినా, ఆర్బీఐ ఆందోళన వ్యక్తం చేసి నా, ఆర్థిక వేత్తలు నెత్తీనోరు కొట్టుకున్నా డోంట్ కేర్ అంటూ చివరగా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా చేసి వెళ్లా డు. గత ఐదేళ్లుగా జగన్ సాగించిన అరాచకం పాల కుల ఎంపిక విషయంలో ప్రజలకు మేలుకొలుపు అను కోవచ్చు. అప్పులు చేయడమే కాకుండా ప్రజలపై రక రకాల పన్ను లు వేసి ఆ మొత్తాన్ని జేబులో వేసు కుని ఆర్థిక విధ్వంసం సృష్టించాడు. ఐదేళ్లలో విపత్తు నిధులు, పోల వరం, గ్రామ పంచాయతీలు సహా కేంద్రం ఇచ్చిన నిధులన్నీ దారి మళ్లిం చాడు. ప్రజాధనాన్ని కొల్ల గొట్టి తాడేపల్లి ఖజానా నింపు కున్నాడు. పేపర్లపై ఉన్న సొమ్ములు ఖాతాల్లో లేవు. దేనికి ఖర్చుచేశారో తెలియ దు. జగన్ తెచ్చిన అప్పునంతా ఎవరికి ధారపోశాడో, ఏం చేశాడో తెలియదు కానీ అందరికీ బకాయిలు మాత్రం పెట్టేశాడు.

### ఆదాయానికి గండి..ఒపడిపోయిన వృద్ధి రేటు

అభివృద్ధి లేక ప్రజల జీవన ప్రమాణాలు దారుణం గా పడిపోయాయి. విభజనానం తరం తెలుగుదేశం ప్రభుత్వ హయంలో చంద్రబాబు అనేక అడ్డంకులు, సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు. 2014-2019 మధ్య కాలంలో టీడీపీ హయాంలో 14శాతం వృద్ధి రేటుతో దేశంలోనే నెంబర్ 1గా అభివృద్ధిలో ముందుంది.వైసీపీ ప్రభుత్వ హయాంలో వృద్ధి రేటు 10.93 శాతానికి పడిపోయింది. వృద్ధి రేటు 4.06శాతం తగ్గింది, ట్యాక్స్ రూపంలో ప్రభుత్వా నికి ఏదాదికి రూ.30 వేల కోట్లు ఆదాయానికి గండి పడింది. విభజన జరిగినప్పుడు తలసరి ఆదాయం ఏపీ, తెలంగాణ మధ్య 35శాతం తేడా ఉండేది. మన కంటే తెలంగాణ 35శాతం అధికంగా తలసరి ఆదా యం ఉంటే, 2014 - 2019 మధ్య కాలంలో ఏపీలో చంద్రబాబు సుపరిపాలన ద్వారా వ్యత్యాసాన్ని 27.5 శాతానికి తగ్గించారు. జగన్ నిర్వాకం వల్ల 2024కి ఏపీ తలసరి ఆదాయం తెలంగాణతో పోల్చితే 44 శాతం తక్కువగా ఉంది.

### ఆర్థికలోటులో దేశంలోనే నెంబర్ 1

అప్పులతో పాటు ఆర్థికలోటులో రాష్ట్రాన్ని దేశం లోనే నంబర్ 1గా నిలిపిన చరిత్ర జగన్ రెడ్డిదే. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అని ఉత్త కబుర్లతో ఐదేళ్ల పాటు కాలక్షేపం చేసిన జగన్‌రెడ్డి రాష్ట్రం నుంచి రూ.10 లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు పక్క రాష్ట్రా లకు తరలిపోయేలా చేశాడు. రూ.75 వేల కోట్ల పెట్టు బడులు, లక్ష ఉద్యోగాలు కల్పించే ఫాక్స్ కాన్, రూ.9,500 కోట్ల పెట్టుబడులు, 10 వేల ఉద్యోగాలు కల్పించే అమర్ రాజా, రూ.2,200 కోట్ల పెట్టుబడులు, 7 వేల ఉద్యోగాలు కల్పించే లులూ, రూ.10 వేల కోట్లు, 9 వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ (EMS), రూ.22 వేల కోట్ల పెట్టు బడులు,30వేల మందికి ఉద్యోగాలు కల్పించే ఏసియన్ పేపర్ మిల్స్ లాంటి రాష్ట్రం నుంచి తరలిపోయేలా చేసి రాష్ట్ర ఆదాయానికి గండి కొట్టాడు. జగన్మోహన్ రెడ్డి ఆయన అనుచరుల లూటీ,దుబారా కారణంగానే రాష్ట్ర ఆదాయాలు అడుగంటాయి, ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్త మైంది. జీఎస్‌డీపీ (స్థిరధరల ప్రకారం) 2014-2019 మధ్య టీడీపీ హయాంలో రెండంకెల వృద్ధి ఉంటే,వైసీపీ పాలనలో నెగెటివ్ గ్రోత్(-2.58)కు దిగజార్చారు. తల సరి ఆదాయం (స్థిరధరల ప్రకారం) టీడీపీ హయాంలో రెండంకెల్లో ఉంటే, వైసీపీ ఐదేళ్లలో సింగిల్ డిజిట్ (1.03శాతం)కు పడిపోయింది. అంతేకాకుండా తన ధన దాహంతో రాష్ట్రంలోని 33 సంస్థల నుంచి, వాళ్ల దాచుకున్న డబ్బులు రూపాయి లేకుండా మొత్తం లాగేశారు.

### జగన్ ధనవంతుడయ్యాడు... ప్రజలు పేదలయ్యారు

గడిచిన ఐదేళ్ల పాటు జగన్ ప్రభుత్వం అప్పులు, ఆర్థిక విధ్వంసమే కాకుండా ప్రజల నుంచి అనేక రూపాల్లో ముక్కు పిండి పన్నులు వసూలు చేసింది. చెత్త పన్ను, ఆస్తి పన్ను వసూలుకు వైసీపీ ప్రభుత్వం దా'రుణ' పద్ధతులను అవలంభించింది. చెత్త పన్ను కట్టని షాపుల ముందు చెత్తపోయడం, ఆస్తి పన్ను కట్టని ఇళ్లలోకి అధికారులు, సిబ్బంది జొరబడి సామాన్లు బయటపడేయడం, జప్తు చేయడం వంటి చర్యలకు పాల్పడ్డారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా పన్ను కట్ట లేదని ఇళ్లకు తాళాలు వేయడం, సీజ్ చేయడం, నీటి కొళాయి కనెక్షన్లు తొలగించడం వంటి దుశ్చర్యలకు పాల్పడ్డారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ అనాగరిక పన్ను వసూలు పద్ధతులు ప్రజలను తీవ్ర ఆగ్రహావేశాలకు గురిచేసింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వివిధ పన్నులను తగ్గించడమే కాకుండా చెత్త మీద పన్నును పూర్తిగా ఎత్తివేసింది. మిన్ను మన్నుని వదలక లూటీ చేసిన జగన్‌రెడ్డికి అధికారం కోల్పో యాక కూడా కనువిప్పు కలగలేదు. తన హయాంలో రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం సృష్టిం చింది చాలక ఆ పాపాన్ని కూటమి ప్రభుత్వానికి అంటగడుతూ తన విష పత్రిక లో కూటమి ప్రభుత్వం అప్పులు చేస్తుందంటూ ప్రతి రోజూ విషం చిమ్ముతున్నాడు.

**గత ప్రభుత్వం ఏపీ స్టేట్ ఫైనాన్స్ లిమిటెడ్**
**33 సంస్థల నుంచి తీసుకున్న నిధులు**

| క్రసం | సంస్థ | తీసుకున్నది (కోట్లలో) |
|---|---|---|
| 1. | స్త్రీనిధి క్రెడిట్ కోపరేటివ్ ఫెడరేషన్ | రూ.750 కోట్లు |
| 2. | ఏపీ మారిటైమ్ బోర్డు | రూ.1200 కోట్లు |
| 3. | ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ | రూ.555 కోట్లు |
| 4. | ఎన్టీఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ | రూ.400 కోట్లు |
| 5. | కృష్ణపట్నం ఇండస్ట్రియల్ సిటీ డెవలప్‌మెంట్ | రూ.300 కోట్లు |
| 6. | ఏపీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు | రూ.240 కోట్లు |
| 7. | ఏపీ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కార్పొరేషన్ | రూ.200 కోట్లు |
| 8. | బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ | రూ.190 కోట్లు |
| 9. | ఏపీ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ | రూ.145 కోట్లు |
| 10. | ఏపీ జనరల్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ | రూ.105 కోట్లు |
| 11 | ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ | రూ.100 కోట్లు |
| 12 | ఇతర సంస్థలు(22) | రూ.553 కోట్లు |
| మొత్తం | | రూ.4,738 కోట్లు |

### కూటమి వచ్చాక వివిధ రంగాలకు చేసిన ఖర్చులు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గరి నుంచి చేసిన అప్పు రూ.24,000 కోట్లు. ఇందులో సింహ భాగం రూ.12,508 కోట్లు సామాజిక పెన్షన్ల కోసం ఖర్చు చేసింది. ఉద్యోగుల జీతాలు, పెన్షన్లకు కలిపి సుమారు రూ.20,000 కోట్లు ఖర్చు చేసింది. జగన్ రెడ్డి హయాంలో చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులకు 60,000 కోట్లు వడ్డీగా చెల్లించాలి. జగన్ హయాంలో ప్రభుత్వంలోని వివిధ రంగాలకు కేటాయించిన బడ్జెట్ నిధులు బొక్కేసి లక్ష కోట్ల రూపాయల మేర బకాయిలు పెట్టింది.

### కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక విడుదల చేసిన బకాయిలు

84,724 మంది రైతులకు రూ.1674 కోట్ల ధాన్యం బకాయిలు విడుదల చేసింది. ఎన్టీఆర్ వైద్య సేవ (ఆరోగ్యశ్రీ)కి జగన్‌రెడ్డి పెట్టిన పాత బకాయిలు రూ.700 కోట్లు చెల్లించింది. నీరు-చెట్టు బిల్లులకు సంబంధించి రూ.256 కోట్లు విడుదల చేసింది. రాజ ధాని రైతులకు పెండింగ్‌లో పెట్టిన వార్షిక కౌలు రూ.400 కోట్లు, గత ప్రభుత్వం గుడ్లు, చిక్కీ కాంట్రాక్టర్లకు బకాయి పెట్టిన రూ.178 కోట్లు చెల్లించింది. 640 మంది విద్యార్థులకు ఎన్టీఆర్ విదేశీ విద్య బకాయిలు రూ.33 కోట్లు విడుదల చేసింది. ప్రభుత్వ బడుల్లో పని చేసే ఆయాలు, వాచ్‌మెన్ల గౌరవ వేతన బకాయిలు రూ.87.90 కోట్లు మంజూరు చేసింది. ఎప్పటినుంచో పెండింగ్‌లో ఉన్న రూ.42 కోట్ల ఉపాధి హామీ బిల్లులు, రూ.33 కోట్ల రవాణా, గోతాముల బకాయిలు ఇచ్చారు. పేదల గృహ నిర్మాణ బకాయిలు రూ.50 కోట్లు చెల్లించారు. మదనపల్లె డిగ్రీ కాలేజీ సిబ్బందికి 23 నెలలుగా బకాయిపడ్డ జీతాలను విడుదల చేసింది. ఏడు నెలల తర్వాత సత్యసాయి తాగునీటి సరఫరా పథకం కార్మికులకు 536 మందికి రూ.30 కోట్ల వేతన బకాయిలు చెల్లించింది. జూలైలో భారీ వర్షాలకు దెబ్బ తిన్న పంటలకు రూ.36 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ, సెప్టెంబరులో సంభవించిన వరదలకు సం బంధించి నష్టపరిహారం రూ.782 కోట్లు విడుదల చేసింది.

- సౌజన్య బొర్రా,
అనలిస్ట్

# నిడదవోలు అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

- ఎర్రకాలువ ముంపు నివారణకు ఆధునీకరణ పనులు
- చినకాశిరేపు దగ్గర నూతన బ్రిడ్జి నిర్మాణానికి కృషి
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్




నిడదవోలు(చైతన్యరథం): అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమం అందించాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. శుక్రవారం సమిశ్రగూడెంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన మండల స్థాయి సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరుపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ క్షేత్రస్థాయిలో అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన పనులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకుని అవి ఎంతమేరకు అమలు చేస్తున్నామో అధికారులు పరిశీలించు కోవాలన్నారు. నిడదవోలు నియోజవర్గ అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. అవసరమైతే జిల్లా పరిషత్ నిధులను నియోజకవర్గ అభివృద్ధి కోసం ఖర్చు చేసేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. నిడదవోలు రూరల్ మండలంలో జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో సంభవించిన అధిక వర్షాలు, ఎర్రకాలువ వరదల వల్ల పలు గ్రామాల్లో తలెత్తిన ఇబ్బందులు, సంబంధిత ఘటనపై సమాయత్తం అయిన విధానాన్ని మంత్రి వివరించారు. పంట నష్టపోయిన రైతులందరికీ త్వరితగతిన ఇన్‌పుట్ సబ్సిడీ అందజేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఎర్రకాలువ ముంపు నివారణకు శాశ్వత పరిష్కారం చేసే దిశగా ఆధునికీకరణ పనులను త్వరలోనే చేపడతామని వివరించారు. నిడదవోలు నియోజకవర్గంలో ఎస్ఆర్ఈజీఎస్ నిధుల కింద ఇప్పటికే రోడ్లు, సీసీ రోడ్లు మంజూరయ్యాయని, నాణ్యత లోపించకుండా వేగవంతంగా పనులు చేపట్టాలన్నారు. సీసీరోడ్లకు సమాంతరంగా డ్రైన్లు చేపట్టాల్సిన ఆవశ్యకతను మంత్రి తెలిపారు.

రహదారులు, డ్రైన్ల అభివృద్ధి కోసం పెద్దఎత్తున ప్రతిపా దనలు రూపొందించామని, ఎక్కడెక్కడ ఎంతమేర డ్రైన్లు అవసరమో పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ ఆఫీసర్ కృష్ణతేజకు వివరించామన్నారు. త్వరలోనే వాటిని ప్రారంభించే కార్యక్ర మాలు చేపడతామన్నారు. పర్యాటక శాఖకు కేంద్ర ప్రభుత్వ సహకారం అందిస్తుందని ఈ నేపథ్యంలో నిడదవోలును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతీ గ్రామానికి, నిడదవోలు పట్టణానికి మంచినీరు అందిం చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్‌వోబీల నిర్మాణం, నాణ్యత విషయాన్ని స్వయంగా పరిశీలిస్తానని మంత్రి తెలిపారు. నిడదవోలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో సరైన వైద్య సదుపాయాలు అందించాలని మంత్రి సూచించారు. మార్కొండపాడు పీహెచ్ సీలో సౌకర్యాలు పెంచాల్సిన అంశంపై దృష్టిసారిస్తామన్నారు. అనంతరం మంత్రి నిడదవోలులోని చిన కాశిరేపు వద్ద శిథిలావస్థకు గురైన బ్రిడ్జిని పరిశీలించారు. నూతన బ్రిడ్జి ఆవశ్యతను అధికారులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.శామ్యూల్, తహసీల్దార్ బి.నాగరాజు నాయక్, ఎంపీపీలు తిరుమల్ల భాగ్యలక్ష్మి, కానుబోయిన ప్రభావతి, జెడ్పీటీసీ కొయ్య సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

---

# జగన్ ఇంట్లో ఒక మతం, రోడ్డుపై మరోమతం



- ఇవేం తమాషాలని మండిపడ్డ కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు
- దొంగలు నీతులు బోధిస్తూ మమ్మల్ని వినమంటే కష్టంగా ఉంది!
- తిరుమల కల్తీ నెయ్యి విషయంలో దోషులు ఎంతటివారైనా చర్యలు తీసుకోవాల్సిందే
- హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో కఠిన నిర్ణయాలు తీసుకోవాలి
- గతంలో ఇష్టారాజ్యంగా నిబంధనలు మార్చేయడంవల్లే ప్రసాదాల్లో నాణ్యతాలోపం

విశాఖపట్నం(చైతన్యరథం): దొంగలు నీతులు బోధిస్తూ వినమంటే తమలాంటి వారికి కష్టంగా ఉందని కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు చురకలు వేశారు. విశాఖపట్నంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేక రులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు చేశారు. జగన్ ఇంట్లో ఒకమతం, బయట మరోమతం, ఈ తమాషాలు ఏమిటో అర్థం కావడం లేదు. ఆయన హిందూ మత ఆచారాలు, ధర్మాన్ని పాటించరు. ధర్మంతో ఆడుకోవడం మంచిది కాదు. హిందూధర్మాన్ని కాపాడేందుకు ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నా. తిరుమల కల్తీ నెయ్యి విషయంలో తప్పు చేసిన వాడు మాజీ ముఖ్యమంత్రి అయినా, మాజీ ఎమ్మెల్యే అయినా వారికి శిక్ష పడాల్సిందే. గత ప్రభుత్వం నిబంధనలు ఇష్టారాజ్యంగా మార్చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రసాదా ల్లో నాణ్యత లోపించింది. దీంతో తిరుమ లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా భక్తుల్లో ఆందో ళన నెలకొంది. తిరుమల లడ్డూ వ్యవ హారంలో సుప్రీంకోర్టు సిట్ విచారణ ఆప మని చెప్పలేదు. పారదర్శకమైన దర్యాప్తు జరగాలి, దోషులకు శిక్షపడాలన్నదే ప్రభు త్వ అభిమతం. సీఎం చంద్రబాబు నాయుడు హిందూ మతవిశ్వాసాలను కాపాడతారన్న నమ్మకం మాకు ఉంది.

**కమిటీల నియామకంలో సాంప్రదాయాలు పాటించని జగన్**

ప్రతి దేవాలయానికి కొన్ని సాంప్రదా యాలు ఉంటాయి, వాటిని తప్పనిసరిగా పాటించాలి. దేవుడిపై నమ్మకం లేనివాళ్లను ఆలయాల్లో ఉద్యోగులుగా నియమించడం సరికాదు. మతాన్ని నమ్మినవాళ్లనే ఆలయా ల్లో నియమించాలి. ఆలయాలకు కమిటీల నియామకం, ఇతర సాంప్రదాయాల విష యంలో జగన్ గతంలో ఆధ్యాత్మికవేత్తల సలహాలు తీసుకుని ఉంటే సమస్యలు వచ్చేవి కావు.రాష్ట్రంలో 27వేల ఆలయాలు ఉండగా, అందులో 230 ప్రాచీన ఆలయా లు ఉన్నాయి. వాటి ట్రస్టీల ఏర్పాటు విష యంలో అనాదిగా కొన్ని ఆచార, సాంప్రదాయాలు ఉన్నాయి. దేవాదాయ శాఖ అధీనంలోని మిగిలిన ఆలయాలకు కమిటీలు వేసేటప్పుడు గతంలో కొన్ని నిబంధనలు అమలుచేసేవారు. కమిటీలు వేసేటప్పుడు గతంలో పాస్‌పోర్టు తరహా విచారణ చేసేవారు. జగన్ వచ్చాక ఆ సాంప్రదాయాన్ని తీసేశారు. విచారణ చేస్తే ఇంటిలో ఎవరు ఏ దేవుడ్ని కొలుస్తారో తెలుసుకోవడం కష్టం కాదు. సాధారణంగా ఎవరూ వారి మతాన్ని రహస్యంగా ఉంచ లేరు. ఇంట్లో ఏదో ఒక ఆధారం కనిపిస్తుం ది. గత పాలకులు ఆధ్యాత్మిక వ్యవహారాల్లో రాజకీయాలను తెచ్చి భ్రష్టుపట్టించారు. మత వ్యవహారాల్లో రాజకీయాన్ని ఎప్పుడూ తీసుకురాకూడదు. మేము దశాబ్దాలుగా రాజకీయాల్లో ఉన్నా ఎప్పుడూ ఆధ్యాత్మిక విషయాల్లో రాజకీయాలను తీసుకురాలే దని అశోక్ గజపతిరాజు స్పష్టం చేశారు.

**ప్రసాదాల టెస్టింగ్‌కు ప్రతిజిల్లాలో ల్యాబ్‌లు ఏర్పాటుచేయాలి**

రాష్ట్రంలో తిరుమల సహా 9 ప్రధాన దేవాలయాలు ఉన్నాయి. ఆ ఆలయాల్లో సుమారు రూ.కోటి చొప్పున వెచ్చించి అధునాతన పరికరాలతో ప్రసాదాల నాణ్య తపై పరీక్షలు నిర్వహించడం కష్టం కాదు. 25 జిల్లా కేంద్రాల్లో కామన్ గుడ్‌ఫండ్ నుంచి ప్రసాదాల నాణ్యతను పరిశీలించడ తానికి అధునాతన లేబరేటరీలు ఏర్పాటు చేయాలి. దీనివల్ల ప్రతి ఆలయంలో ప్రసా దాలను క్రమం తప్పకుండా పరీక్షించడా నికి అవకాశం ఉంటుంది. ఏ భక్తుడికైనా అనుమానం వచ్చినపుడు పరీక్షలు నిర్వ హించవచ్చు.అయితే జగన్ లాంటి జోకర్లు తయారై అలజడి సృష్టిస్తారు. దీనివల్ల పనిభారం పెరిగే అవకాశం ఉంది. అయి నప్పటికీ పారదర్శకతతో పరీక్షలు నిర్వహి స్తే భక్తుల్లో విశ్వాసం పెరుగుతుంది. గతం లో రాముడు తలనరికి, మాపై విషప్రచా రం చేశారు. ఆ పని ఎవరు చేశారో ఈ రోజు వరకు గుర్తించలేదు. గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రవ్యాప్తంగా 200 పైగా ఆలయాలపై దాడులు జరిగాయి, వారిపై అప్పటి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. భారతదేశం సెక్యులర్ దేశం, ప్రభుత్వం ఏ మతం నిధులను వాడకూడదు. ఈ విష యాన్ని ప్రశ్నించినందుకు గతంలో తనను సింహాచలం ఆలయ ట్రస్ట్ బోర్డు పదవి నుంచి పలుమార్లు డిస్మిస్ చేసి ఇబ్బంది పెట్టారని అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు.

---

# పెద్ద శేషవాహనంపై విహరించిన మలయప్పస్వామి



తిరుమల (చైతన్య రథం): శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వైభవంగా అంకురార్పణ జరిగింది. ఉత్సవాల్లో మొదటిరోజు రాత్రి శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఏడుతలల స్వర్ణ శేషవాహనంపై తిరుమాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. రాత్రి 9 గంటలకు ప్రారంభమైన వాహన సేవ 11 గంటల వరకు కొనసాగనుంది. వాహన సేవలో సీఎం చంద్రబాబు దంపతులు, ఈవో శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

**వాహన సేవ వైశిష్ట్యం..**

ఆదిశేషుడు శ్రీహరికి మిక్కిలి సన్నిహితుడు. రామావతారంలో లక్ష్మణుడుగా, ద్వాపరయుగంలో బలరాముడిగా శ్రీమన్నారాయణుడికి మిక్కిలి సన్నిహితంగా ఉన్నవాడు శేషుడు. శ్రీవైకుంఠంలోని నిత్యసూరులలో ఇతడు ఆద్యుడు. భూభారాన్ని వహించేది శేషుడే. శేషవాహనం ముఖ్యంగా దాస్యభక్తికి నిదర్శనం. ఆ భక్తితో పశుత్వం తొలగి మానవత్వం, దాని నుంచి దైవత్వం, ఆపై పరమపదం సిద్ధిస్తాయి. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆలయ నాలుగు మాడ వీధులలో భక్తులను ఆకట్టుకునేలా రంగవల్లులు తీర్చిదిద్దారు. గ్యాలరీలలో వేచివుండే భక్తుల సౌకర్యార్థం తాగునీరు, మరుగుదొడ్లు అందుబాటులో ఉంచారు. భక్తులు మాడ వీధుల్లోని గ్యాలరీల్లోకి ప్రవేశించేందుకు, తిరిగి వెళ్లేందుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా బారికేడ్లు, క్యూలైన్ల గేట్లు ఏర్పాటు చేశారు.

# జగన్‌రెడ్డి అండ్ కో కబ్జా కోరల్లో అసైన్డ్ భూములు

ఎన్నికలకు ముందు తన పాదయాత్రలో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనారిటీలు అంటూ ఊదరగొట్టిన జగన్‌రెడ్డి.. పేదలు అనుభవిస్తున్న అసైన్డ్ భూములకు హక్కులు కల్పిస్తానంటూ రైతులకు మాయమాటలు చెప్పాడు. అధికారంలోకి వచ్చిన తరువాత కోట్ల విలు వైన అసైన్డ్ భూములపై వైకాపా నేతలు గద్దల్లా వాలిపోయి నిలువునా మోసం చేశారు. ఇచ్చిన హామీలను అమలుచేయకు పేదలను ఇబ్బందులకు గురి చేసిన వైసీపీ ప్రభుత్వం అంతటితో ఆగకుండా అనుచరులతో భయపెట్టి చిత్రహింసలు పెట్టి భయభ్రాంతులకు గురి చేసి వారి భూములనే కారు చౌకగా లాక్కుని రాబందుల్లా పీక్కుతిన్నారు.



## 1.13 లక్షల ఎకరాలు హాంఫట్

జగన్‌రెడ్డి హయాంలో జీవో 506లో పేర్కొన్న మార్గదర్శకాలను తప్పుదోవ పట్టించి తన సొంత జిల్లా కడపలో 1,007 ఎకరాల అసైన్డ్ భూములను అడ్డగోలుగా దోచిన విష యం అందరికి తెలిసిందే. అలా రాష్ట్రం మొత్తం మీద ఎన్నికలకు ముందు కేవలం కొన్ని నెలల వ్యవధిలోనే 1.13 లక్షల ఎకరాల భూములను వైసీపీ నేతలు చెరబట్టారు. అయితే కీలకమైన చట్టసవరణ ద్వారా 1.12 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను దోచేసుకున్నారని కూటమి సర్కార్ గుర్తించింది. జగన్‌రెడ్డి హయాంలో రెవెన్యూ శాఖలో చేసిన దారుణాలను వెలుగులోకి తెచ్చింది. జీవో 596కి పూర్తి విరుద్ధంగా ఉన్నట్లు, అడ్డగోలుగా నిషేధ జాబితా నుంచి బయటకు తీశారని స్పష్టమైంది.

## వైకాపా పెత్తందారుల కబ్జాలు

పేదలకు ఇచ్చిన అసైన్డ్ భూములను వైకాపా పెత్తందారులు దర్జాగా దోచేశారు. యాజమాన్య హక్కులు కల్పనపై నాటి వైకాపా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడానికి ముం దుగానే అమాయక పేదల నుంచి చౌకగా కొనేసి తమ ఆధీనంలోకి తెచ్చేసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 వేల ఎకరాల అసైన్డ్ భూములు వైకాపా నేతల కబంధహస్తాల చేతుల్లోకి వెళ్లాయి. మోసానికి గురై తక్కువ ధరలకు భూములు అమ్ముకున్న రైతులే ఎక్కువ మంది ఉన్నారు. 2003కు ముందు నగర, పట్టణ శివార్లలో ప్రభుత్వం ఇచ్చిన సాగు భూములలో ఆయా ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో ఇప్పుడు భారీగా ధరపలుకుతున్నా యి. ఉమ్మడి విజయనగరం, విశాఖ, కడప ఇలా చాలా జిల్లాల్లో అసైన్డ్ భూములకు ధరలు పెరిగాయి. వీటిని అమ్ముకునేందుకు వీలుగా గత ఏడాది అక్టోబర్ 27న జగన్ ప్రభుత్వం గెజిట్ జారీ చేసింది. ఈ నిర్ణయాన్ని ముందుగానే పసిగట్టిన వైకాపా పెద్దలు, ఉన్నతాధి కారులు పథకం ప్రకారంగానే అసైన్డ్ భూములను లాగేసుకున్నారు. అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో అసైన్డ్ భూముల రైతులను ముందే సంప్రదించి స్వల్ప మొత్తాన్ని అడ్వాన్సుగా ఇచ్చి ఒప్పందాలు చేసుకున్నారు. వైకాపా ప్రభుత్వం అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కుల కల్పనపై నిర్ణయం తీసుకున్నాక రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 9 లక్షల ఎకరాలను నిషిద్ధ జాబితా నుంచి తొలగించారు. ముందే భూములు చేజిక్కించుకున్న వైకాపా నేతలు, అధికారులు వెంటనే తమ పేరిట, బినామీల పేరిట రిజిస్ట్రేషన్లు చేయించేసుకున్నారు. ఇలా 20 వేల అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఈ రిజిస్ట్రేషన్లు గత ఏడాది డిసెంబరు 19న జారీ చేసిన జీవో 596 ప్రకారం చకచక జరిగిపోయాయి.

## దౌర్జన్యంతో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు

విశాఖ, అనకాపల్లి, విజయనగరం జిల్లాల్లో కలిపి సుమారు 500 ఎకరాల వరకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. ఇందులో విజయనగరం జిల్లాల్లో జరిగిన రిజిస్ట్రేషన్లు 180 ఉన్నా యి. విశాఖనగరంలోని ఆనందపురం, భీమునిపట్నం, పద్మనాభం, అనకాపల్లి జిల్లా చోడవ రం, మాడుగుల, అచ్యుతాపురం ఇతర చోట్ల రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరిగాయి. సత్యసాయి జిల్లాలో 4127 ఎకరాలు, అన్నమయ్య జిల్లాల్లో 3330 ఎకరాలు, ప్రకాశంలో 2392, వైఎస్సార్ జిల్లాల్లో 2027, తిరుపతి జిల్లాల్లో 1814, నంద్యాల జల్లాలో 1494, చిత్తూరు జిల్లా 1269 ఎకరాల అసైన్డ్ భూములకు రిజిస్ట్రేషన్లు జరిగాయి. వాస్తవానికి భూములు కొనుగోలు చేయాలంటే క్రయ విక్రయదారుల మధ్య ఒప్పందాలు అడ్వాన్సుల చెల్లింపుల తర్వాత రెండు, మూడు నెలలకు రిజిస్ట్రేషన్లు జరుగుతాయి. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం నిర్ణయం వెలువడడానికి ముందే ఒప్పందాలు జరిగినట్లు రిజిస్ట్రేషన్లను పరిశీలిస్తే స్పష్టమవుతుంది. 20 ఏళ్లకు ముందే అసైన్డ్ చేసిన వ్యవసాయ భూములను అమ్ముకునే వెసులుబాటును 2023 జూలై 31 నుంచి అమలులోకి తెస్తూ గత వైకాపా ప్రభుత్వం అక్టోబరు 27న గెజిట్ జారీ చేసింది. ఆ వెంటనే వేల ఎకరాల రిజిస్ట్రేషన్లు వేగంగా జరిగిపోయాయి. అప్పటి వైకాపా ప్రభుత్వంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న జవహర్ రెడ్డి ప్రభుత్వ పెద్దలను మెప్పించడానికి పేద ప్రజల భూములను దోచుకునే ఈ ప్రక్రియకు రిజిస్ట్రేషన్ల శాఖ నుంచి సులభతరం చేస్తూ స్వామి భక్తి ప్రదర్శించారు. అసైన్డ్ భూమిపై యాజమాన్య కల్పనకు సంబంధించిన చర్యలు ఆయన హయాంలోనే తీసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ప్రక్రియను హడావుడిగా పూర్తిచేశారు. తక్కువ ధరకు పేదల నుంచి కొట్టేసిన అసైన్డ్ భూములను రిజిస్ట్రేషన్‌లో వైకాపా నేతలకు, ఉన్నతాధికారులకు త్వరగా రిజిస్ట్రేషన్లు పూర్తిచేసేందుకు రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ కుట్రపూరితంగా వ్యవహరించిందన్న ఆరోపణలు న్నాయి. వెబ్ ల్యాండ్ ఆధారంగానే వ్యవసాయ భూములకు క్రయ విక్రయాలు జరుగుతు న్నాయి. ప్రాధాన్యం కలిగిన వెబ్‌ల్యాండ్ వివరాలు పరిశీలించకుండానే కలెక్టర్ల నుంచి అందే జాబితా ఆధారంగా రిజిస్ట్రేషన్లు చేయాలని భూముల సర్వే నెంబర్లు, విస్తీర్ణాల జోలికి వెళ్లవ ద్దని ఐజీ రామకృష్ణ ఉత్తర్వులు జారీ చేయడం వెనుక ఉన్న ఉద్దేశం అనుమానాలు కలిగిస్తోంది.

## అసైన్డ్ భూములు భారీగా చేతులు మారిన జిల్లాలు

| జిల్లా | ఎకరాలు |
|---|---|
| అన్నమయ్య | 63,218 |
| నంద్యాల | 16,447 |
| శ్రీ సత్యసాయి | 12,245 |
| తిరుపతి | 4,698 |
| చిత్తూరు | 4,585 |
| ప్రకాశం | 3,643 |
| కడప | 1,007 |

## అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ ఆపవద్దన్న గత ప్రభుత్వ అధికారి

నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధ్యక్షతన 2024 జనవరి 13న జరిగిన సమీక్ష సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు రిజిస్ట్రేషన్ స్టాంపుల శాఖ ఐజీ రామకృష్ణ అదే నెల 13,17, 25 తేదీల్లో మొత్తం మూడు మెమోలు జారీ చేశారు. కొర్రీలు వేసి అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్లు ఆపవద్దని దీని సారాంశం.. జిల్లా కలెక్టర్ల నుంచి రిజిస్ట్రార్లకు అందిన అసైన్డ్ భూముల కాలమ్ వద్ద ఫ్రీ హోల్డ్ పట్టా భూమి అని పేర్కొన్నారు. దీని ప్రకారం రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఆటంకాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. వెబ్ ల్యాండ్‌లో ఉన్న వివరాలను కూడా పరిశీలించకుండా కలెక్టర్ల జాబితాకు అనుగుణంగా రిజిస్ట్రేషన్ చేయాలని పేర్కొన్నారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్ లెక్క చెప్పాలని...వాటిని నిశితంగా పరిశీలించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నాడు వైసీపీ ప్రభుత్వంలోని పెద్దలు అధికారాన్ని అడ్డం పెట్టుకుని పేదల భూములను జలగల్లాగా పట్టి పీడించి దోచుకు న్న స్కామ్‌ను బయటకు తీసి కూటమి ప్రభుత్వం వేగవంతంగా విచారణ చేపట్టి పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటోంది.

- టి.నిర్మలాజ్యోతి,
అనలిస్ట్

# అమ్మ అనుగ్రహంతో రాష్ట్రాభివృద్ధి: మంత్రి కందుల



రాజమహేంద్రవరం (చైతన్యరథం): దసరా దేవీ నవ రాత్రుల సందర్భంగా రాజమహేంద్రవరంలోని దేవిచౌక్‌లో కొలువైవున్న శ్రీశ్రీశ్రీ బాల త్రిపురసుందరి దేవి అమ్మవారి గాయత్రి అవతారాన్ని పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ శు క్రవారం దర్శించుకున్నారు. రాష్ట్ర ప్రజలకు ఆరోగ్యం, సుఖ సంతోషాలు, భోగభాగ్యాలను ప్రసాదించాలని ఈ సంద ర్భంగా అమ్మవారిని మంత్రి కందుల వేడుకున్నారు. దేవీ నవరాత్రుల సందర్భంగా రెండో రోజు శుక్రవారం గాయత్రీ దేవి అవతారంలోకొలువైవున్న అమ్మవారికి మంత్రి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రాల తో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆశీర్వ చనం అందజేశారు. కమిటీసభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని మంత్రికి బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి కందు ల దుర్గేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే దేవీ నవరాత్రులు అద్భుతంగా నిర్వహించే ఉత్సవ కార్యక్రమాల్లో రాజమహేం ద్రవరం దేవిచౌక్ ప్రధానమైందని, ప్రత్యేకత కలిగి ఉంద న్నారు. రాజమండ్రి దేవిచౌక్ వద్ద 90యేళ్ల పైబడి అమ్మ వారి నవరాత్రి ఉత్సవాలను నిరంతరాయంగా, నిర్వి ఘ్నంగా నిర్వహిస్తున్నారన్నారు. జగన్మాత కృపా కటాక్షాలు, అనుగ్రహం వల్ల మాత్రమే ఇది జరుగుతుందని అన్నారు. రాజమహేంద్రవరం నేడు ఎంతో అభివృద్ధి చెందడానికి అమ్మవారు ఆశీస్సులే కారణమన్నారు.

గత ఎన్నికలలో అమ్మవారి ఆశీస్సులు తీసుకొనే తాను విజయం సాధించడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తూ, పర్యాటకపరంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతా మన్నారు. ప్రతి ఏడాది జానపద కళలు, పౌరాణిక నాట కాలు, సాంస్కృతిక కార్యక్రమాలకు అత్యంత ప్రాధాన్యతని స్తూ కార్యక్రమాలను తెల్లవార్లు నిర్వహించడం ద్వారా మన సంస్కృతిని భావితరాలకు అందించడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ అంగరంగ వైభవంగా జరుగుతున్న ఉత్స వాలు ఈప్రాంత ప్రజలకు మాత్రమే కాకుండా.. రాష్ట్రవ్యా ప్తంగా అన్ని ప్రాంతాలను విశేషంగా ఆకర్షిస్తున్నాయని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా దేవీ నవరాత్రులు నిర్వహిస్తున్న కమిటీ నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ ఉత్సవాలు శత వసంతాలు మాత్రమే కాకుండా శత సహస్ర వసంతాలు ముందుకు కొనసాగాలని, మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. అమ్మవారి దయ కరుణ కటాక్ష వీక్షణాలు రాష్ట్ర ప్రజలందరిపై ప్రసరించి అందరి జీవితాలు బాగుపడాలని మంత్రి కందుల మనస్ఫూర్తిగా కాంక్షించారు.

### సీఎం చంద్రబాబు నేటి ఎన్టీఆర్ భవన్
## పర్యటన రద్దు
### - అర్జీలు స్వీకరించనున్న టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా

అమరావతి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం జరిగే ప్రజావేదిక కార్యక్రమానికి హాజరు కావటం లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటన కారణంగా ఎన్టీఆర్ భవన్ పర్యటన రద్దయింది. ముఖ్యమంత్రి స్థానంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రజా వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరిస్తారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు, ప్రజలు ఈ విషయం గమనించాలని ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు ఒక ప్రకటనలో తెలియజేశారు.

# సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

◆ అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



విజయవాడ (చైతన్యరథం): రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. విజయవాడ నగరం, బి.ఆర్.టి.ఎస్ రోడ్ లోని సత్యనారాయణపురంలో ఉన్న ఎలక్ట్రికల్ ట్రాక్షన్ ట్రెనింగ్ సెంటర్ (ఈ.టి.టి.సి)లో శుక్రవారం సౌత్ సెంట్రల్ రైల్వే ఆధ్వర్యంలో నిర్వహించిన పార్లమెంట్ సభ్యుల సమావేశంలో అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ... అనంతపురం జిల్లాలో రైల్వే పైన, గుంతకల్ డివిజన్ పైన అనేక సమస్యలను ఈ సమావేశంలో ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ లో రైల్వేని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఏ పనులు పూర్తిస్థాయిలో నిర్వహించలేదని, అనేక సమస్యలను గత ప్రభుత్వం తీర్చలేక పోయిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రైల్వే పనులను, సమస్యలను పరిష్కరిస్తామని, ఎన్డీఏ ప్రభుత్వంలో అందరు భాగస్వామ్యంతో రైల్వే పనులను పూర్తి చేస్తామని తెలియజేశారు. అనంతపురం జిల్లా గుంతకల్ డివిజన్ విజయవాడ తర్వాత, డివిజన్ అభివృద్ధి అవుతోందని, డివిజన్లోని అనేక సమస్యలను ఈ సందర్భంగా రైల్వే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజలందరికీ సంక్షేమం దృష్టిలో పెట్టుకొని ప్యాసింజర్ రైళ్లను నడపాలని, అలాగే ఉన్న ప్యాసింజర్ రైళ్లకు మూడు నాలుగు బోగీలను అనుసంధానం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మచిలీపట్నం నుంచి అనంతపురం మీదుగా బెంగళూరుకు నడుస్తున్న కొండవీడు ఎక్స్ప్రెస్‌ని ప్రతిరోజు నడపాలని కోరారు. బెంగళూరు నుంచి పుట్టపర్తి వరకు ఉన్న ప్యాసింజర్ ను అనంతపూర్ కి అతి త్వరగా నడపాలన్నారు. బెంగళూరు నుంచి ఢిల్లీకి నడుపుతున్న రాజధాని ఎక్స్ప్రెస్ ని అనంతపురంలో స్టాపింగ్ ఇవ్వాలని కోరారు. బెంగళూరు నుంచి కాచిగూడ కి నడుపుతున్న వందే భారత్ ను హిందూపూర్ లో స్టాపింగ్ ఇవ్వాలన్నారు. గుంతకల్ డివిజన్ నందు అండర్ ప్రాసెస్ త్వరగా పూర్తి చేయాలన్నారు. అనేక రైల్వే స్టాపింగ్స్ అవసరం ఉన్న చోట రిప్రజెంటేషన్ ద్వారా అనేక రైల్వే సమస్యలు ఈ సమావేశంలో రైల్వే ఉన్నత అధికారులకు తెలియజేశారు. రైల్వే ప్రొటెక్షన్ లో భాగంగా మహిళలు మరియు ప్యాసింజర్స్ తమ గమ్యస్థానం చేరేవరకు రైల్వేలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. రైల్వేకి సంబంధించినటువంటి నిర్మాణాలు పూర్తి నిధులను ఇప్పించాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వాన్ని ఎంపీ లు – సీఎం రమేష్ ఆధ్వర్యంలో కృషి చేస్తారని తెలియజేశారు.

ఈ ప్రభుత్వంలో రైల్వేల అనేక సమస్యలను, ఉన్నత అధికారులకు తెలియజేసి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ సమావేశంలో బెజవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్లలోని ఎంపీలు, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్, సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారులు, డిజిఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో రైల్వేల అభివృద్ధికి పెద్దపీట వేయండి

◆ రైల్వేల అభివృద్ధి, ప్రయాణికుల సౌకర్యాలే ధ్యేయంగా మీటింగ్‌లో ప్రస్తావించిన ఎంపీ వేమిరెడ్డి

◆ మౌలిక సదుపాయాల కల్పనతో ప్రయాణికులకు మేలు జరుగుతుంది

నెల్లూరు (చైతన్యరథం): జిల్లా పరిధిలో రైల్వేల అభివృద్ధికి కృషి చేయాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ఇతర ముఖ్య అధికారులను కోరారు. శుక్రవారం విజయవాడ సత్యనారాయణపురంలోని ఈటీటీ సెంటర్‌లో రాష్ట్రంలోని ఎంపీలతో దక్షిణ మధ్య రైల్వే బోర్డు నిర్వహించిన సమావేశంలో ఆయన ప్రసంగించారు. జిల్లాలో రైల్వే పరంగా ఉన్న వివిధ సమస్యలను మీటింగ్‌లో ప్రస్తావించారు. బిట్రగుంటలో ఉన్న రైల్వే భూములను సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. దక్షిణ మధ్య రైల్వే అధికారులతో ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ... నెల్లూరు జిల్లాలో రైల్వేలను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.




ఈ సందర్భంగా వివిధ అంశాలను జీఎం అరుణ్‌కుమార్ జైన్ దృష్టికి తీసుకువెళ్లారు. బిట్రగుంట రైల్వేస్టేషన్ పరిధిలో దాదాపు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న రైల్వే సెంటర్‌కు సంబంధించి ప్రస్తుతం 400 ఎకరాల భూమి అభివృద్ధి కోసం ఖాళీగా ఉందన్నారు. అదేవిధంగా జాతీయ రహదారి–16కి ఆనుకుని ఉన్న బిట్రగుంటలో అభివృద్ధికి చాలా అవకాశం ఉందన్నారు. ఇక్కడ రైల్వే ప్రాజెక్టులు తీసుకువస్తే ఎంతో మేలని చెప్పారు. కృష్ణపట్నం ఓడరేవు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ మరియు రామాయపట్నం ఓడరేవులు బిట్రగుంట నుంచి కేవలం 20– 45 కి.మీ.ల దూరంలో ఉన్నాయని జీఎంకి వివరించారు. ఇక్కడ కార్యాలయ భవనాలు, రైల్వే క్వార్టర్స్, మెయింటెనెన్స్ డిపో, తగినంత నీటి సరఫరా, మెడికల్ రిలీఫ్ వ్యాన్, ఆఫీసర్స్ రెస్ట్ హౌస్‌లు, డ్రైవర్లు మరియు గార్డుల కోసం రన్నింగ్ రూమ్‌లు, రైల్వే హెల్త్ యూనిట్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే నెల్లూరు ప్రధాన రైల్వే స్టేషన్‌లో చేపట్టిన అభివృద్ధి పనులపై ఎంపీ వేమిరెడ్డి గారు.. జీఎంకు వివరించారు. 2022లో మంజూరైన పనులు ఆలా ఆలస్యంగా జరుగుతున్నాయని, పనులు త్వరగా పూర్తి చేసేలా సదరు కాంట్రాక్టర్ కు తగిన ఆదేశాలు ఇవ్వాలని సూచించారు. పనులు పూర్తయితే ప్రయాణికులకు ఇబ్బందులు తొలగుతాయని పేర్కొన్నారు. దాంతోపాటు నెల్లూరు పరిధిలో రైల్వే హాస్పిటల్ ఏర్పాటుపై పరిశీలించాలని సూచించారు.

# గిరిజన గ్రామాల అభివృద్ధికి నడుంబిగించిన కూటమి ప్రభుత్వం

◆ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు కొండారెడ్డి నరహరి వరప్రసాద్



అమరావతి, చైతన్యరథం: గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా అభివృద్ధి వినాశకంగా మారిన గిరిజన గ్రామాలకు నేటి టీడీపీ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషితో మహర్దశ పట్టనుందని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు డాక్టర్ కొండారెడ్డి నరహరి వరప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 878 గిరిజన రెవిన్యూ గ్రామాల అభివృద్ధికి ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ పథకాన్ని ఉపయోగించుకుని గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. ఈ పథకం ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలను గిరిజన గ్రామాలలో చేపట్టనున్నారని తెలిపారు. సరైన మౌలిక వసతులు లేక గిరిజన గ్రామాల కునారిల్లుతున్నాయని.. నేటికీ సరైన విద్యుత్తు సౌకర్యం, సరైన పోషకాహారం, నాణ్యమైన విద్య లేక కొన్ని లక్షల మంది గిరిజనులు సరైన జీవన ప్రమాణాలను అందుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్ళ శతాబ్ది ఉత్సవాలకు పరుగులు పెడుతూ దగ్గరవుతున్నా, వికసిత్ భారత్ లక్ష్యంగా సాగుతున్నా గిరిజన స్థితిగతులు ఎక్కడ వేసిన గొంగళి అన్న చందంగా ఉన్నాయని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ కూటమి ప్రభుత్వం దళిత, గిరిజనుల అభివృద్ధి ప్రధానంగా భావించిన నారా చంద్రబాబునాయుడు నిర్విఘ్నంగా గిరిజనాభివృద్ధి కాంక్షించి ముందుకు వెళుతున్నారని కొనియాడారు. ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత గ్రామ అభియాన్‌తో ఏకంగా రాష్ట్రం నుంచి 878 గ్రామాలు ఎంపిక కావడం ఒక చరిత్ర. ఈ సంఘటన చంద్రబాబు నాయుడు పాలనా దక్షతకు అద్దం పడుతుందన్నారు. ఈ పథకం ద్వారా గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం, రక్షిత మంచినీరు, వైద్య సదుపాయాలు విద్య బలోపేతం అంగన్‌వాడీ కేంద్రాలు తదితర 25 రకాల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఈ అభివృద్ధి కార్యక్రమాలను గతంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మాత్యులుగా పనిచేసిన నేటి విద్యా శాఖ మాత్యులు నారా లోకేష్ బాబు అవలంబించి అనేక అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి 13 వేలకు పైగా పైచిలుకు గ్రామాలలో అమలు చేసి గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలు అన్న మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించారు. దీంతో పదుల సంఖ్యలో అవార్డులు నారా లోకేష్ బాబుని వరించాయి. అదే స్ఫూర్తిని నేడు తీసుకుని కేంద్ర ప్రభుత్వం ఆచరణలో పెట్టనుంది. 2024 ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాకతోనే గిరిజన ప్రజల జీవితాలలో వెలుగులు నిండాయని భరోసా వ్యక్తం చేశారు. వచ్చే 20 ఏళ్ళు తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండనుందని గత వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉండగా 20 ఏళ్లు వెనక్కి వెళ్లిపోయిన గిరిజన అభివృద్ధి వచ్చే వందేళ్ళ భారత స్వతంత్ర ఉత్సవాల నాటికి ప్రపంచానికే ఆదర్శంగా నిలుస్తుందని అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని నరహరి ధీమా వ్యక్తం చేశారు.

# తిరుమల లడ్డూ కల్తీ విషయంపై సుప్రీం ఆదేశాలను స్వాగతిస్తున్నాం

◆ స్వతంత్ర సిట్ ఏర్పాటుతో బయటకు రానున్న అసలు విషయాలు

◆ కల్తీ వ్యవహారంలో దోషులు ఎవరో విచారణలో తెలుస్తుంది

◆ జగన్‌రెడ్డి నాలుకకు నరం లేదు.. మాటకు విలువ లేదు

◆ మండిపడ్డ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ



గుంటూరు (చైతన్యరథం): తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న అంశంపై దేశ అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ఐదుగురు సభ్యులతో కూడి స్వతంత్ర సిట్ ఏర్పాటుతో అసలు విషయాలు త్వరలోనే బయటకు వస్తాయన్నారు. సిట్‌లో ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు ఏపీ పోలీస్ అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉండాలని సుప్రీంకోర్టు సూచించడంపై మోహనకృష్ణ హర్షంవ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో తిరుమల కొండను అపవిత్రం చేశారని, శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించడంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. సిట్ ఏర్పాటుతో స్వామివారి భక్తులకు, ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని, తప్పు చేయనివారు భయపడరని, విజిలెన్స్ ఎంక్వైరీ అంటే వైసీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారు? అని ప్రశ్నించారు. తిరుమల ప్రసాదంపై రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు హెచ్చరించినా జగన్ మాత్రం పదేపదే మీడియా ముందుకు వచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీడియా సమావేశం నిర్వహించని జగన్... ఇప్పుడు నిత్యం మీడియా ముందుకు వచ్చి పచ్చిఅబద్ధాలు మాట్లాడుతూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేవలం చంద్రబాబును, కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడానికే జగన్ మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారని, జగన్‌రెడ్డి నాలుకకు నరం లేదు... మాటకు విలువ లేదన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామివారిపై తనకు నమ్మకం ఉందని ఇప్పటికి జగన్ సూటిగా చెప్పలేకపోతున్నారని అన్నారు. డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందనే వెంకన్న దర్శనాన్ని సైతం రద్దు చేసుకున్నారని, తిరుమల ప్రాశస్త్యం గురించి గతంలో ఎప్పుడైనా జగన్ మాట్లాడారా? అలాంటి వ్యక్తి నేడు తిరుమల లడ్డూ గురించి మాట్లాడటం దారుణమన్నారు. నెయ్యి టెండర్ల విధానాన్ని వైసీపీ ప్రభుత్వం ఏవిధంగా మార్చింది? అర్హత లేని కంపెనీలకు టెండర్లు ఎలా ఇచ్చారు? అసలు సరఫరాదారు నుండి నెయ్యి సరఫరా ఎందుకు జరగలేదు? అని ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరిగాయని కానీ ఒక్కరిని కూడా జగన్ ప్రభుత్వం అరెస్టు చేయలేదన్నారు. శాస్త్రానికి, ధర్మానికి వ్యతిరేకంగా వైసీపీ నేతలు శ్రీవారి విషయంలో వ్యవహరించారని బ్రహ్మోత్సవాల సమయంలో భార్య పక్కన లేకుండానే పట్టు వస్త్రాలు సమర్పించారని, తిరుమల విషయంలో మొదటి నుంచి జగన్ వైఖరి సరిగా లేదన్నారు. లడ్డూ విషయంలో ఆత్మరక్షణలో పడ్డ వైసీపీ నేతలు సుప్రీం కోర్టు ఆదేశాలను సైతం తప్పుబట్టడం దుర్మార్గమన్నారు. అధికార మత్తులో ఇష్టానుసారంగా వ్యవహరించిన వారు తప్పించుకులేరని ఇకనైనా చేసిన తప్పును ఒప్పుకుని శిక్షణ అనుభవించేందుకు సిద్ధం కావాలని మోహనకృష్ణ సూచించారు.

# వాస్తవాధీన రేఖ వెంబడి చైనా జోరుగా నిర్మాణాలు

## ◆వాయుసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ: వాస్తవాధీన రేఖ వెంబడి చైనా శరవేగంగా మౌలిక వసతులు, నిర్మాణాలు చేపడుతోందని వాయుసేన చీఫ్, ఎయిర్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ శుక్రవారం వెల్లడించారు. భారత్ కూడా అదే స్థాయిలో వేగంగా సరిహద్దుల వద్ద సౌకర్యాలను అప్‌గ్రేడ్ చేస్తోందన్నారు. దళాల వద్ద దేశీయ తయారీ ఆయుధ వ్యవస్థలు ఉండటం చాలా ముఖ్యమని సింగ్ అభిప్రాయపడ్డారు. 2047 నాటికి భారత దళాల వద్ద పూర్తిగా దేశీయ ఆయుధాలే ఉండాలని ఎయిర్ మార్షల్ సింగ్ సూచించారు. ఎయిర్ ఫోర్స్ డే రానున్న నేపథ్యంలో ఆయన ప్రెస్ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలను వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న యుద్ధాలను దృష్టిలో పెట్టుకొని.. భవిష్యత్తు సవాళ్లను ఎదుర్కోవాలంటే దేశీయ ఆయుధాలు ఉండటం ముఖ్యమన్నారు.



ఇప్పటికే రష్యా నుంచి మూడు యూనిట్ల ఎస్-400 వ్యవస్థలు దిగుమతి అయ్యాయని, వచ్చే ఏడాది మిగిలిన వాటిని కూడా అందజేస్తామని మాస్కో చెప్పినట్లు ఏపీ సింగ్ వెల్లడించారు. ఇక 114 మల్టీరోల్ ఫైటర్ జెట్ల కొనుగోళ్లపై స్పందిస్తూ.. "మనం ఏ మార్గంలో కొనాలన్నది నిర్ణయించుకోవాల్సి ఉంది. ప్రస్తుతం మనం 114 విమానాల కోసం డీఏపీ-2020 అంశాన్ని చూస్తున్నాం. కానీ, వాటిని దేశీయంగా తయారుచేస్తే బాగుంటుందని భావిస్తున్నాం. వాయుసేన 2047 నాటికి పూర్తిగా దేశీయ ఆయుధాలతోనే ఉండాలి. ఉపరితలం నుంచి గగనతలంలోకి ప్రయోగించే దీర్ఘశ్రేణి క్షిపణి కుష వంటి వాటిని ప్రవేశపెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నాం. మనవద్ద పెద్దసంఖ్యలో ఆకాశ్ క్షిపణులు ఉన్నాయి. ఇప్పుడు ఆకాశ్ ఎన్‌జీ కోసం చూస్తున్నాం. మీరు బయటి వాటికోసం ఆధారపడితే.. ఎప్పుడైనా అవి ఇబ్బంది పెట్టొచ్చు. యుద్ధం చేయాలంటే.. కనీసం 200 నుంచి 300 క్షిపణులు ప్రయోగించాల్సి ఉంటుంది. అందుకే వాటిని దేశీయంగా తయారుచేసుకోవడం ఉత్తమం.

ఇప్పటికే తేజస్‌లో జాప్యం జరిగిన విషయం తెలిసిందే. మనం ఏటా 24 విమానాలను ఉత్పత్తి చేయగలిగితే.. దానిని నివారించవచ్చు. మనం ప్రైవేటు సంస్థల వైపు మళ్లాల్సిన అవసరం ఉంది. హెచ్ఏఎల్‌కు కూడా పరిమితులున్నాయి. ఉత్పత్తిలో సవాళ్లను ఎదుర్కోవాలంటే ప్రైవేటు రంగం అవసరం చాలా ఉంది" అని సింగ్ వెల్లడించారు.

ఇప్పటివరకు తూర్పు లదఖ్‌లో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని వాయుసేన చీఫ్ పేర్కొన్నారు. మనకు నయోమాలో సరికొత్త ఎయిర్ ఫీల్డ్‌లు అందుబాటులోకి రానున్నాయి. ఇప్పటికే మనకు ఉన్న సామర్థ్యాలను బలోపేతం చేసుకొన్నాం. సెంట్రల్ సెక్టార్‌లో ఎయిర్ ఫీల్డ్‌ను అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు.

# సచివాలయం భవనం పైనుంచి దూకిన ఎమ్మెల్యేలు

## ◆మహారాష్ట్ర సచివాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత

ముంబై: మహారాష్ట్ర సచివాలయం భవనం మూడో అంతస్తు పైనుండి పలువురు ఎమ్మెల్యేలు దూకడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. అధికార కూటమికి చెందిన ఎన్‌సీపీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ నరహరి జిర్వాల్ సహా పలువురు గిరిజన ఎమ్మెల్యేలు శుక్రవారం సచివాలయం మూడో అంతస్తు నుంచి కిందకు దూకడం కలకలం రేపింది. అయితే ఇలాంటి ఘటనలను అడ్డుకునేందుకు ఏర్పాటు చేసిన సేఫ్టీ వలలో వారు చిక్కుకుపోయారు. పోలీసులు వారిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. జిర్వాల్‌తో పాటు బీజేపీ ఎంపీ హేమంత్ సవ్రా, ఎమ్మెల్యేలు కిరణ్ లహమతే, హిరిమాన్ ఖోస్కర్, రాజేష్ పటేల్ కూడా సేఫ్టీ నెట్‌లపై దూకిన వారిలో ఉన్నారు. పోలీసులు వారిని బయటకు తెచ్చిన తర్వాత కూడా వారు నిరసనను మంత్రాలయ ఆవరణలో కొనసాగించారు.

పంచాయతీల (ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్-పీఈఎస్ఏ) చట్టం 1996 కింద గిరిజనులను ప్రభుత్వ ఉద్యోగాల్లో నియమించాలని గిరిజన ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతున్నారు. పీఈఎస్ఏలో రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో అక్టోబర్ 2023 నుంచి 17 వివిధ కేటగిరీల్లో గిరిజనుల రిక్రూట్‌మెంట్ ప్రక్రియను నిలిపివేశారని వారు తెలిపారు. రెవెన్యూ, ఆరోగ్య శాఖ సహా పలు శాఖల్లో టీచర్లు, ఫారెస్ట్ గార్డు, ఇతర పోస్టులకు రిక్రూట్‌మెంట్ జరుపుతున్నారని, గిరిజనేతరులు ఉద్యోగాల్లో చేరడం, నియామక పత్రాలు అందుకోవడం జరిగినా, పీఈఎస్‌లో రిజర్వ్‌డ్ పోస్టులను ఇంతవరకూ రిక్రూట్ చేయలేదని వారన్నారు. పీఈసీఏ కింద షెడ్యూల్డ్ ట్రైబ్ అభ్యర్థులను నియామకాల సస్పెండ్‌కు వ్యతిరేకంగా, ఎస్టీ జాబితాలో



ధాంగర్స్‌ను చేర్చడాన్ని నిరసిస్తూ వీరంతా ఆందోళనకు దిగారు. ముఖ్యమంత్రిని కలుసుకునేందుకు ప్రయత్నించినా ప్రయోజనం లేకపోవడంతోనే తాము మంత్రాలయ నుంచి కిందకు దూకాలని నిర్ణయించుకున్నట్టు చెప్పారు. 15 నుంచి 16 మంది గిరిజన ఎమ్మెల్యేలు మంత్రాలయ వద్ద నిరసనల్లో పాల్గొనగా, వారిలో పలువురు అక్కడి నెట్‌లపైకి దూకారు. ఈ నేపథ్యంలో సమస్యను పరిష్కరించేందుకు గిరిజన ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే సమావేశం ఏర్పాటు చేసే అవకాశం ఉంది.



# ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## ◆30 మంది మావోయిస్టుల హతం

దంతెవాడ: ఛత్తీస్‌గఢ్ అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. బస్తర్ రేంజ్‌లోని నారాయణ్‌పూర్- దంతెవాడ సరిహద్దు అటవీ ప్రాంతంలో శుక్రవారం తుపాకుల మోత కలకలం రేపింది. మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 30 మంది మావోలు మృతి చెందినట్లు ఛత్తీస్‌గఢ్ పోలీసులు వెల్లడించారు.

చత్తీస్‌గఢ్ రాష్ట్రం దంతెవాడ, నారాయణ్‌పూర్ జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతం అబూజ్‌మడ్‌లో మావోయిస్టులు ఉన్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ మేరకు ప్రత్యేక ఆపరేషన్‌లో భాగంగా కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతా దళాలకు మావోయిస్టులు తారసపడ్డారు. దీంతో భద్రతా దళాలు, మావోలకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఒకరిపై ఒకరు తూటాల వర్షం కురిపించుకుంటూ ఇరువర్గాలు భీకరంగా పోరాడుతున్నాయి. ఎదురు కాల్పుల్లో 30 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు వెల్లడించారు. మృతదేహాలను ఘటనా స్థలంలో గుర్తించినట్లు భద్రతా దళాలు తెలిపాయి. అలాగే మృతుల నుంచి భారీఎత్తున ఆటోమేటెడ్ ఆయుధాలు, ఏకే 47 సహా పేలుడు పదార్థాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎన్‌కౌంటర్ కొనసాగుతున్నందున మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు భద్రతా దళాలు తెలిపాయి.

# రిజర్వేషన్ల పరిమితి పెంచాలి

## ◆ఎన్సీపీ నేత శరద్ పవార్ డిమాండ్



ముంబయి: మహారాష్ట్రలో విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రస్తుతం ఉన్న 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచేందుకు రాజ్యాంగ సవరణను తీసుకురావాలని ఎన్సీపీ (ఎస్పీ) నేత శరద్ పవార్ శుక్రవారం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కోటా కోసం ఉద్యమం చేస్తున్న మరాఠాలకు రిజర్వేషన్లు మంజూరు చేసే సమయంలో ఇతరవర్గాల రిజర్వేషన్లకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రిజర్వేషన్లపై పరిమితి 50శాతం ఉందన్నారు. కాగా తమిళనాడులో 78 శాతం(వివిధ వర్గాలకు కోటా) ఉంటే, మహారాష్ట్రలో 75 శాతం రిజర్వేషన్లు ఎందుకు ఉండకూడదని ఆయన ప్రశ్నించారు. ఇక్కడ కూడా కోటా పరిమితిని పెంచేందుకు కేంద్రం రాజ్యాంగ సవరణను తీసుకువస్తే దానిని తాము స్వాగతిస్తామని శరద్పవార్ అన్నారు. ఎన్నికల నేపథ్యంలో ప్రతిపక్ష కూటమి మహావికాస్ అఘాడి (ఎంవీఏ) నేతల మధ్య సీట్ల పంపకంపై చర్చలు వచ్చేవారం కూడా కొనసాగుతాయన్నారు. వీలైనంత త్వరగా చర్చలు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. ప్రభుత్వంలో మార్పు తీసుకురావడానికి ప్రజలు సానుకూలంగా ఉన్నారని, తాము వారి మనోభావాలను గౌరవిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాకర్షక పథకాలతో వరాల జల్లు కురిపిస్తూనే ఇతర కార్యక్రమాలకు రావాల్సిన నిధులను పక్కదారి పట్టిస్తోందని ఆయన ఆరోపించారు.

# నాడు బిచ్చగత్తె.. నేడు వైద్యురాలు!

## ◆మురికివాడ బాలిక తలరాతను మార్చిన బౌద్ధబిక్షువు

సిమ్లా: మురికివాడలో పుట్టి తల్లిదండ్రులతో కలిసి బాల్యం నుంచే బిచ్చమెత్తుకోవడం, చెత్తకుండీల్లో ఆహారం ఏరుకోడానికి అలవాటుపడిన పింకీ హర్యాణ్.. ఇప్పుడు ఎంబీబీఎస్ పట్టా అందుకొన్న వైద్యురాలు. హిమాచల్ ప్రదేశ్‌కు చెందిన ఈ యువతి విజయగాథ వెనుక ఉన్నది ఓ బౌద్ధబిక్షువు. ధర్మశాలకు చెందిన స్వచ్ఛంద సంస్థ. 2004లో మక్లోడ్ గంజ్ వీధుల్లో బిచ్చం కోసం తిరుగుతున్న నాలుగేళ్ల పింకీ టిబెటన్ శరణార్థ సన్యాసి లాబ్సంగ్ జామ్యాంగ్ కంటపడింది. ఆమె తల్లిదండ్రులను ఒప్పించి ఆ చిన్నారిని ధర్మశాలలోని దయానంద్ పబ్లిక్ స్కూలులో ఆయన చేర్చారు. వసతిగృహంలో ఉండి చదువుకొన్న పింకీ మొదటినుంచీ విద్యాభ్యాసంలో చాలా చురుగ్గా ఉండేదని ఉమంగ్ ఫౌండేషన్ (ఎన్జీవో) అధ్యక్షుడు అజయ్ శ్రీవాస్తవ తెలిపారు. సీనియర్ సెంకడరీ పరీక్ష తర్వాత నీట్ (అండర్ గ్రాడ్యుయేట్)లోనూ ఆమె ఉత్తీర్ణురాలైనట్లు వెల్లడించారు. ఆర్థిక పరిస్థితుల కారణంగా ప్రయివేటు వైద్య కళాశాలలో ప్రవేశం లభించని పింకీ.. బ్రిటన్ కు చెందిన టాంగ్ - లెన్ ఛారిటబుల్ ట్రస్టు సాయంతో చైనాలోని ప్రతిష్టాత్మక మెడికల్ కాలేజీలో సీటు - దక్కించుకొంది. ఎంబీబీఎస్ పట్టాతో ఇటీవలే ధర్మశాలకు తిరిగివచ్చిన ఆమె "బాల్యం నుంచీ పేదరికం నాకో సవాలుగా నిలిచింది. మురికివాడల నేపథ్యమే నాకు పెద్ద స్ఫూర్తి. వైద్యురాలిగా పేదలకు సేవ చేస్తా" అంటోంది. భారత్‌లో ప్రాక్టీసుకు అర్హత కోసం పింకీ ఇప్పుడు మరో పరీక్షకు రేయింబవళ్లు చదువుతోంది.



# రైల్వేలను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

## ◆ రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టీకరణ

నాసిక్: రైల్వేలను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ స్పష్టం చేశారు. తమ దృష్టంతా తక్కువ ధరకు ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంపైనే ఉందన్నారు. మహారాష్ట్రలోని నాసిక్‌లో శుక్రవారం జరిగిన రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ రైజింగ్ డే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రూ.400 కన్నా తక్కువ ఖర్చుతోనే ప్రజలు వెయ్యి కి.మీల వరకు సౌకర్యవంతంగా ప్రయాణించేలా చూడటమే తమ లక్ష్యమని తెలిపారు. వచ్చే ఐదేళ్లలో రైల్వేలో పూర్తిస్థాయిలో మార్పులు వస్తాయన్నారు. వందేభారత్, నమో భారత్ వంటి రైళ్లతో పాటు రైల్వే రక్షణ యంత్రాంగం కవచ్ ఏర్పాటు ద్వారా ఈ మార్పులు తీసుకోస్తామని చెప్పారు. ఇది రైల్వేల పరివర్తన యుగంగా అభివర్ణించారు.

రైల్వేలు, రక్షణ వ్యవస్థ భారతదేశానికి వెన్నెముకలాంటివన్నారు. ఈ విషయాన్ని అసత్యాలు ప్రచారం చేస్తున్నవారు గుర్తుపెట్టుకోవాలని సూచించారు. రైల్వేల రాజకీయీకరణకు ప్రధాని నరేంద్ర మోదీ చెక్ పెట్టారని, ప్రస్తుతం పనితీరు, భద్రత, సాంకేతికత, అందరికీ తక్కువ ధరలకే సేవలందించడంపైనే దృష్టి కేంద్రీకరించినట్లు తెలిపారు. ఆర్పీఎఫ్



జోనల్ సెంటర్ల అప్రోడ్‌కు రూ.35కోట్లు కేటాయించామన్న మంత్రి వైష్ణవ్.. సర్వీస్ నిబంధనలు, ప్రమోషన్లు వంటి డిమాండ్లను పరిశీలిస్తున్నామన్నారు. గత పదేళ్లలో 31 వేల కి.మీల మేర కొత్త ట్రాక్‌లు నిర్మించినట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# కాల్పులు జరిగినచోటే ట్రంప్ మరో సభ!

◆ బట్లర్‌కు వస్తున్నా అంటూ పోస్టు



వాషింగ్టన్: అమెరికా మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇటీవలే తనపై దాడి జరిగిన పెన్సిల్వేనియాలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా పెన్సిల్వేనియాలో మరో సభకు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ మేరకు శనివారం బట్లర్‌కు వస్తున్నానంటూ తనపై కాల్పులు జరిగినప్పటి ఫొటోను ట్రంప్ ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. ట్రంప్ ట్వీట్‌పై ప్రపంచ కుబేరుడు, స్పేస్ ఎక్స్ బాస్ ఎలాన్ మస్క్ స్పందించారు. ట్రంప్‌కు మద్దతుగా ఆ సభకు తాను కూడా హాజరవుతానని ప్రకటించారు. జూలై 13న అమెరికాలోని పెన్సిల్వేనియాలో చేపట్టిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ట్రంప్‌పై దాడి జరిగిన విషయం తెలిసిందే. ఓ ఆగంతకుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో ఆయన తృటిలో ప్రాణాలతో బయటపడ్డారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా ట్రంప్ వేదికపై మాట్లాడుతూ తనకు కుడివైపున ఉన్న ఓ అక్రమ వలసదారుల గణాంకాలకు సంబంధించిన చార్ట్‌ను చూపిస్తూ అటు వైపు తల తిప్పారు. ఆ తర్వాత దుండగుడు కాల్పులు జరపగా బుల్లెట్ ట్రంప్ చెవిని తాకింది. ఒక వేళ ట్రంప్ అటువైపు తిరగకుంటే బుల్లెట్ నేరుగా తలలోకి దూసుకెళ్లేది. ఇక ఈ కాల్పుల ఘటనలో మాజీ అగ్నిమాపక సిబ్బంది కోరే ప్రాణాలు కోల్పోయారు.

ఈ ఘటన తర్వాత ట్రంప్ కీలక ప్రకటన చేశారు. తనపై దాడి జరిగిన పెన్సిల్వేనియాలో భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీ కోసం తాను బట్లర్‌కు తిరిగి వెళ్తున్నట్లు తెలిపారు. 'ఇటీవలే నాపై కాల్పులు జరిగిన చోటే ర్యాలీ నిర్వహించబోతున్నాను. నేను మా ప్రియమైన ఫైర్‌ఫైటర్ కోరే గౌరవార్థం ఆయనను స్మరించుకుంటూ భారీ ర్యాలీ చేపట్టబోతున్నా. ఇందుకోసం పెన్సిల్వేనియాలోని బట్లర్‌కు తిరిగి వెళ్తున్నాను. ఈ ర్యాలీకి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తా. వివరాల కోసం వేచి ఉండండి' అని గతంలో తన పోస్ట్‌లో ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే.

# శత్రువులను ఓడించి తీరుతాం

◆ఇరాన్ సుప్రీం అయతుల్లా అలీ ఖమేనీ ప్రతిజ్ఞ



టెహ్రాన్: ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా లెబనాన్, పాలస్తీనాలలో జరుగుతోన్న పోరాటాలకు మద్దతు ఇస్తున్నామని ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ పేర్కొన్నారు. ఈ క్రమంలో తమ శత్రువుల ప్రణాళికలను భగ్నం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఐదేళ్లలో తొలిసారిగా శుక్రవారం ఉపన్యాసంలో ప్రసంగించిన ఆయన.. ఇజ్రాయెల్‌పై ఇటీవల చేసిన క్షిపణి దాడులను సమర్థించుకున్నారు. ఈ సందర్భంగా హెజ్ బొల్లా చీఫ్ హసన్ నస్రల్లా మరణం తమనెంతో బాధించిందన్నారు. "హమాస్, హెజ్బుల్లాలపై ఇజ్రాయెల్ ఏ విధంగానూ విజయం సాధించదు. సయ్యద్ హసన్ నస్రల్లా మనమధ్య లేనప్పటికీ ఆయన సూచించిన మార్గం ఎప్పటికీ స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. ఆయన బలిదానం వృథా కాదు. శత్రువు ప్రణాళికలను భగ్నం చేస్తాం. వారికి వ్యతిరేకంగా మనమందరం ఏకం కావాలి" అని సుప్రీం లీడర్ ఖమేనీ పిలుపునిచ్చారు.హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ ఇటీవల అంతమొందించిన విషయం తెలిసిందే. నస్రల్లా సంస్మరణగా టెహ్రాన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రసంగించిన ఇరాన్ సుప్రీం ఖమేనీ.. ఇజ్రాయెల్‌పై చేసిన క్షిపణి దాడులు ప్రజాసేవలో భాగమేనని సమర్థించుకున్నారు. ఈ కార్యక్రమానికి వేలాది మంది మద్దతుదారులు హాజరయ్యారు. ఇదిలాఉంటే, ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతీకారం తీర్చుకుంటామని ఇజ్రాయెల్ ఇప్పటికే హెచ్చరించింది. సుప్రీం లీడర్ అలీ ఖమేనీ ఇజ్రాయెల్‌కు ప్రధాన లక్ష్యంగా ఉన్నారు.



# మా జోలికొస్తే అణ్వాయుధాలు ప్రయోగిస్తాం

◆ ఉత్తర కొరియా అధినేత కిమ్ హెచ్చరిక

ఉత్తర కొరియా: నిత్యం క్షిపణులు, శక్తివంతమైన బాంబు పరీక్షలు, సూసైడ్ డ్రోన్ వంటి వాటితో తన దేశ ఆయుధ సంపత్తిని ఉత్తర కొరియా ఎప్పటికప్పుడు పెంచుకుంటోంది. ఈ క్రమంలోనే పాంగ్యాంగ్‌పై దక్షిణ కొరియా, దాని మిత్రపక్షమైన అమెరికా దాడి చేసేందుకు ప్రయత్నిస్తే.. నిస్సంకోచంగా అణ్వాయుధాలు ప్రయోగిస్తామని ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ హెచ్చరించారు. ఈమేరకు శుక్రవారం అక్కడి ప్రభుత్వ మీడియా సంస్థలు పేర్కొన్నాయి.

'ఒకవేళ శత్రువులు తమ దేశ సార్వభౌమాధికారాన్ని ఆక్రమించేలా సాయుధ బలగాలను ఉపయోగించేందుకు ప్రయత్నిస్తే వాటిపై నిస్సంకోచంగా అణ్వాయుధాలతో విరుచుకుపడతాం' అని కిమ్ పేర్కొన్నట్లు ఓ వార్తా సంస్థ పేర్కొంది. పాంగ్యాంగ్‌లోని ప్రత్యేక దళాల సైనిక శిక్షణ స్థావరాన్ని కిమ్ సందర్శించిన అనంతరం వ్యాఖ్యానించారు.

'ఉత్తర కొరియా ఒకవేళ తమపై అణ్వాయుధాలను ప్రయోగిస్తే అమెరికా కూటమితో కలిసి ఎదుర్కొంటాం. ఆ రోజుతో ఉత్తర కొరియా పాలన ముగుస్తుంది అని ఇటీవల దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్ వ్యాఖ్యానించారు. ఇందుకు బదులుగా కిమ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది. ఇక, ఇటీవల కాలంలో ఉత్తర కొరియా, దక్షిణ కొరియాల మధ్య సంబంధాలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. మే చివరి వారం నుంచి ఉత్తర కొరియా వేల సంఖ్యలో చెత్త బెలూన్లను దక్షిణ కొరియా గగనతలంలోకి వదులుతోంది. ఈ క్రమంలో ఉత్తర కొరియాకు చెందిన యురేనియం శుద్ధీకరణ ప్లాంట్ దృశ్యాలను ఓ మీడియా సంస్థ విడుదల చేసిన విషయం తెలిసిందే. అదేవిధంగా అణ్వాయుధాల సంఖ్యను భారీగా పెంచడానికి కావాల్సిన చర్యలు చెపట్టాలని కిమ్ పిలుపునిచ్చినట్లు ఆ మీడియా సంస్థ పేర్కొంది. ఉత్తర కొరియాకు చెందిన 250 బాలిస్టిక్ క్షిపణి లాంచర్లను దక్షిణ సరిహద్దుల్లో మోహరించినట్లు ప్రకటించింది. మిత్రదేశాలైన రష్యా, చైనాల మద్దతుతో ఉత్తర కొరియా అనేకసార్లు యూఎన్ ఆంక్షలను ఉల్లంఘించింది.

# ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం.. అరబ్ దేశాలు తటస్థం

దోహా: ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. అయితే అరబ్ దేశాలు తాము ఎవరిపక్షం వహించకుండా తటస్థంగా ఉన్నట్లు పేర్కొన్నాయి. ఇటీవల దోహాలో జరిగిన సమావేశంలో ఈమేరకు వారి అభిప్రాయాన్ని వెల్లడించినట్లు పలు మీడియా కథనాలు ఉటంకిస్తున్నాయి.

గల్ఫ్ చమురు కేంద్రాలపై దాడి చేస్తామని ఇరాన్ నుంచి ఎటువంటి బెదిరింపులు లేవు. అయితే ఇజ్రాయెల్‌కు మద్దతుగా నేరుగా జోక్యం చేసుకుంటే వారి ప్రయోజనాలను లక్ష్యంగా చేసుకుంటామని ఇరాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలోనే గల్ఫ్ చమురు కేంద్రాలపై ఇరాన్ ఎటువంటి దాడులు జరపదని తాము భావిస్తున్నట్లు సౌదీకి చెందిన ఓ వ్యాఖ్యాత పేర్కొన్నారు. యూఏఈ, బహ్రెయిన్, సౌదీ అరేబియా, ఒమన్, ఖతర్, కువైట్ కలిగి ఉన్న గల్ఫ్ కార్పొరేషన్ కౌన్సిల్ యుద్ధాన్ని తీవ్రతరం చేయవద్దని ఇరానియన్‌ను కోరింది.

ఇదిలాఉండగా.. చమురు ఎగుమతుల్లో అగ్రభాగంగా ఉన్న సౌదీ అరేబియా, ఇరాన్ల మధ్య కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న ఘర్షణలకు గత ఏడాది ముగింపు పలికిన విషయం తెలిసిందే. చైనా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య దౌత్య ఒప్పందం కుదిరింది. ఇక, ఇజ్రాయెల్- హమాస్



యుద్ధం వేళ అరబ్ దేశాల్లో కీలకమైన సౌదీ అరేబియా ఎవరి పక్షం వహించకుండా తటస్థంగా ఉన్నట్లు తెలిపింది. అనంతరం ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా పలు వ్యాఖ్యలు చేసింది. ఇక, ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నేపథ్యంలో అరబ్ దేశాలు తటస్థంగా ఉన్నట్లు ప్రకటించడం గమనార్హం.

# కమలా హారిస్‌కు వీలైనంత సాయం

◆ మద్యం మత్తులో ఎంఎస్ఎన్బీసీ ప్రొడ్యూసర్ బాసిల్ హామీన్ వెల్లడి

తాము కమలా హారిస్‌కు వీలైనంత సాయం చేస్తున్నామంటూ ఎంఎస్ఎన్బీసీ ఛానెల్ సిబ్బంది ఒకరు చెప్పిన మాటలు ఇప్పుడు ఇంటర్నెట్‌లో వైరల్‌గా మారాయి. దీంతో ట్రంప్ ప్రచార బృందం చేతికి బలమైన ఆయుధం దొరికినట్లైంది. ఎంఎస్ఎన్బీసీ మీడియా గ్రూప్‌కు చెందిన ప్రముఖ షో 'అయ్మన్' రైటర్, ప్రొడ్యూసర్ బాసిల్ హామీన్‌పై స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. రహస్య కెమెరా ఎదురుగా అతడు మద్యం తాగుతూ ఈ మాటలు చెప్పాడు. ఆమె గెలిచేందుకు మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం" అని వ్యాఖ్యానించాడు. అంతేకాదు ఎంఎస్ఎన్బీసీ నిత్యం కమలా హారిస్ మాటలను 'కోట్ ఆఫ్ ది డే' కింద వచ్చేటట్లు చూస్తోందని పేర్కొన్నారు. డెమోక్రటిక్ రాజకీయ నాయకులకు, తమ యాంకర్లకు మధ్య బలమైన సంబంధాలున్నాయని పేర్కొన్నారు.

ఇటీవల హారిస్ ఈ ఛానెల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. దీనిలో యాంకర్లు ఆమెపై మృదువైఖరిని అవలంభించినట్లు విమర్శలు వెల్లువెత్తాయి. ఒకరకంగా డెమొక్రటిక్ పార్టీ హౌస్ లా పనిచేస్తుందని స్టింగ్ ఆపరేషన్లో బాసిల్ హామ్ దాన్ పేర్కొన్నాడు. ఈ స్టింగ్ ఆపరేషన్ వీడియోపై ఎక్స్ అధినేత, ట్రంప్ మద్దతుదారు ఎలాన్ మస్క్ స్పందించారు.

కమలా హారిస్‌కు మీడియా మద్దతు ఇస్తోందన్న విమర్శలు రావడం ఇదేమి తొలిసారి కాదు. ఇటీవల ట్రంప్ నిర్వహించిన డిబేట్‌లో ఏబీసీ సంస్థ ఏకపక్షంగా ఫ్యాక్ట్ చెకింగ్ చేసిందనే ఆరోపణలు ఎదుర్కొంది. హారిస్ ధారాళంగా



అబద్ధాలు మాట్లాడినా ఏబీసీ సంధానకర్తలు అడ్డుకోలేదని నాడు ట్రంప్ కుమారుడు ఎరిక్ విమర్శించారు. మరోవైపు ఒకప్పటి ప్రెసిడెన్షియల్ డిబేట్ సంధానకర్త మేఘన్ కెల్లీ కూడా ఏబీసీ ఛానల్ తీరును తప్పుపట్టింది. "ఏబీసీ ఛానల్ పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరిస్తే.. ట్రంప్ ఎలా చర్చించగలరు" అని పేర్కొన్నారు.

# కాంగోలో ఘోర పడవ ప్రమాదం

◆ ఆర్తనాదాల మధ్య మునిగిపోయిన పడవ

◆ 78 మంది జల సమాధి

కాంగోలో ఘోర పడవ ప్రమాదం జరిగింది. దక్షిణ కివు ప్రావిన్స్‌లోని మినోవా పట్టణం నుంచి గోమా పట్టణానికి 278 మంది ప్రయాణికులతో బయలుదేరిన పడవ ఓవర్ లోడ్ కారణంగా గోమా తీరానికి కేవలం 100 మీటర్ల దూరంలో బోల్తా పడింది. కివూ సరస్సులో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో 78 మంది ప్రాణాలు కోల్పోయారు. మిగతా 200 మందిని రెస్క్యూ బృందాలు కాపాడాయి.

మిగతా వారిలో కొందరు ఈదుతూ ఒడ్డుకు రాగా, కొందరిని రక్షణ దళాలు కాపాడాయని దక్షిణ కివు ప్రావిన్స్ గవర్నర్ జీన్ జాక్వెస్ పురుషి మీడియాకు తెలిపారు. అయితే మరణాలకు సంబంధించి కచ్చితమైన సంఖ్య తెలియడానికి మరో రెండు రోజులు పడుతుందన్నారు. ఎందుకంటే రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని, గల్లంతైన 78 మందిలో అందరి మృతదేహాలు లభ్యం కాలేదన్నారు.

కాంగో ప్రభుత్వ బలగాలకు, ఎం23 తిరుగుబాటుదారులకు మధ్య గత మూడేళ్లుగా జరుగుతున్న యుద్ధం కారణంగా పలు రోడ్డు మార్గాలను మూసివేశారు. గోమాకు చేరుకోవడానికి చాలా మంది పడవలను ఆశ్రయిస్తున్నారు. దాంతో పడవలు కిక్కిరిసిన జనంతో రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ క్రమంలో తాజా ప్రమాదం జరిగింది. కాగా యుద్ధమే ఈ ప్రమాదానికి కారణమని పలువురు మండిపడుతున్నారు.



# నా అభిమానులకు పాదాభివందనం

## దేవర సక్సెస్ ఈవెంట్‌లో ఎన్టీఆర్ ఎమోషనల్



ఎన్టీఆర్ కథానాయకుడిగా వచ్చిన దేవర చిత్రం బాక్సాఫీస్ వద్ద సునామీ సృష్టిస్తోంది. ఈ సినిమా ఘనవిజయం సాధించిన సందర్భంగా చిత్రబృందం తాజాగా సక్సెస్ ఈవెంట్‌ను నిర్వహించింది. ఇక ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్‌తో పాటు కొరటాల శివ, రాజమౌళి, అనిరుధ్ రవిచందర్, నందమూరి కళ్యాణ్‌రామ్, దిల్ రాజు, ప్రకాశ్‌రాజ్ తదితరులు హాజరయ్యారు.

ఇక ఈ సక్సెస్ ఈవెంట్‌లో నటుడు ఎన్టీఆర్ మాట్లాడుతూ..



ఎంతో అట్టహాసంగా.. గ్రాండ్‌గా అభిమానులందరితో జరుపుకోవాలి ఈ సక్సెస్ ఈవెంట్‌ను కానీ.. దేవీ నవరాత్రులు ఉండడం వలన సెక్యూరిటీ అనేది దృష్టిలో పెట్టుకుని అనుమతి రాలేదు. అందుకే ఇలా చిన్నగా ఈ వేడుకను దేవర టీంతో నిర్వహించాం. ముందుగా ఇంతటి భారీ సక్సెస్‌ను అందించిన ప్రేక్షక దేవుళ్లందరికి శిరస్సు వంచి పాదాభివందనం చేసుకుంటున్నాను.

టెంపర్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, జై లవ కుశ, అరవింద సమేత వీర రాఘవ, ఆర్‌ఆర్‌ఆర్.. ఇప్పుడు దేవర. ఈ ఏడు చిత్రాల విజయం వెనక నా దర్శకులు, సాంకేతిక నిపుణులతో పాటు నా తల్లిదండ్రుల ఆశీస్సులతో పాటు అన్నిటికంటే ముఖ్యమైనది మా అభిమానులు. ఏ జన్మలో చేసుకున్న రుణమో.. ఈ జన్మలో కలిసి ఒక గర్భంలో పుట్టకపోయిన.. కలిసి రక్తాన్ని పంచుకోకపోయిన.. రక్త సంబంధం కంటే కూడా రుణపడిపోయే అనుబంధం ఏర్పడింది మీ అందరితో. ఎప్పుడు నా వెన్నంటే ఉండి.. నా కోసం పోరాడుతూ.. ఎల్లప్పుడూ మీ ఆశీస్సులను అందజేస్తున్నందుకు శిరస్సు వంచి పాదాభివందనం చేసుకుంటున్నాను అంటూ తారక్ ఎమోషనల్ అయ్యాడు.

ఈ జన్మలో కాకపోయిన వచ్చే జన్మలో అయిన మీ రుణం తీర్చుకుంటాను. అప్పటివరకు వడ్డీని లెక్కవేస్తుంటాను. ఈ సినిమా ఇంతటి ఘనవిజయం సాధించడానికి కారణం దేవర టీం. ఈ సినిమా కోసం కష్టపడ్డ ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు చెప్పాడు ఎన్టీఆర్.



## విజయ్ హీరోగా

# దళపతి-69

## గ్రాండ్‌గా పూజా కార్యక్రమాలతో షూటింగ్ ప్రారంభం

తమిళ స్టార్ హీరో విజయ్ రీసెంట్‌గా 'ది గోట్' అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాను దర్శకుడు వెంకట్ ప్రభు డైరెక్ట్ చేయగా, స్పై థ్రిల్లర్‌గా ఈ మూవీ మిక్స్‌డ్ రెస్పాన్స్‌ను దక్కించుకుంది. అయితే, ఈ సినిమా తరువాత విజయ్ తన చివరి మూవీలో నటిస్తాడని అందరికీ తెలిసిందే. తాజాగా ఈ సినిమాను అఫీషియల్‌గా శుక్రవారం లాంచ్ చేశారు.

దర్శకుడు హెచ్.వినోత్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీలో అందాల భామ పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. తాజాగా ఈ చిత్రాన్ని పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. దీనికి సంబంధించిన ఫోటోలను మేకర్స్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. దీంతో అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. విజయ్ సినిమా కెరీర్‌లో ఆఖరి చిత్రం దళపతి 69ని అత్యంత వైభవంగా తెరకెక్కించేందుకు కేవీయన్ ప్రొడక్షన్స్ సిద్ధమైంది. నవరాత్రుల్లో రెండో రోజున ఈ సినిమా పూజా కార్యక్రమాలతో మొదలుకావడం ఆనందంగా ఉందంటున్నారు మేకర్స్. సినిమాలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణుల సమక్షంలో ఆత్మీయంగా జరిగింది దళపతి 69 మూవీ పూజ.

ఇక ఈ సినిమాలో భారీ క్యాస్టింగ్ నటిస్తుండగా, మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్ర రెగ్యులర్ షూటింగ్ శనివారం నుంచి ప్రారంభించేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

# న్యూజిలాండ్ 160 పరుగులు.. భారత్ లక్ష్యం 161

◆ మహిళల టీ20 ప్రపంచ కప్



దుబాయ్: మహిళల టీ20 ప్రపంచ కప్‌లో భాగంగా దుబాయ్ వేదికగా భారత్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ ఇన్నింగ్స్ ముగిసింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆ జట్టు.. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 160 పరుగులు చేసింది. సోఫీ డివైన్ (57; 36 బంతుల్లో 7X4) అర్ధశతకంతో ఆకట్టుకుంది. ఓపెనర్లు సుజియా బేట్స్ (27), జార్జియా ప్లిమ్మెర్ (34) శుభారంభాన్నిచ్చారు. అమేలియా ఖేర్ (13) కాస్త నిరాశపరిచింది.

క్రీజులోకి రాగానే న్యూజిలాండ్ బ్యాటర్లు చెలరేగిపోయారు. అయితే, వీరి దూకుడుకు అరుంధతి రెడ్డి కళ్లెం వేసింది. ఎనిమిదో ఓవర్‌లో భారీ షాట్‌కు ప్రయత్నించిన సుజియా.. శ్రేయంక పాటిల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. ఆ తర్వాతి ఓవర్‌లోనే ఆశా శోభన బౌలింగ్‌లో స్మృతి మంధానకు క్యాచ్ ఇచ్చి జార్జియా పెవిలియన్‌కు చేరింది. ఆ తర్వాత న్యూజిలాండ్ దూకుడు కాస్త తగ్గినప్పటికీ.. రెండో డౌన్‌లో వచ్చిన సోఫీ క్రీజులో నిలదొక్కుకొని ఆడటంతో ఆ జట్టు మంచి స్కోరే చేసింది. బ్రూక్ హాలిడే (16) కీలక ఇన్నింగ్స్ ఆడింది. భారత్ బౌలర్లలో రేణుకా ఠాకూర్ 2 వికెట్లు తీయగా, అరుంధతి రెడ్డి, ఆశా శోభన తలో వికెట్ తీశారు.



# పాక్ బౌలర్ల తడాఖా

◆శ్రీలంకపై ఘనవిజయం

◆మహిళల టీ20 ప్రపంచ కప్

షార్జా: మహిళల టీ20 వరల్డ్‌కప్ సంచలన ఫలితంతో ఆరంభమైంది. గ్రూప్ 'ఏ'లో మ్యాచ్‌లో పాకిస్థాన్ బౌలర్లు విశేష ప్రతిభ చూపడంతో, ఆసియా ఛాంపియన్స్ శ్రీలంకపై 31 పరుగులతో సంచలన విజయం సాధించింది. కొత్త కెప్టెన్ ఫాతిమా సనా (30బీ 2/10) ఆల్‌రౌండ్‌షో కనబర్చింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాక్ 20 ఓవర్లలో 116 పరుగులు మాత్రమే చేసింది. 84/8 స్కోరుతో కష్టాల్లో పడిన జట్టు చివర్లో ఫాతిమా ఆటతో కాస్త కోలుకుంది. ఆటపట్టు, సుగంధిక, ప్రబోధనిలకు మూడేసి వికెట్లు దక్కాయి. ఇక ఇటీవలి కాలంలో పాక్‌పై ఆధిక్యం చూపుతున్న శ్రీలంక ఈ స్వల్ప ఛేదనను అవలీలగా ముగిస్తుందనే అంతా భావించారు. కానీ పాక్ స్పిన్నర్లను ఎదుర్కోలేక 20 ఓవర్లలో 9 వికెట్లకు 85 రన్స్ మాత్రమే చేసి ఓడింది. సదియాకు మూడు.. నష్రా, ఒమైమాలకు రెండేసి వికెట్లు దక్కాయి.

దశాబ్దం తర్వాత బంగ్లా గెలుపు: ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా పదేళ్ల తర్వాత టీ20 మహిళల వరల్డ్‌కప్‌లో బంగ్లాదేశ్ జట్టు గెలుపు రుచి చూసింది. 2014 నుంచి బరిలోకి దిగిన ప్రతీసారి ఓటమితో వెనుదిరిగిన ఈ జట్టు ఎట్టకేలకు గురువారం తమ ఆరంభ మ్యాచ్‌లో స్కాట్లాండ్‌ను 16 పరుగుల తేడాతో ఓడించింది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బంగ్లా 20 ఓవర్లలో 119/7 పరుగులు మాత్రమే చేసింది. సస్కియాకు మూడు వికెట్లు దక్కాయి. ఆ తర్వాత బంగ్లా బౌలర్లు విశేషంగా రాణించడంతో స్కాట్లాండ్ 20 ఓవర్లలో 103/7 స్కోరుకే పరిమితమైంది. రీతూకు రెండు వికెట్లు దక్కాయి.

# విరాట్ కెప్టెన్సీపై హర్భజన్ ప్రశంసలు



జట్టులో గెలవాలనే కసి పెంచేవాడంటూ విరాట్ కోహ్లి కెప్టెన్సీపై హర్భజన్ ప్రశంసలు కురిపించాడు. ముఖ్యంగా టెస్టుల్లో జట్టును నడిపించిన విధానం అద్భుతమని ప్రశంసించాడు. విదేశీ గడ్డపైనా గెలవాలనే కసిని ఆటగాళ్లలో పెంచాడని భజ్జీ వ్యాఖ్యానించాడు. అందుకు ప్రత్యక్ష ఉదాహరణ బోర్డర్ గవాస్కర్ 2021/22 ట్రోఫీ అని పేర్కొన్నాడు. ఇప్పుడు ఆటగాడిగానూ అదే దూకుడు కొనసాగించడం అభినందనీయమని వెల్లడించాడు. తన కెప్టెన్సీలో ఒక్క ఐసీసీ ట్రోఫీ లేనంత మాత్రాన గొప్ప నాయకుడు కాకుండా పోడని అన్నాడు.

"విరాట్ కోహ్లి సారథ్యంలో భారత్ ఒక్క ఐసీసీ ట్రోఫీ గెలవలేదు. వరల్డ్ కప్ సాధించలేదు. అదేమీ అతడిని అద్భుతమైన నాయకుడిగా పిలవకుండా ఆపలేదు. జట్టులో విజయం సాధించాలనే కాంక్షను కోహ్లి పుట్టించాడు. రెండో ఇన్నింగ్స్‌లో దాదాపు 400 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడమంటే సాధారణ విషయం కాదు. అలాంటప్పుడు ఎలాంటి ఆందోళన లేకుండా జట్టు విజయం సాధించిందంటే దానికి కారణం కెప్టెన్. జట్టులోని ప్రతి క్రికెటర్‌కూ అలాంటి గట్స్ నేర్పించాడు. చివరి వరకూ పోరాడే తెగువ తీసుకొచ్చాడు. గబ్బాలో శుభ్మన్ గిల్, రిషభ్ పంత్ ఆడిన తీరు ఎప్పటికీ మరువలేం. అప్పట్నుంచే భారత జట్టు ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయింది. విదేశాల్లోనూ టీమ్‌ఇండియాను చూస్తే ప్రత్యర్థులు హడలెత్తేలా చేయడంలో కోహ్లి సఫలీకృతుడయ్యాడు" అని హర్భజన్ సింగ్ తెలిపాడు. విరాట్ కోహ్లి నాయకత్వంలోనే భారత్ తొలిసారి ఆసీస్ గడ్డపై టెస్టు సిరీస్ కైవసం చేసుకుంది.